




భాగవతము

విచారణ

శ్రీమద్భాగవత మహాత్మ్యము




సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

నన్ను "నేను" చేరుకోవటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకేచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి, అంతేగాక విలువైన గ్రంధాలు సరైన సంరక్షణ లేక కనుమరుగైపోతున్నాయి, కనుక మన అందరి కోసం భారత ప్రభుత్వం పురాతన ఆధ్యాత్మిక గ్రంధాలను సంరక్షించే నిమిత్తం ఎంతో శ్రమతో కంప్యూటరీకరణ ద్వారా ఒక చోట చేర్చుతూ ఆన్ లైన్ చేయటం జరిగింది. ఇటువంటి విలువైన జ్ఞాన సంపదను మరింత సులభంగా అందుబాటులోకి తీసుకురావటానికి సాయి రామ్ సేవక బృందం ఉడతా భక్తి గా ఇప్పటివరకి దాదాపు **5000** పుస్తకాలను వివిధ వర్గాలుగా విభజించి PDF(eBOOK) రూపంలో ఆన్ లైన్ లో ఉచితంగా అందించటం జరిగింది. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం అందించిన భారత ప్రభుత్వపు వెబ్ సైట్(డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా http://www.new.dli.ernet.in), ఆర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in), మైక్రోసాఫ్ట్ వెబ్ సైట్(http://www.microsoft.com) కు మేము ఋణపడివున్నాము.అలాగే ఇటువంటి బృహత్తర కార్యక్రమానికి పెద్ద మొత్తం లో గ్రంధాలను అందించిన తిరుమల తిరుపతి దేవస్థానమునకు కూడా మనం ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) భారత ప్రభుత్వపు వెబ్ సైట్: http://www.new.dli.ernet.in లేక http://www.dli.ernet.in
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) ఆర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt

ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము. మీరు చదువుకోవటంలో ఏమైనా ఇబ్బంది కలిగితే సేవక బృందంను సంప్రదించగలరు. ఒకవేళ మా సేవలో ఏమైన పొరపాటు వస్తే మన్నించగలరు.

ఈ గ్రంధపు భారత ప్రభుత్వ డిజిటల్ లైబ్రరీ గుర్తింపు సంఖ్య: 2020120032875

గమనిక: భక్తి,జ్ఞాన ప్రచారార్ధం **ఉచితంగా eBook** రూపంలో భారత ప్రభుత్వపు సహాయంతో ఇవ్వడం జరిగింది. ఈ గ్రంధముపై వ్యాపార,ముద్రణ హక్కులు రచయిత,పబ్లిషర్స్ కి గలవు, కనుక వారిని సంప్రదించగలరని మనవి చేసుకొంటున్నాము.

Sai**R**eal**A**ttitude**M**anagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయినాధ పాద సమర్పణమస్తు *

భారత ప్రభుత్వపు వెబ్ సైట్ - డిజిటల్ లైబ్రరీ అఫ్ ఇండియా

http://www.new.dli.ernet.in



అతి విశిష్టం ఈ దానం!

స్వామి వివేకానంద

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

వాణీ ప్రచురణలు నెం. 4

శ్రీ

మద్భాగవత మహాత్మ్యము

(బోయనపల్లి వేంకటాచార్య ప్రణీతము)

సంపాదకుడు
కపిలవాయి లింగమూర్తి

తిరుమల తిరుపతి దేవస్థానము వారి ఆర్థిక సహాయముతో
ముద్రింపబడినది.

నివేదన

కవి చరిత్రకారుల దృష్టికెక్కని కవులు తెలంగాణమున, అందును సంస్థానములు వెలసినవి కనుక పాలమూరు మండలమున నెక్కువ. అట్టివారు రచించిన యముద్రిత శాస్త్రములు, కావ్యములు, లఘుకావ్యములు శతకము లీ ప్రాంతమున వారి బంధువులింట మరియు పరిచయస్థు లింటనెన్నియో మ్రగ్గుచున్నవి. కనుక వానిని జాడలరసి సేకరించి ప్రతి కవి రచనలో మేలైన దాని నెన్నికచేసి ముద్రించిన యెడల మన భాషకు, విజ్ఞానమునకు మరియు సంస్కృతికి నెంతయో యుపకారము జరుగును. ఇది సాహిత్య అకాడమీ వంటి సంస్థలు జేయవలసిన పని.

పురాతన గ్రంథాన్వేషణమున నాకు లభించిన యముద్రితములకు కొన్నిటికైన వెలుగు జూపదలచి తొలి ప్రయత్నముగా చూతపురీ విలాసమును శ్రీ తిరుమల తిరుపతి దేవస్థానమువారి కంపితిని. అది వారియామోదమందినది. దాని పిమ్మట ఇది రెండవది. ఇటులే మరుగుపడిన వానిని వెలికి దీయవలెనని కోరిక.

హిందూ ధర్మోద్ధరణకై ధార్మిక గ్రంథ ప్రచురణ చేపట్టి శ్రీ తిరుమల తిరుపతివారు ప్రాచీన గ్రంథములకు చేయుచున్న ఆర్థిక సహాయము చరిత్ర విస్మరింపరానిది. కనుక దీని ముద్రణ కార్థికసహాయము చేసిన ఆ దేవస్థానము వారికి మొదట కృతజ్ఞతాంజలులు ఘటించుచున్నాను.

నూతన గ్రంథరచనకంటె అముద్రిత గ్రంథ పరిష్కరణ కష్టము. పాఠ పాఠముల విషయమున చరిత్ర విషయమున నెన్నియో కోశములను మరియు మిత్రులను సంప్రదించవలసి యుండును. కావున నాకు సర్వావస్థల యందు తోడ్పడుచున్న ఆత్మీయులు శ్రీ రంగాచార్య గారికి.

కృతజ్ఞతలు తెలుపుకుంటూ నాకు వ్రాతకు ముద్రణ వ్యవహారమునకు చేదోడు వాదోడుగా నున్న మా చిరంజీవులు కిశోరుబాబు అశోకుబాబులను ఆశీర్వదిస్తున్నాను.

సంపాదకుడు

విషయసూచిక

సంకీర్తనము

ఈ కవి శ్రీ వైష్ణవ బ్రాహ్మణుడు విశిష్టాద్వైత సంప్రదాయకుడు. వీరు కౌండిన్యస గోత్రులు ఆపస్తంబ సూత్రులు. వీరి యింటి పేరు భోజనపల్లెవారు. ఈ ప్రాంతమున వీయన మరియు వీరి బంధువర్గ మంతయు కవులు. ఆంధ్ర పూర్వాచార్యులు వీరి యన్వయ కూటస్థులని సంస్కృతమున ప్రసన్నామృతమును రచించిన వారి వంశీయులే నని గోలకొండ కవుల సంచికయందు శ్రీ సురవరము వారు తెలిపిరి.

శ్రీవైష్ణవము రంగమున కాలుమోపిన పిదప తత్ప్రచారార్థము కంచి మరియు తదితర ప్రాంతముల నుండి యామూరి, కందాళ, తిరుమల, భట్టరు మున్నగు వైష్ణవ బ్రాహ్మణ కుటుంబములు ఆకాహరి, తిరునగరి మున్నగు నంబి కుటుంబములు తెలంగాణమునకు వచ్చెను. అట్టి వానిలో వీరి కుటుంబ మొకటి. వీరి పూర్వుల నివాసము నేటి మైసూరు మండల మందలి "బిజనపాల"యను గ్రామము. అచటి నుండి యొకశాఖ పూర్వము నేటి నాగర్‌కర్నూలు తాలూకా లోని "బిజ్జనపల్లెకు" వచ్చెను. అనంతర మచటి నుండి వారు వేరు వేరు ప్రాంతములకు వ్యాపించిరి. ఈ కవిగారి కుటుంబము ప్రస్తుత మాత్మకూరు తాలూకా యందమర చింతలో నున్నది.

బిజ్జనపల్లె నేడు నాగర్ కర్నూలు తాలూకాలో వట్టెము పిమ్మట చెప్పదగిన చారిత్రక గ్రామము. గోన గన్నయరెడ్డి వర్ధమాన పురమున పాలించినట్లు దెలుపు శాసనము రాయచూరు కోటయందు దప్ప నీ ప్రాంతమున మరెచ్చటను లేదు. అతని యితర శాసనములు గూడ లేవు గాని నేడీ గ్రామమున నతనిని బేర్కొను చిన్న శాసనమొకటి యూరి వెలుపల శివాలయము చెంత నొక రాతి కడిపై చెక్కబడి యున్నది. అది యే గ్రామ ప్రత్యేకత.

ఇతని తలిదండ్రులు నరసమాంబా కృష్ణమాచార్యులను దంపతులు. వారికీ కవిగారు క్రీ.శ. 1869 మన్మథ వైశాఖ శుద్ధ సప్తమినాడు జనించి మరల మన్మథయందే శ్రావణ బహుళ పాడ్యమినాడు పరమ పదించెను.

ఆయన బాల్యము బిజ్జన పల్లె యందే గడచెను. అతని విద్యా గురువు [3]విక్రాల వేంకటా చార్యులవారు. దీక్షాగురువు బంగారు భావనా చార్యుల వారు. [4]చింతామణి యామునాచార్య నరసింహచార్య సోదరులితని సతీర్థ్యులు. యామున కృష్ణ కవులీతని జంట కవులు. వీరి సతీమణి పేరు లక్ష్మీనరసమ్మగారు. వీరికి కృతి సంతానమేగాని క్షితిసంతానము గలుగలేదు.

వేంకటాచార్యుల కృతులు :-

చరిత్రకు తెలిసినంతవరకు వీరి ప్రథమ కృతి "జానకీ పరిణయము" అది మూడాశ్వసముల లఘు ప్రబంధము. అందలి కవిత ప్రౌఢము మరియు సరసమై యుండును. దానిని వారు యామునా చార్యులతో గలిసి రచించి సుంకర రామయ్య పల్లె వడుగ రామిరెడ్డి గారి కంకిత మీయగా క్రీ శ. 1921 లో దాసు కేశవరావు పంతులుగారు బెజవాడ వాణీ ముద్రాక్షర శాలలో అచ్చువేసిరి.

రెండవది "రాజలేఖ"యను ఖండ కావ్యము అందలి యితివృత్తము సాంఘికము వీరి కాలమునాటికి కన్యాశుల్కములే గాని వర శుల్కములు లేవు గనుక వీరందా దురాచారమును ఖండించి స్త్రీ స్వాతంత్ర్యమును ప్రబోధించిరి. దీని నీ మండలమందలి తొలి ఖండ కావ్యముగా గూడ గుర్తింప వచ్చును. ఇది వీరు జ్ఞాతి సోదరుడగు [5]కృష్ణమాచార్యులతో గలిసి రచించిరి. అది దోమకొండ సంస్థానా ధిపతులు రాజా వేంకటేశ్వరరావు బహద్దురు గారి ద్రవ్య సహాయమున క్రీ.శ. 1926 పస్టు వవంబరున నోంకార ముద్రాక్షర శాలయందచ్చైనది.

మూడవది శ్రీమదాంధ్ర సత్యనారాయణ వ్రతము. పద్య రూపమైన లఘు ప్రబంధము. దానినితడు సకలాంధ్ర లోకోపకారముగా రచించితినని చెప్పెను. అందు సత్యనారాయణ పూజా విధానము మరియు వ్రత కథలున్నవి. క్రీ.శ 1929 యందు ముద్రింప బడినది.[10]

నాల్గవది "రామపూజా విధానము" గుండేరావు హర్కారేగారి సంస్కృత కృతి కనువాదము. దానియందు శ్రీరామ వ్రత మహాత్మ్యము "నరహరి భట్ట"ను విప్రునకు నారదుడు జెప్పును. ఈ గ్రంథమున పూర్వ భాగమున గుండేరావుగారి శ్లోకములకు పద్యానువాదము. ఉత్తర భాగమున వానికి వచన రూపమున్నవి. దీనిని గూడ యామునా చార్యులతోనే గలిసి రచించెను. కృతి ముఖపత్రమున నీ క్రింది శ్లోకమున్నది.

శ్రీమత్పదే ఆతపత్రాం సరోజే
గుం జన్య దివ్యారవ వర్ధనాయ
గద్వాల గేహ్యన్మమ కేశవస్య
గాడే స లక్ష్మి శ్రయతే విరాజే

అందు శ్రీ గీతలుగల యక్షరములు పెద్దవిగా గూర్చబడినవి. వానిని చంద్ర రేఖా క్రమమున జదివిన యెడల "గుండేరాయ" అను పేరు, "ఆదిలక్ష్మి వివర్ధతాం" అను వాశీస్సు వచ్చును. ఇది గద్వాల రాణీ ఆది లక్ష్మీదేవమ్మగారు క్రీ.శ. 1930 లో నచటి లక్ష్మి ప్రెస్సున నచ్చు వేయించినది.

ఇవి గాక రామాశ్వమేధము భాగవత మహాత్మ్యము వీరి యముద్రిత రచనలుగా నున్నవి ఇంకను నేవేవి గలవేమో పరిశోధింపవలెను. రామాశ్వమేధము సంస్కృతమున కనువాదము కవిగారు దాని యిరువది నాలుగు సర్గలవరకే యనువదించిరట. తక్కిన గ్రంథ మెంతయో దెలియదు దానిప్రతి సీతారాంబాగు లైబ్రరీ యందున్నట్లు దెలియు చున్నది భాగవత మహాత్మ్యము ప్రస్తుతము నేమ మీ కందించుచున్నాను ఇది నాకు మిత్రులు మంగునూరి నివాసియగు శ్రీ వెలుదండ రామేశ్వరరావు గారి గ్రంథ సంచయము నుండి లభించినది. వారీ ప్రాంతమున భాషా సేవకులై ప్రాచీన గ్రంథములను రక్షించుచేగాక చక్కని కవులు విమర్శకులు మరియు వక్తలుగా గూడ నున్నారు.

కృతి ప్రేరణ :-

సాధారణముగా కవులేదో యొక ప్రేరణలేక, సంఘమునకు తామేదో చెప్పదలచక కలము బట్టరు ఇది మనకు నన్నయగారి నుండి యున్న యాన వాయితి. మా జిల్లా యందొకప్పుడు శ్రీరామ సామ్రాజ్య పట్టాభి షేకములు, భాగవత సప్తాహములు మరియు నితర యుత్సవాదులు పెక్కు జరిగినవి. వానిలో

క్రీ. శ. 1866 అక్షయ మాఘము

కోమటికుంట యందర్థము చెల్లయ్యగారు చేయించిన లక్ష బిల్వార్చన.

క్రీ. శ. 1882 చిత్రభాను వైశాఖము

కొండారెడ్డిపల్లెయందు రాఘవరావు మక్తేదారుగారు చేయించిన సప్తాహము.

క్రీ. శ. 1913 ఆనంద

యాపర్లలో గోవింద నాయకుగారు జేయించిన సామ్రాజ్య పట్టాభిషేకము.

క్రీ. శ 1920 దుర్మతి వైశాఖము

నాగర్‌కర్నూలులో సబ్ డివిజనల్ ఆఫీసర్ వేంకటరమణయ్యగారు జేయించిన సప్తాహము.

క్రీ. శ. 1924 రక్తాక్షి వైశాఖము

తిమ్మాజిపేటయందు బచ్చు చెన్న కిష్టయ్యగారు జేయించిన సప్తాహము.

క్రీ. శ. 1927 ప్రభవ మార్గశిరము

హైదరాబాదున తాతాజీ కృష్ణాజీ నాయక్‌గారు జేయించిన భాగవత సప్తాహము.

క్రీ. శ. 1929 శుక్ల వైశాఖము

జినుకుంటయందు బిలుమూరు వరదాచార్యులవారు జేయించిన సామ్రాజ్య పట్టాభిషేకము.

క్రీ. శ. 1935 భవ వైశాఖము

ఎండవెల్లియందు పకీరయ్యగారు జేయించిన పెద్ద సప్తాహము.

చెప్పదగినవై చుట్టుపట్ల జనుల నాకర్షించి వస్తు సమృద్ధితో వారము దినములు సలక్షణముగా నడచి ప్రజలపై తమ చెరగని ముద్ర వేసినవి. ఈ సందర్భము లందు పదసాహిత్యము గూడ యెంతో ప్రభవించినది. కొండారెడ్డిపల్లె రాఘవరావు గారు తమ సప్తాహమున బంగారు శాస్త్రిగారితో సప్తాహ మాహాత్మ్యము రచింపించి ముద్రింపించి బంచిరి. ఆనందయందు శ్రీరామనవమికి కలువకుర్తి నారాయణాధ్వరిగారు రామోపాసనా పద్ధతి రచించి ముద్రింపించిరి. వారు రామ సముద్రమున మునిగి తేలినవారు గనుక నాటివారు రామోపాసనలందు నారాయణా ధ్వరిగారి కృతి సామ్రాజ్య పట్టాభిషేకములందు గోవింద నాయకుగారి సప్తాహము సాటి లేనివని పొగడిరి. తాతాజీగారు వావిళ్ళవారి భాగవతములు గొని ముఖ పత్రమున సప్తాహ వివరములు ముద్రింపించి బంచిరి. తిమ్మాజి పేటవారు

7గంగవరము నరసింహాచార్యులతో సప్తాహ మాహాత్మ్యమును నాటకముగా వ్రాయించిరి. ఇటులీ యుత్సవము లానాడు సాహిత్య సేవ మరియు కొంత సాహిత్య సృష్టి గూడ జేసినవి.

పై వానిలో గోవిందనాయకు మరియు తాతాజీ గారల సప్తాహములు ప్రత్యేకముగా జెప్పదగినవి. యాపర్ల సప్తాహము కృష్ణా తీరమున నలుబది దినములు జరిగెను. అందు నూటెనిమిది మంది రామాయణ పారాయణములు జేసిరి. సప్తాహము జరిగినన్ని దినములు ముప్పది నలుబది పురోహితు లింకొకవైపు రుద్ర యాగము మరియు రామకోటి జపము జేసిరి. ఆ సప్తాహమున వెల్లాల సదాశివశాస్త్రి గోపాలపేట రామచంద్రశాస్త్రి, పల్లా రామశాస్త్రి వెంకుశాస్త్రి, అచ్చంపేట నరసింగయ్య శాస్త్రి యాపర్ల లక్ష్మీ నరసింహయ్యశాస్త్రి ఖండవల్లి నరసింహశాస్త్రి ఆచార్ల రాఘవాచార్లు రంగాచార్లు, నంబాకం రాఘవాచార్లు, కంఠీరవాచార్లు మొదలైన పాలమూరి దిగ్దంతులగు పండిత వర్గ మంతయు పాల్గొనెను. అచ్యుతస్వామి గారు ప్రద్రష్టలుగా నుండిరి. విక్రాల వేంకటాచార్యులవారు పురాణము జెప్పిరి. నాడు పెద్దమందడి నివాసి అర్చకం అయ్యవా చార్యులవారు విక్రాల వేంకటాచార్యులవారు పురాణ ప్రవచనమున సాటిలేనివారు.

తాతాజీ కృష్ణాజీగారు జేయించిన సప్తాహము గౌలిగూడాలో తమ సొంత యింటియందే జేయించిరి. దానికి బుఱుసు అప్పన్నశాస్త్రి గారు ప్రద్రష్టగా ర్యాలి సీతారామశాస్త్రిగారు కార్య నిర్వాహకులుగా వ్యవహరించిరి. దానియందు గూడా నీ జిల్లా యందలి పండితులు పాల్గొనిరి. తాతాజీ వృద్ధులై యనారోగ్యముగా నుండెను గనుక సప్తాహ మారంభించిన మూడవనాటికి దశ విషమించెను. అది జూచి కార్యనిర్వాహకుడు భాగవతము నేడే పూర్తి గావలెనని చెప్పెను. అంత పారాయణ కర్తలు తలా కొన్ని అధ్యాయములు పంచుకొని సాయంకాలము వరకు పూర్తిజేసిరి. భాగవతము పూర్తియైన దన్న మాటవిని ఆయన పరీక్షితునివలె కనుమూసెను అపుడది దర్శింప నేగిన వారాగునేమో యనుకొనిరట గాని వీరభద్రుడు దక్షుని తల దీసినంత మాత్రమున నా యాగమాగెనా? వామనుడు బలిని బంధింపగా క్రతువాగెనా? దానిని గోవింద నాయకుగారే ముందునకు వచ్చి సమీపమందలి రామమందిరమునకు మార్చి యథావిధిగా నిర్వహించెను. ఈ సప్తాహమున భాగవతము మూడవ నాటికే ముగిసెను గనుక నాల్గవ నాటినుండి దాని స్థానమున వివిధ పురాణములు పారాయణము జేసిరి. ఆ సప్తాహము జూచిన

వారికీ కావ్యమందలి తృతీయాశ్వాసమున దాని ఛాయలు గోచరించును. దీని పిమ్మట దేహాతున యిట్టివి పెక్కు జరిగినవి.

భాగవత సప్తాహము :-

మహబూబ్‌నగర్ జిల్లా యందీ సప్తాహమునకు శ్రీకారము జుట్టినవాడు వెదిరె గ్రామమందలి శివరామయ్య యను స్మార్తుడు అతడు. తమ గ్రామ సమీప మందలి గుట్టపై నివసించి నూటెనిమిది పర్యాయములు భాగవత పారాయణము జేసెను అంత నతనికి చివరిసారి నారదుడు ప్రత్యక్షమై తారకమంత్ర ముపదేశించి భక్తి జ్ఞాన వైరాగ్య తత్వ ముక్తి మార్గములకు భాగవతము కూడలి గనుక దాని పారాయణ సప్తాహములను ప్రచారము సేయుమని యాదేశించెను. ఆ యాదేశమున శివరామయ్య శివరామ దీక్షితుడై యొక పీఠమును స్థాపించి యది చివరి దినములందు తమ బావగారగు కోట కదిర రాజయ్యగారి కప్పగించెను. రాజయ్య శివరామ దీక్షితులతో నుపదేశమంది రాజయోగియై తన చివరి దినములలో దానిని మేనల్లుడగు చందన్న కప్పగించెను. చందన్న యది తన హయామున బిజ్జనపల్లెకు గొనివచ్చి యచట గల యొక గుట్టకానందగిరి యని నామకరణము జేసి యా పీఠమును దానిపై స్థాపించెను. నేడా పీఠము బిజ్జనపల్లెలో నతని నమాధి కోట కదిరిలో నున్నవి. సమాధి యతని సోదరి చంద్రభాగమ్మగారు చక్కగా కట్టించి యన్న యారంభించిన సప్తాహ సంప్రదాయమును పోకుండ నిలిపినది. నేడామె కుమారులు దానిని సాగించు చున్నారు.

బిజ్జన పల్లెలో నానందగిరి పీఠస్థాపన, భాగవత సప్తాహ ప్రారంభము మున్నగు సంఘటనతో కవిగారి హయామననే జరిగినవి. ఈ గ్రామమున తాటిపర్తివారను మరియొక వైష్ణవ కుటుంబ ముండెను. వారివి మరియు నీ భోజనపల్లివారి భూములచట ప్రక్క ప్రక్కనే యుండెను. కాలాంతరమున నీ రెండు కుటుంబముల వారాత్మకూరు సంస్థానమునకే వెళ్ళిరి అయినను భూములకై యపుడపుడు వచ్చుచుండిరి. నేడచటి యున్నత పాఠశాల వీరి భూమియందే యున్నదట-కనుక నచటి యానందగిరి పీఠస్థాపన దీనినొక ప్రేరకము గావచ్చును. అటుల గాకున్నను బిజ్జనపల్లి యందలి చంద్రమౌళీశ్వర స్వామి వారి యానందగిరి పీఠస్థాపనము ఆత్మకూరి యందే వేంకటాచార్యుల వారి భాగవత మాహాత్మ్య రచనము దాదాపు నమకాలికముగనే యుండును.

2. కథాశ్రవణము

ప్రవేశిక :- పరలోకమున కీశ్వరు డధికారి. ఇహలోక మునకు మానవు డధికారి. ఇది నేటినరుల పగటునమ్మిక. పునర్జన్మ నంగీకరించినను లేకున్నను పాప పుణ్యములు పరలోకమందు వానికి దగిన శిక్షలు సౌకర్యములు ఏ మతము వారివి వారికున్నవి. ప్రకృతి శాస్త్రమునకు పాశ్చాత్యులవలె పారమార్థిక విషయమున హిందువులదే యందెవేసిన చేయి గనుక నె డావిషయమున వారి సిద్ధాంతములే మిక్కిలిగా శిరోధార్యము లగుచున్నవి.

ప్రపంచమున నన్యమతముల వా రిహభోగాను భవములకే బ్రదుక హిందువైన వాడీలోకము కొరకుగాక పరలోకమునకై బ్రదుకును. అని వాని జీవ లక్షణము. పరలోకమున కతనికి పెక్కు మార్గములున్నవి. అందు కర్మ జ్ఞాన భక్తి మార్గములు ప్రసిద్ధమైనవి.

శాస్త్రమున జ్ఞానయోగమునకు వామదేవ భక్తియోగమునకు శుకమార్గములని వ్యవహారము. చెట్టు కొనకొమ్మన గల పండును దినుటకు చీమయైనచో ప్రాని మొదటి నుండి ప్రాకవలెను. చిలుకయైనచో వాకాశ మార్గమున వచ్చి యదే కొమ్మపై వ్రాలును. జ్ఞాన భక్తి మార్గముల తారతమ్యము లట్టివి. మొదటి దానిచే నరుడు క్రమ ప్రాప్త ముక్తి నందగా రెండవ దానిచే సద్యోముక్తి నందునని పర్యవసానము రెంటి కొకటే యైనను జ్ఞానము భక్తిని మూఢమైనదని యంగీకరించదు. భక్తి కర్మను ప్రదర్శనాడంబరమైనదని తృణీకరించును.

భాట్టులు యజ్ఞ యాగాది వేదబోధిత కర్మలే ముక్తిసాధనమనగా శాంకరులు జ్ఞానములేక నూరు జన్మలకైన ముక్తి లేదందురు. ఇక సామాన్య లాగొడవలలో బడక భక్తి గలిగిన చాలును భగవత్పద మందవచ్చునని నమ్ముదురు. కనుక పరస్పర విరుద్ధములైన యీ సిద్ధాంతములను సమన్వ యించుటకు భగవద్గీతాది వేదాంత శాస్త్రములు లెస్సగా ప్రయత్నించినవి. అంతేగాక నా యాకాలము లందు దయించిన మహనీయులు గూడ నందులకు కృషిజేసిరి. మతత్రయ కర్తలందాద్యులైన యాచార్య శంకరు డారుమతముల నంగీకరించి షణ్మత స్థాపకుడైనను

జ్ఞానములేని భక్తి నంగీకరింప లేదు. అందువలన నతని పిమ్మట వచ్చిన భగవద్రామానుజులది యంగీకరించి భక్తి సహాయములేక కేవల జ్ఞానముచే ముక్తి దుర్లభమని సిద్ధాంతీకరించి యుభయ వేదాంత ప్రవర్తకు డయ్యెను.

పై మార్గములలో సామాన్యునకు కర్మజ్ఞానము లకంటె భక్తియే చేయువ దానికి భాగవత మాటపట్టు. అది భక్తిని నవవిధములుగా వింగడించి వివరించినది. అనంతరము వానిని పురాణములు కీర్తించి వాని వాని ప్రశస్తిని వస్తురూపమున ప్రకటించినవి.

తీర్థ క్షేత్ర వస్తు సంబంధ మహాత్యములకు స్కాంధమొక కంధి. ఇది యా కంధిలోనే బుట్టిన యొక రత్నరాజము. ఇందు భక్తిదేవికథ ధుంధుకారి వృత్తాంతమను రెండు కథలున్నవి. భక్తిదేవికథ ప్రబోధ చంద్రోదయమువలె మానవ భావములను పాత్రలుగాజేసి కల్పించ బడగా దుంధుకారి వృత్తాంతము మానవ జీవిత ప్రతిబింబముగా సృజించబడినది.

మొదటి కథ

భక్తిదేవి పరమాత్మ సంకల్ప సంభవ; శ్రీహరికి ప్రియురాలై వైకుంఠ మున పెద్దకాలము కాపురముజేసి, జ్ఞాన వైరాగ్యములను కుమారులను గని కొంత కాలమునకు తనను తామరచి పరమాత్మ చెంతకువెళ్ళి ''నేనేమి జేయవలె ?'' నని యడుగ నతడింతటినుండి నీవు నా భక్తులను రక్షించు చుండుమని, ముక్తికాంతను దాసిగానిచ్చి భూలోకమున కంపెను. అపుడామె సుతులతో దాసితో ద్రావిడ భూమిలో పుట్టి. దేశాటనము జేయుచు. కర్ణాటమున పుష్టినంది, మరాటయందు వన్నెదేరి, ఘూర్జరమున కుంటువడెను.

ఆమె కుమారులైన జ్ఞాన వైరాగ్యములను కృతాది యుగత్రయమున పోషించిరిగాని కలిలో నడుగువారు లేక కృశించి యకాల జరాభారమందిరి ముక్తి కాంత గూడ నటులే యయ్యెను. అది జూచి యామె దాసిని మరల వైకుంఠము నకే వెళ్ళుమని బంపి, కుమారులతో నెట్లెట్లో బృందావనము జేర, నా వాతావరణ మున తనకు కొంత క్రొత్తజవము కలిగెను కాని కుమారులు మాత్రమటులే యుండిరి గాన నొకనాడు యమునా తీరమున పుత్రుల స్థితి దలచుకొని దుఃఖించు చుండ మార్గవశమున నటకేతెంచిన నారదుడామెను నీవెవ్వరు ? యెందుల కేడ్చు

మన్నావని యడిగెను. అంత నామె తనగోడు జెప్పుకొని జరా మూర్ఛితులైన పుత్రుల జూపి వారి బాగున కుపాయము జెప్పుమని కోరెను. అప్పుడు నారదుడు నిమీలితుడై యామె భవిష్యత్తును పరికించి "పరీక్షితుడు ధర్మ శేవతను దన్నిన కలిపురుషుని విగ్రహించియు మరల ననుగ్రహించి యీ లోకమున నిలిపెను గనుక నే డెటు జూచిన నతని ప్రభావమే చెల్లుచున్నది. నీవెచ్చటికి వెళ్ళినను నిన్నెవరు బలుకరించరు. ఇచటనే యున్న వీరికి నిద్రా సుఖమైన దక్కునుగనుక దేశాటన కాంక్ష విడువుమని జెప్పి, ఆమె ప్రార్థనపై వారిని మూర్ఛ దేర్పబూని వేదములతో నిమురుచు చెవులలో గట్టిగా మేలుకొనుడని ప్రబోధించెను. ఆ ధ్వనికి వారా యాసమున కన్నులు దెరిచి లేవబోయి మరల చతికిలబడిరి. నారదుడా దీనావస్థకు "హరిహరీ" యను కొనెను. అపు డాకాశవాణి యతనితో నీవు వీరికై సాధు వులు జెప్పిన సత్కార్య మేదైన జేయగలిగిన బాగు పడుదురనెను. అదివిని యతడు సాధుదర్శనమున కేగి జ్ఞాన వైరాగ్యముల దశజెప్పి యెవరిని యుపాయ మడిగినను నీవె యెరుగవిద మే మేమెరుగుదు మనిరి. అతడు తిరిగి తిరిగి బదరికా వనముజేరి సనకాదుల గని నమస్కరించి జ్ఞాన వైరాగ్యములు బాగుపడు నుపాయ మడుగ వేదములు విభజించి యష్టాదశ పురాణములు రచించియు గూడ నాత్మ శాంతి నందని వ్యాసునకు నీవే భాగవతార్థోప బృంహితమగు చతుశ్లోకి నుపదేశించి తాపముడిపితివిగదా! అంతకంటె నిక యెక్కువేమున్నది. దాని నతడిపుడు భాగవ తముగా రచించి శుకున కుపదేశించి నాడు నీ వా శుక శాస్త్రమును వారికి విని పింపుమని జెప్పిరి. నారదుడు వారికి మ్రొక్కి సెలవంది వచ్చి యానంద కానన మున జ్ఞానయజ్ఞము మొదలుపెట్టి యేడుదినములు భాగవత పారాయణ జేసెను. అపుడచ్చటికి భక్తిదేవి కుమారులతో వచ్చెను వారా యేడుదినములు నారదుడు జేసిన భాగవత ప్రవచనము వినగా యథాపూర్వముగా యువకులైరి. అదిగని యటకు వచ్చిన వారాశ్చర్యపడిరి. అంత సనకాదులు వారితో యిందాశ్చర్య పడవ లసిన దేమియులేదు. భాగవత శ్రవణ ఫలమే యట్టిది. అది సకలదురిత హరము దానికి నిదర్శనమగుకథ యొకటి గలదు వినుడని యిటుల జెప్పిరి.

రెండవ కథ

పూర్వము తుంగభద్రా తీరమందొక గ్రామమున నాత్మదేవుడను బ్రాహ్మణు డుండెను. అతని భార్యపేరు ధుంధులి. వారికి సంతానము లేకపోగా నొకనా

ఆతడు తపమునకై వెళ్ళి యొక చెట్టుక్రింద గూర్చుండ నచటి కొకయోగివచ్చెను. అతనినిగని యాత్మదేవుడు లేచి నమస్కరించి తనవిషయము జెప్పుకొని దుఃఖించ దివ్యదృష్టితో భవిష్యత్తును జూచి నీ కేడుజన్మల వరకు సంతాన యోగములేదు. అథవా కలిగినను నీకు వారితో సుఖములేదు కనుక నాకోరిక విడువుమనెను గాని యతడు వినక తమకెటులైన సంతానము ప్రసాదింపుమని మంకుపట్టు బట్టెను. అంత నాయోగి యొక ఫలమిచ్చి దానిని భార్యకు దినిపించుమని చెప్పి వెళ్ళెను. ఆత్మదేవు డదిగొని యింటజేరి భార్యను బిలిచి యిచ్చి దానిని భుజింపుమని జెప్పి కార్యాంతరమున మరల నెటకో వెళ్ళెను. అటులతడు వెళ్ళగనే యామె చెలిని బిలుచుకొని చూచితివా! మీ యజమాని నాతో భోగము లనుభవించుచ కుదిచి కూర్చుండలేక సుతుల సుతులని యెక్కడికోవెళ్ళి ఈ పండు దెచ్చెను. దీనిని దినిన గర్భము నిలుచునట. కష్టపడి తొమ్మిది నెలలు కడుపుమోసి బిడ్డనుగని యౌవ్వన సుఖము పాడుజేసికొనుట కెవతె యిష్టపడును. కనుక యిపుడీ యాపద దొలగించు కొనుటెట్లని యాలోచించి, యప్పటికది యట్లుంచి భర్త యింటజేరి పండుదింటివా యని యడుగ దింటినని బొంకెను.

అటులామె బొంకిన పిమ్మట నామె యక్క చూచి పోవుటకు వచ్చెను. అపుడు ధుంధుల అక్కగారితో తనకు గలిగిన యాపద జెప్పుకొనెను. ఆమె చెల్లెలికి దగిన యక్క. అంతేగాక నప్పటికి నెలదప్పి యుండెను. గనుక మంచి సమయమునకు వచ్చితివని సంతసించి నేనిపుడు నెలదప్పి యున్నాను గాన ప్రసవము నాటికి నీకింత ధనము బంపితివా మీ బావగారు నాబిడ్డను నీకు దెచ్చి యిచ్చును. ఈ లోపల నీవు చూలాలివైనట్లు నటించి బిడ్డ జేరిన పిమ్మట ప్రసవించితినని జెప్పుము నీపతి దెచ్చినపండు మీదొడ్డిలోని యొక యావునకు దినిపింపుము దాని పాటిజాతము గాక; బిడ్డను నీకు జేర్చినపిమ్మట నేను నాకు కలిగిన కుమారుడు చనిపోయెనని ప్రవాదము గల్పించి పిమ్మట నేదోమిషతో దినదిన మిటకువచ్చి బాలునికి పాలిచ్చి పోయెదను అని యుపాయముజెప్పి వెళ్ళెను.

అక్క వెళ్ళిన పిమ్మట ధుంధుల యాపండు దొడ్డిలో నొకయావునకు బెట్టి నాటినుండి తాను చూలైనట్లు నటించి యక్క ప్రసవించు నాటికి పతికి దెలియకుండ ధనమంపి, యామెకు కలిగిన కుమారుని దెప్పించుకొని పిమ్మట తాను ప్రసవించినట్లు నటించి తనకు సుతుడు కలిగెనని పతికెరిగించెను. అది విని యాత్మదేవుడు మిన్నందె. వైభవమున సుతునకు జాతకర్మాదులు జేయించి

ధుందుకారి యని పేరుబెట్టెను. ఈ లోపల నక్కడ ధుందులి యక్కగారు తనకు కుమారుడు గలిగి చనిపోయేనని ప్రవాదు బుట్టించెను. అంత నది వ్యాపించిన పిమ్మట నొకనాడు ధుందులి పతినిజేరి నేను బిడ్డనుగంటిని గాని యెందులకో పాలు పడలేదు. పాలు లేకుండ నీవినెట్లు సాకుదును ఇపుడు మాయక్క పుట్టినబిడ్డ పోయి విడిమనిషిగా నున్నది గనుక నామెను పిలిపించిన నీనిని పాలిచ్చి సాకునని చెప్పెను. ఆత్మదేవు డదివిని వదినగారిని పిలిపించుకొని "అమ్మా! నీ చెల్లెలు సుతునిగనెను గాని పాలులేవు. సాకుట యెరుగదు కనుక నీవిని పాలిచ్చి పెంచు భారము నీదని యప్పగించెను.

ధుందులకు బిడ్డపుట్టిన మూడునెలల కొక నాడామె పండు దినిపించిన యావు మొగబిడ్డని గనెను. అది జూచి జనులాశ్చర్యపడిరి. ఆత్మదేవుడా బాలునకు గూడ జాతకర్మాదులు వైభవమున జేయించి "గోకర్ణుడని" పేరు బెట్టెను. నాటినుండి గోకర్ణ ధుందుకారులు కలిసియే పెరిగి యువకులైరి. వారిలో గోకర్ణుడు పరమ శాంతుడుకాగా ధుందుకారి మిక్కిలి దుష్టుడు మరియు దుర్వ్యసన లంపటుడై దినదినము తలిదండ్రిని కొట్టి తిట్టి బాధించి యింటనున్న ధనకనకములు గొనివెళ్ళి జూదములకు వేశ్యలకు వెచ్చపెట్టసాగెను. అదిగని తండ్రి యొకనాడిక నేను వీనితో నేమిసేయుదు? ఎటులేగుదు నని దుఃఖించుచుండ గోకర్ణుడు సమీపించి యోదార్చి వైరాగ్య స్వరూపము జెప్పెను. అదివిని యతడిక నాడే యిల్లువిడిచి యడవులకు వెళ్ళి భాగవత మార్గమున ముక్తినందెను.

తండ్రి యిల్లువెడలి పోయిన పిమ్మట నొకనాడు తల్లి వానిబాధలు బడలేక నూతబడి జచ్చెను. అటుల తలిదండ్రి పోగా గోకర్ణుడాయింట నుండలేక యాత్రలకు బయలుదేరెను. తమ్ముడిల్లు విడుచుట ధుందుకారికి మరింత మేలై నాటినుండి తన వారకాంతల నింటియందే యుంచుకొని యదేచ్ఛగా చరించుచు నొకనాడు రాజుగారి బొక్కసమునకు బొక్కపెట్టి యిల్లు నింపుకొని అందు కొంత తన వేశ్యలకిచ్చి యారాత్రి యలసి నిద్రింప వారతని కుత్తుక నుచ్చుబిగించి చంపి యేది యెరుగనట్లు ధనము దక్కించుకొని యిల్లు వదలి వెళ్ళిరి. పిదపవారిచే జంపబడిన ధుందుకారి ప్రేతమై యూరిపై దిరుగసాగెను. అతడు జచ్చిన సంగతి యెటులో గోకర్ణునకు దెలిసి తాను జేయు యాత్రలలో నతనికి పిండప్రదానములు జేసి యొకనా డిల్లు జూడగోరి తమ గ్రామమునకు వచ్చి యప్పటికి చీకటి బడుటచేత వాకిట చప్పరము క్రింద బండుకొనగా, ధుందుకారివచ్చి తన భీకరరూపము

జూపెను. అది గని గోకర్ణుడు పాప మిందెవరో శ్రాద్ధాదు లెరుగని యగతికు డన కొని, నీవెవరని, యడుగ వాడు మాటాడరాక మీ యన్ననని సైగచేసి ఈ ప్రేతరూపమును భరించ లేను దీని నెట్లైన దొలగింపుమని దీనతను ప్రదర్శిం చెను అదిజూచి గోకర్ణుడు నేను నీకై గయాశ్రాద్ధము జేసితిని. దాని చేగూడ దొలగని ప్రేతత్వము మరి దేనిచే దొలగునో నీ వెరిగిన జెప్పుమన, నా పాప మొక గయాశ్రాద్ధమున గాదు వేయింటిచే గూడ దీరదు. గనుక మరియొక మార్గాం తర మాలోచింపు మనెను. అటులారాత్రి తెల్లవారిన పిమ్మట గోకర్ణుడు రాత్రి తమ గ్రామమునకు వచ్చెనని దెలిసి పెద్ద లతనిని జూడవచ్చిరి. అతడు వారందరికి నమస్కరించి కుశల ప్రశ్నలతో పాటు రాత్రి తాను జూచిన యన్నగారి దశ దెలిపి యది దొలగు నుపాయము జెప్పుడని కోరెను. అపుడటకు వచ్చిన వారిలో బ్రహ్మవాదులు గూడ నుండిరి గాని వారు గూడ నేది జెప్పలేక పోయిరి. అంత గోకర్ణుడు సూర్యోపాస్తి జేసి యతనితో నన్నగారి ప్రేతత్వ విముక్తిని గురించి యడిగెను అపుడు సూర్యుడతని మంత్రములకు వియన్మధ్యమున స్తంభీ భూతుడై నిలిచి శ్రీకృష్ణు డీలోకమును వీడునపు డుద్ధవుడు చెంతకేగి మహాత్మా! మీ రేగుచుంటిరి గనుక ఇక యస్మదాదులకీ యుగమున దిక్కేది యనగా నా పరమ పురుషుడు తన తేజమును భాగవతమున నిక్షిప్తముజేసి పోయెను గనుక నీవతని ప్రేత రూప ముక్తికై యది పారాయణ జేయుమని జెప్పెను. అది విని గోకర్ణు డచట నొకచోట భాగవత సప్తాహ మారంభించెను. అపుడచ్చటికి దేవముని సిద్ధ సాధ్యాదు లందరు జూడవచ్చిరి.

అతడు సప్తాహ మారంభించిన చోట నొక పెద్ద వెదురుపొద యుండెను. ధుంధుకారి తమ్ముడుజేయు దానిని జూడవచ్చి యా పొదలో నొక లావుపాటి గడలో నిలిచెను. అంత నావెదురు సప్తాహ మారంభమైన నాటినుండి సాయం కాలము పారాయణ ముగియువరకు కొక్కొక్క గణుపు చొప్పున పగులుచు చివరి నాడది ముగియగనే పెద్ద చప్పుడుతో మొత్తము పగిలి ధుంధుకారి యందుండి ప్రేతరూపమునుబాసి హరిరూపమును ధరించి వచ్చి తమ్మునికి సాష్టాంగపడి లేచి కౌగిలించుకొని నీ వలన నా ప్రేతత్వము దొలగెనని చెప్పి భాగవత శ్రవణము నా పాపములెల్ల నగ్ని యెండుగడ్డిని గాల్చినట్లు మొదలంట గాల్చివేసెనని దాని మహాత్మ్య మనేక విధముల బొగడెను.

3. సందర్శనము

పురాణ గాథలను జెప్పునపుడు మన శకములు జాలవు కనుక నవి స్థూలముగా నేమన్వంతరమున నేకల్పమున నే మహాయుగమున శ్రీహరి యొక్క యే యవతారవేళ జరిగెనో చెప్పుచుందురు. ఈ కథను శ్రీకృష్ణుడు గతించిన ముప్పదేండ్లకు శుకుడు పరీక్షిత్తునకు పిమ్మట వందయేండ్లకు సనకాదులు నారదునకు తదుపరి వందయేండ్లకు గోకర్ణుడన్నగారికి వినిపించెనట.

నేడు మనము కాలచక్రమున నేడవదగు వైవస్వత మన్వంతరమున శ్వేత వరాహకల్పమున నిరువది యెనిమిదవ మహా యుగమందలి కలియుగమున నున్నాము. ఈ మన్వంతరమున పురందర నాముడింద్రుడుగా నత్రి, కశ్యప, గౌతమ, జమదగ్ని భరద్వాజ, వశిష్ఠ విశ్వామిత్రులు సప్తర్షులుగా నున్నారు. నేడు మనమున్న మహా యుగముననే గడచిన త్రేతాయుగమున శ్రీరాముడు, ద్వాపరమున శ్రీకృష్ణు డవతరించిరి. శ్రీరాముడు త్రేతాయుగమున 30 వేలు మిగిలియుండగా విలంబి సంవత్సర చైత్ర శుద్ధనవమి బుధవారము పునర్వసు నక్షత్రమున మధ్యాహ్నము కటక లగ్నమున నైదు గ్రహము లుచ్చరాశి యందుండగా జనించెను. శ్రీకృష్ణుడు ద్వాపరమున (8,63,874, - 4-21) నెనిమిది లక్షల యరువది మూడు వేల యెనిమిదివందల డెబ్బదినాలుగు సంవత్సరముల నాలుగు నెలల యిరువది యొక్క దినములు గడచిన పిమ్మట క్రీ పూ 2228 శ్రీముఖ సంవత్సర శ్రావణ బహుళ నవమీవిద్ధాష్టమి నాటిరాత్రి వృషభలగ్నమున నభిజి న్మహూర్తమున పన్నెండు గంటలవేళ జనించి (125-7-8) నూటిరువది యైదేండ్లంపై యేడు నెలల నెనిమిది దినములు బ్రతికి మరునాడు అనగా క్రీ. పూ. 3102 ప్రమాది సంవత్సర చైత్ర శుద్ధ పాడ్యమినాడు పగలు పన్నెండు గంటలవేళ బోయవాని బాణముచే పరమ పదించెను, అతడు మరణించిన నాటినుండి యీ కలియుగము లెక్కింప బడుచున్నది.

శ్రీకృష్ణుని పిమ్మట ముప్పదేండ్లకు అనగా క్రీ. పూ. సౌమ్య సంవత్సరమున దీనిని శుకుడు పరీక్షిత్తునకు పిమ్మట నూరేండ్లకు అనగా క్రీ. పూ. 2972

విరోధి కార్తీక శుద్ధనవమినాడు సనకాదులు నారదునకు ఆ పిమ్మట వందయేండ్లకు అనగా క్రీ. పూ 2872 విభవ సంవత్సర జ్యేష్ఠ శుద్ధనవమినాడు గోకర్ణుడన్నకు వినిపించెను ఇటులిది శ్రీకృష్ణుని పిమ్మట (230) రెండువందల ముప్పదేండ్లకు ప్రచారమందు కొనెను. ఇది ప్రచారమునకు వచ్చి నేటికి అనగా కలిశకము 5082 నకు సరియగు దుర్మతి జ్యేష్ఠ శుద్ధనవమి గురువారము (11-6-1981) నాటికి (4852) నాలుగువేల యెనిమిదివందల యేబదేండ్లు దాటినవి.

వస్తు ధ్వని :-

ఈ కథలో కల్పనతోపాటు కొంత సత్యము గూడ నున్నది. భక్తిదేవి శ్రీహరికి ప్రియురాలు జ్ఞాన వైరాగ్యము లామె కుమారులు ముక్తికాంత వారి దాసి యని చెప్పుటచే భక్తి యున్నచాలును శ్రీహరి యతనికి భార్యకు భర్తవలె యేదు గడమై నిలచును. జ్ఞాన వైరాగ్యముల కతడిక వేరుగా యత్నించ నక్కరలేదు. అవి భక్తిచేతనె గలుగును. ముక్తిగూడ అంతియే భక్తుడు కోరినచాలును లభించును.

అంతేగాక భక్తి శ్రీహరికి ప్రియురాలనుటచే నందు నవ విధము లున్నను గోపిక లనుసరించిన మార్గ ముత్తమమని సూచన. గోదాదేవి శ్రీరంగని పొందుటకా మార్గమునే యనుసరించెను.

కృత త్రేత ద్వాపరములందే గాని కలియుగమున జ్ఞాన వైరాగ్యముల బలుకరించు వారులేరు. కలియుగమున భక్తి ద్రవిడ దేశమున బుట్టి, కన్నడమున పుష్టినంది మహారాష్ట్రమున మెరుగెక్కినది గాని ఘూర్జరమున కుంటువడినది. బృందావనాది యాత్రలతో భక్తికేగాని జ్ఞాన వైరాగ్యములకు పుష్టిలేదు. వానికి భాగవత శ్రవణమున దప్ప నారద ప్రబోధమువలన గూడ లాభములేదు. ఇది మొదటి కథ యందలి నీతి.

కుపుత్రత్వముకంటె యపుత్రత్వము మేలు. ఎంత ఘోరపాపమైనను భాగవత శ్రవణము వలన నశించును ఇది రెండవ కథలందలి విషయము.

వింతలు :-

పురాణ కథలందు సాధారణముగా వింతలకు కొదువ యుండదు. ఇందు ఫలభక్షణచే సంతతి గలుగుట, గోవునకు మానవశిశువు గలుగుట, గోకర్ణుని మంత్రములకు సూర్యుడు నిలుచుట ధుంధుకారి ప్రేతరూపము బాయుట యట్టివి

"అపుత్రస్య గతిర్నాస్తి" యని హిందువుల నమ్మకము గనుక వారు సంతానమునకై బడని పాటుండదు. జల ఫల మూలికాదులు ద్రవ్య గుణముచే ప్రభావము గలవి గాబట్టి ఆ యా పరిస్థితుల ననుసరించి యవి సంతానమునకు దోహదము లగునని విశ్వసింప వచ్చును గాని పశువునకు శిశువు గలుగుట వింత.

డార్విన్ మహాశయుని సిద్ధాంత రీతిగా జంతుజాతి నుండే మానవ పరిణామము గలిగినదను నేటి ప్రపంచమున మానవులకు జంతువులు జంతువులకు మానవులు గలుగుటలేదు గాని పురాణము లందది సామాన్యమే అందు జంతువులకు బుట్టిన వారిచే వర్ధిల్లిన వంశములు గూడ నున్నవి. ఋష్యశృంగుడు జింకకు, క్రోష్టి నక్కకు, మహిషుడు గేదెకు మాండవ్యుడు కప్పకు, మత్స్యవల్లభుడు మొసలికి భారత వంశమునకు కుమార్తైన మత్స్యగంధి చేపకు బుట్టిరి. చరిత్రలో ప్రసిద్ధుడైన శాతవాహనుడు సింహముల బిడ్డడట. ఈ శతాబ్దమున నొకప్పుడు హైదరాబాదులో నొక మేకకు మానవశిశువు బుట్టెనట ఇవన్నియు నమ్మలేని విజములు గనుక ఈ గోకర్ణుని జన్మ మట్టికోవలోనిది.

ఆతని పుట్టుకేగాదు వాడు మంత్రములతో సూర్యుని నిలుపుట మరియొక యాశ్చర్యము ఇంతవరకు తన పాతివ్రత్యమున సుమతీదేవి సూర్యోదయ మాపిన కథ యొకటి యున్నది ఇది రెండవది.

లోకమున నేడతీంద్రియ శక్తిపరు లక్కడక్కడ తమ సంకల్పబలమున చూపులచే వస్తువులను తమ వైపాకర్షించు కొనుట, అంతరిక్షమున నిలుపుట, ఇనుప కమ్మీలను వంచుట, గడియారముల నాపుట మున్నగు వింతలు జూపుచున్నారు. చోళవంశమునకు మూల పురుషుడైన కరికాలు దర్ఘ్యము విడుచునపుడు జలపాత్ర లాకాశమున సంచరించుచుండెనట. కాని యిట్టి ప్రభావము లాకాశమున సుదూరమున నున్న గ్రహ నక్షత్రాదులపై యెంతవరకు పనిజేయునో చెప్పలేము. ఈ యుగమందలి అధ్యాత్మిక వేత్తయైన మాస్టర్ సి.వి.వి. గారు గ్రహముల

మనపై నెటుల ప్రభావము జూపునో యోగశక్తిచే మనముగూడ వానిపై నటులే ప్రభావము జూపవచ్చు ననుచున్నారు. కనుక నీ సూర్యస్తంభన మాకోవకు జెందునేమో!

ఈ కావ్యమున నన్నిటికంటె ముఖ్యమైనది ధుంధుకారి ప్రేతత్వ విముక్తి దేహికి ప్రేతత్వ పునర్జన్మలు నేడు కొందరు నమ్మరు అయిననేమి అవి యున్నట్లినా దచ్చటచ్చట బయటపడెడు సంఘటనలు ఋజువు జేయుచునే యున్నవి. ఇంటి నుండి వీధికి బయలుదేరిన వాడిల్లు జేరునంతవరకు బయట నేదోయొకచోట నిలుచు చునో తిరుగుచునో యున్నట్లు పరబ్రహ్మము నుండి బయలుదేరిన జీవునకు మరల నతని జేరువరకు జన్మపరంపర దప్పదు. అపుడతనికి తొలిదేహము విడిచిన పిమ్మట కర్మకుదగిన వేరొక దేహము లభించుటకు కొంత వ్యవధి యవసరము గనుక నాకాలమున నతడు ప్రేతరూపమున నుండును. భగ్నజీవులై ఆత్మహత్యలకు పాల్పడినవారు, హత్యలు జేయబడిన వారు, ఆశలు దీరనివారు, అపరకర్మలు శ్రాద్ధాదులు నోచుకోనివారు ప్రేతరూపమునే పొందుదురని హిందువుల నమ్మకము. ప్రేతభావన నేడాస్తిక మతములన్నింట నున్నది, కొంతకాలము క్రింద ''యువ'' మాసపత్రికలో నురవ్ నాచికేతుడు మరో ప్రపంచమను పేర నట్టి సంఘటనలు కొన్ని వ్రాసి యుండెను.

కర్మ ప్రభావము ప్రేతముపై నుండునా!

ఒకప్పు డుత్తర ప్రదేశ్‌లోని కాన్పూరు తాలూకాయందు ''దేరాపూరు''న ''మధురాప్రసాద్ దుబే'' అను గేస్తుండెను అతని తండ్రిపేరు ''పరమసుఖ్'' అతడు మరణించినపుడు కుమారుడు సాయంకాలమున కర్మజేసెను మధురాప్రసాద్ భార్య పేరు ''దులారీదేవి'', ఆమెకు నలుగు రాడపిల్లలే గాని అందువలన నామె కనిపించిన ప్రతి సాధువును సుతుడు గలుగు మార్గ మడుగుచుండ నొక మహాత్ముడు శంకరుని శరణు బొందుమని చెప్పెను. అదివిని నాటినుండి యామె తమ గ్రామమున పండిత కన్హయ్యాలాల్ మిశ్రాగారు గట్టించిన శివాలయమున దిన దినము పూజచేయ మొదలిడ, నొకనాటిరాత్రి కలలో మామగారు గనిపించి నేను మీకు కుమారునిగా బుట్టెదనుగాని మీరు నాకు శాస్త్ర విరుద్ధముగా కర్మజేసితిరి కాబట్టి, కాణుడనుగా బుట్టెదనని చెప్పెను. ఆ స్వప్నమునకు దులారీదేవి యాశ్చర్య పడి తెల్లవారిన పిమ్మట విరుగుపొరుగు వారికి జెప్పెను. పిదప నామెకచిరకాలము

నకే కాఙుడగు కుమారుడు గలిగెను. తలిదండ్రి యా బాలునికి "మదన్‌దుబే" అని పేరుబెట్టిరి. అతనికి మాటలువచ్చిన నాటినుండి పూర్వజన్మ జ్ఞానము గలిగి తాను పరమసుఖ్‌దుబేగా నున్నపు డుపయోగించిన వస్తువులన్ని తలిదండ్రికి జూపు చుండెను. ఒక నా డతడు తాను పూర్వజన్మలో దాచిన నిధినిగూడ జూపెను. అతడు జెప్పిన విషయము లా చుట్టుపట్ల వారందరామోదించుచుండిరి. అంత కొన్ని దినములకు తలిదండ్రి యా బాలునకు చెవులు గుట్టించిరి. దానితో నతని తొలిజన్మ జ్ఞానము మందగించెను. అతడు పెరిగి పెద్దవాడైన పిమ్మట గొప్ప విద్యావంతుడై కొంతకాల ముద్యోగముజేసి మరికొంతకాలము పహిల్‌మానుగా నుండి పిమ్మట జీవితముపై విరక్తికలిగి "యోగిరాజ్ సత్యానంద సరస్వతీ మహరాజ్" గారి నాశ్రయించి సన్యాసదీక్ష తీసికొనెను. అపుడు గురువు గారతనికి "మదనానంద సరస్వతి"యని దీక్షా నామముంచెను. దీక్ష గ్రహించిన పిమ్మట నతడొకప్పుడు ముజఫర్ నగర్‌లో కాళినదీ తీరమునగల దేవాలయమున గీతా ప్రవచనము జేయుచుండ నచటికి వచ్చిన పీల్ఖానా నివాసి భక్త శ్రీరామశరణ్ దాసుగా రతని పాండిత్యము గాంభీర్యము జూచి ప్రవచనా నంతరము చెంతకువెళ్ళి మాటాడి మీరింతటి మహానుభావులుగదా! కాణత్వ మెట్లు గలిగినదని యడిగెను. అందులకతడు తన పూర్వజన్మ గాథను వివరించి, నాకన్ను నడుమపోలేదు. అప్పటి నాకుమారుడు మరియు నిప్పటి నాతండ్రియగు మధురాప్రసాద్ దుబేగారు నేను పరమసుఖ్ దుబేగా మరణించినపుడు శాస్త్రవిరుద్ధముగా ననురసంధ్యలో కర్మజేసెను గనుక నాదోషమున జన్మచేతనే నాకన్నిటులైనదని చెప్పెను.

మదనానంద సరస్వతిగారు జెప్పిన యీయనుభవమును బట్టి జీవుడీ దేహము విడచినపుడతనికై జేయబడు కర్మ యాతని భవిష్యజ్జన్మముపై ప్రభావము జూపునని తెలియుచే గాక శ్రాద్ధములందు గేస్తులు పితృదేవతలను సత్సంతానము ప్రసాదించ వలసినదిగా వేడుదురు గాబట్టి ఆ ప్రార్థన నంగీకరించి వారదేకుటుంబమున మరల జనించు నవకాశము గూడ నుండునని బాలురకు కర్ణవేధతో పూర్వజ్ఞాన విస్మృతి గలుగుననియు తెలియును.

హిందువులకు చూడాకర్మ కర్ణవేధ షోడశ సంస్కారములందు జేరినవి. మానవుని పాపములతని కేశముల నాశ్రయించి యుండునట. అందులకే వానిని దైవ సన్నిధానమున నర్పించుట, బాలురకు పుట్టు వెంట్రుకలుదీసిన పీడలు బోవును

చెవులు గుట్టించిన మంకు మానుదురని సామాన్యులు నమ్ముదురు. మంకనగా నొకానొక పూర్వవాసనా విశేషమే గనుక హిందువులు నేడు తమబాలురకు దైవ సన్నిధానమున పుట్టువెం్రుకలు దీయించి చెవులు గుట్టింతు రనగా నతని ౘౌణి జన్మ పాపశేషమును మరియు పూర్వజ్ఞానమును దొలగించి ప్రస్తుతజన్మకు సిద్ధము జేయుట యన్నమాట. ఇట్టిది మన సంస్కారముల వెనుకగల రహస్యము.

"మరణించిన వారి నుద్దేశించిన కర్మలచే
ప్రేతత్వ విముక్తి యుండునా?"

హిందువులకు దేవతార్చన యెంత ముఖ్యమో పితృ దేవతారాధన యంత కంటెను ముఖ్యము. దేవతార్చనకైన కొంత సడలింపున్నది, పితౄరాధనకులేదు. అది యతి శ్రద్ధతో చేయవలసినకర్మ. ఆకారణముననే దానికి శ్రాద్ధమని వ్యవహారము. పితృల నుద్దేశించి సత్కర్మలు జేయుట భారతీయుల కీనాటిదిగాదు. ధర్మరాజు పితృలోకమున నున్న తమతండ్రి నాకలోకము జేరుటకే రాజసూయము జేసెను. రాఘవేంద్ర స్వామిగారు సన్యాసదీక్ష గ్రహించినపుడు వారి పత్ని నూతబడి మరణించగా నామెకు తమ యుపాసనచే ప్రేతత్వము తొలగించిరట.

ఒకప్పుడుత్తర ప్రదేశ్‌లోని యొక గ్రామమునగల "శ్యాం మనోహర్ వ్యాస్" అను యువకుడు తండ్రితోగలిసి పొరుగూర జరుగు సప్తాహము జూచుటకు వెళ్ళి భజన ముగిసిన పిమ్మట తనకు సుస్తీగా నుండుటచే నారాత్రియే మరల నింటికి వచ్చుచుండెను. దారి యరణ్యముగా నుండెను గనుక నా తండ్రి కొడుకు లిద్దరచటినుండి మరియొక మనిషిని తోడుదీసకొని వచ్చుచుండిరి అది వెన్నెల రాత్రి వారిదారిలో నొక పెద్దమఱ్ఱి యుండెను. అపటికి నచ్చువర కొకపెద్ద సుడి గాలి వీచి ఆగండియను ధ్వనియొకటి వినిపించెను. అదివిని వ్యాస్‌తండ్రి గజగజ వణికి పోయెను. అతని చేతులలో పంచామృతపాత్ర యుండెను. ఆయన యా పాత్రతో నటులే చేతులుజోడించి" అయ్యా! మీరెవరు? మీకేమికావలె! నని యడిగెను. అంత నాచెట్టునుండి నే నొకప్రేతమను, ఎన్నియో యేండ్లనుండి యీ దేహముతో బాధపడుచున్నాను. మీరు నాయందు దయదలచి చేతిలోని పంచా మృత పాత్ర చెట్టు మొదట నుంచుడు. దానిని సేవించుట వలన నాకీ ప్రేతవిముక్తి గలుగునను మాటలు వినిపించెను. ఆ మాటల కాశ్చర్యపడి "వ్యాస్" తండ్రి చేత నున్న పాత్ర చెట్టుమొదట నుంచెను. వారు ముగ్గురు దూరముగా నిలిచి

చూచుచుండిరి. కొంచెము సేపటికా పాత్రలోని పంచామృత మైపోయెను. పిమ్మట వారికొక మధుర మందహాసము వినిపించి చల్లని పిల్లగాలి వీచెను. ఆఘటనకు విస్మయపడి వారు కాళీపడిన పాత్రను తీసికొని యిల్లుజేరిరి. శ్యాంమనోహర్ వ్యాస్ B Sc , జదివిన యువకుడు ఈఘటన 1958 లో జరిగెను. దీనినిబట్టి మరణించిన వారికి ప్రేతరూపము గలదని యది వారినుద్దేశించి జేయు సత్కార్మలచేత భగవత్కథా శ్రవణముచేత ప్రసాదముచేత తొలగునని దెలియును.

ఇంతవరకు జెప్పిన మధనానంద సరస్వతి వృత్తాంతము మరియు విది క్రీ. శ. 1962 నాటి గుప్తపంచాంగమున ప్రకటింపబడినవి. మరణించిన వారిని గురించి చేయు శ్రాద్ధములు మరియు దానధర్మములు, ఆత్మశాంతి ప్రార్థనలు వారి భవిష్య జ్జన్మమునకు తోడుపడునని నేడు పాశ్చాత్యులుగూడ నమ్ముచున్నారు. గనుక వివి ధుంధుకారికథకు నిదర్శనముగా నుండునని యిటజెప్పితిని.

4. నీరాజనము

ఆంధ్రమున స్వతంత్ర కావ్యములు దక్కువ. కేవల కల్పనాకథలు కృత్రిమ రత్నము లాద్యసత్కథల్ వాధిరిబుట్టు వజ్రములని రామరాజ భూషణు డెట్టిముహూర్తమున శాసించెనో గాని పింగళి సూరనవంటి యొకరిద్దరుదప్ప తక్కిన వారెవరూ రత్నములను సానబట్ట నేర్చినవారేగాని వంటనేర్చిన వారుగారు. అట్టివారిలో నితడొకడు.

కవులకు కావలసిన కథారత్నములకు స్కాంధము కాణాచి. ఆ సముద్రమున మునిగి వెదకెడువారికి తాహతుకు దగినది దొరకకపోదు. ఈ ప్రాంతమున నీకథా రత్నమును మొదట వెలికిదీసి చికిలీపని జేసినవాడు ప్పనూతల వివాసి బంగారు శాస్త్రిగారు. పేరునకు దగినట్లు వారీరత్నమును సప్తాహ మాహాత్మ్యము పేర తమ కవితా సువర్ణమున పొదిగిరి. అయన క్రీ. శ. 1882 నందీకథను మొదట రచించెను. దానినే యిప్పుడు వీరీపేర మరల రచించిరి.

అప్పకవి కవుల నేడువిధములుగా వింగడించెను. వారిని మనము స్థూలముగా నలంకార ప్రధానులు విషయ ప్రధానులని రెండుగా విడగొట్టవచ్చును. మొదటివారు కథను వివిధమైన శబ్దాలంకారములతో సందర్భానుగుణమైన వర్ణనలతో జెప్పుచుపోగా రెండవవారు రసపోషణ కవపరమైన మేరకే వానిని గ్రహించుచు కథ నడిపింతురు. ఆంధ్ర సాహిత్యమున యెఱ్ఱనసోమన లట్టివారు సాహిత్య పాథోవిధి మథనసందర్భమున వాథోరాకే బంతిని నిలిచిన సూర్యచంద్రులు. పేరునకు దగినట్లెఱ్ఱన రసమార్గమును సోమన యలంకార మార్గమును వరించి తమ హరివంశములచే నా యా మార్గములకు గురువులైరి. అటులే యీ కావ్యవిషయమున బంగారుశాస్త్రిగారిది పేరునకు దగినట్లలంకార మార్గము కాగా నితనిది రసమార్గమనియే జెప్పవలసి యుండును తిక్కనగారు నిర్వచనోత్తర రామాయణమున కవితా నియమమును జెప్పుచు

“పలుకుల పొందులేక, రసభంగము జేయుచు ప్రాతవడ్డ మా
టల దమనేర్పుజూపి యొకటం హృదయం బలరింపలేక, యే

పౌలమును గాని యట్టి క్రమమును దమ మెచ్చగ లోకమెల్ల న
వ్వ్వలి బొరయం జరించుచు గుకవుల్ ధర దుష్టిటులట్ల జూడగన్"

అవి పలుకు పొందులేక రసభంగము జేయుచు ప్రాతవడ్డ మాటలతో కవితల్లువారివి నవ్వులపాలు జేసెను. ఇందలి ప్రాతవడ్డ మాటలను బట్టుకొని యెవరైన సాహిత్యమున నెవరు వాడినను అవే పదములాగుచు క్రొత్త వెక్కడి నుండి వచ్చు ననవచ్చును. అటులే కావ్యవస్తు సామగ్రివి గురించి గూడ యడుగ వచ్చును. దానికి

వాచస్పతి సహస్రాణాం యత్నైరపి సహస్రశః
నిబద్ధాపి క్షయంనైతి ప్రకృతి ర్జగతామివ

పెక్కు వేలమంది బృహస్పతులు పెక్కు విధముల యత్నించినను సత్త్వ రజస్తమో రూపమైన జగత్ప్రకృతివలె కావ్యసామగ్రి నశింపదని లాక్షణికులు జెప్పిరి.

దృష్టపూర్వా అపిహ్యర్థాః కావ్యే రసపరిగ్రహాత్
సర్వే నవాఇవాఒభాంతి మధుమాస ఇవ ద్రుమాః

కావ్యార్థము లంతవరకు జూడబడిన పైనను రసపరిగ్రహముచే వసంత కాలమందలి వృక్షములవలె నూతనముగనే భాసిల్లునని చెప్పబడినది. గనుక నట్టి నూతనత్వ మితని రచనలో గనిపించును. ఆ ప్రతిభ యితని జానకీ పరిణయము నుండియే దర్శనమిచ్చును. మచ్చునకందలి యీపద్యమును దిలకింపుడు.

సీ. చంద్రశేఖర శిరస్సాంద్ర జటాజూట
నిస్సృతాపగ మొదల్ విరిచె నెందు
శర్వుని వరియింప సర్వమంగళ యెందు
నపగతాహారయై తపమొనర్చె
నిఖిల రుజాక్లేశ విర్మూల నార్హమౌ
దివ్యౌషధులు నెందు తేజరిల్లు
అనలార్క తాపంబు నతిశయింపగ నీవి
చల్లదనం బెందు నల్లసిల్లు

అట్టి శృంగార విస్ఫుర ద్ధమర గాంగ
భంగ సంఘాహతోత్తుంగ నైకసాను
మండితంబగు హిమగిరి మకుటమౌను
ధీర జనగీత భారత దేశమాత!

కథ రసపుష్టిగల్గిన జానకీ పరిణయమున నరకలు వారినంతగా నిందు పార లేదు. మైదానదశను బొందిన నదివలె శాంతముగా సాగినది.

ఈ ప్రాంతమున నిదే కథను[7] గంగవరము నరసింహాచార్యులు నాటకముగా రచించిరి ఈ ముప్పురు మూలమున నెవరికి దగినమార్పులు వారు జేసికొనిరి. వీరేగాక జడ్చర్ల నివాసి శ్రీ కాశీరామశర్మగారు తమ పురుషోత్తమానంద విజయమున నించలి భక్తిదేవి కథను యథాశక్తి ననువదించిరి. గనుక నీ ప్రాంతమున నీకథ క్రీ. శ. 1882 నుండి 1931 వరకేదో యొక రూపమున పునరావృత్తమగుచునే యుండినదని దెలియును.

బంగారుశాస్త్రిగారు తమ కృత్యవతారికయందు కావ్యరచనా కారణము జెప్పి ఆనాటి రాఘవరావుగారి కొండారెడ్డిపల్లె సప్తాహమును, అచటికి వచ్చిన బ్రాహ్మణులను, తమ గురువగు నచ్యుతస్వామికి సరసకవితా ఫణితిని వర్ణించెను గాని యాయన కృతి యందట్టి యవతారిక యేదియులేదు. దేవతాస్తుతి పిమ్మట నేరుగా కథారంభము జరిగినది. కవులు సాధారణముగా మొదట కావ్యకథా రచన జేసిన పిమ్మట వీలునుబట్టి యవతారికలు ఆశ్వాసాంతములు కుదిరించు కొనుచుందురు. కనుక నితడు మొదట కథారచన మాత్రము జేసెను. అప్పటి కితనికి తన కావ్యము వినువాడుగాని యడుగువాడుగాని కటస్థపడెనో లేదో గాబట్టి యవతారిక మాటెత్తలేదని పించును.

నాకు లభించిన దీవిప్రతిలో ప్రథమాశ్వాసము దప్ప తక్కిన యాశ్వాసాంతములు మిక్కిలి చిత్తుగా నసంపూర్ణముగా, కొట్టివేతలతో నిండి, భావివారి నిర్ణయమునకే వేచియుండెను. నేను వానియందుచితమని పించిన భాగములతో నాశ్వాసాంతములు పూరించితిని. కవిగారే యొకవేళ వానిని సరిజేసి యవతారిక గూడ రచించి యున్నయెడల యీ కావ్య మే పరిస్థితులలో యవతరించెనో మనకు స్పష్టముగా దెలిపెడిదిగాని యటుల జరుగలేదు.

వేంకటాచార్యుల శైలి సంస్కృత పదప్రచురమై ప్రౌఢముగా మరియు సలక్షణముగా నున్నది. కవితా ధారయందెచటను జటిలత లేదు. చివరవరకు కేకరీతిగా సాగినది. పద్యముపట్టి పట్టి గూర్చినట్లుగాక దాని సహజధోరణిలో నడినడచినది. ప్రబంధ కవులు పద్యమెంత తెనుగుదనమున వ్రాసినను వచనమునకు వచ్చువరకిది తెనుగేనా యనిపింతురు కాని వేంకటాచార్యు లట్లుగాదు పద్య గద్యముల నేకరీతిగా నడిపెను.

"కాదన కింతపాటి యుపకారము" 1-140, "భువిగూలి రెవ్వాని భూభ్రంగమున తొల్లి 1-133, గౌతమ భృగు కణ్వ కశ్యప జమదగ్ని 2-14 మున్నగు పద్యములందితని యందు కవిత్రయపు పోకడలు గనిపించినను కథ భాగవత సంబంధి గావున నితనిపై పోతనగారి ప్రభావముండుట సహజము. ఆయనకువలెనే యితనికి గూడ శ్రీరాముడే యిష్టదైవము. "వైదేహీ సహితం సురద్రుమతలే" అను మూర్తి యొక్క రూపమును గ్రహించి" అతిలోక వస్తు సమంచిత పుష్పక, శుభ విమానాంచిత శోభమాన" అని యొక పెద్ద పీటపై గూర్చుండబెట్టెను అంతేగాక.

"కౌసల్యోదర శుక్తి మౌక్తిక!" మహీకన్యా కుహోరస్థలీ వ్యాసక్తాంచిత తారహార "అని ఆ దేవుని గురించి చేపిన భావన మనోహరము. అతనివి నానా సిద్ధాంత పదీచతుష్పధ" అని విశేషించుటలో ఆయనకుగల రామ తత్త్వావగాహన యెట్టిదో దెలియును.

"అనుపేతుండయి వీతకర్ముడయి" అనుశుక ప్రార్థనము. "సముడై యెవ్వడు ముక్తకర్మచయుడై" అను పోతనగారి శుకప్రార్థనకు దేహాంతరము. అటులే కలిపురుషుని వర్ణించిన "అతిలోకస్థిర సత్యవిక్రమ 1-74, పొలియింపన్ సమకట్టి పైదొడరి పోబోవంగ 1-76 అను పద్యములు పోతనగారి మూసలోనివే. ఆయన అంత్యప్రాసలు శ్లేషలు మాత్రమితనిలో గనిపించవు గాని శబ్దముల పోహళింపు అచ్చు మతనిదిగనే యుండును. చాలవు సుంతముక్తిని నొసంగగ 1-115 అను భక్తిభావము పోతనగారిదే. ఇటులెన్నియైన యితనిలో పోతనగారి రీతులు జూపవచ్చును. ప్రథమాశ్వాసమున కవి యిందుజేపిన కలిధర్మ వర్ణనము నేటి సమాజమునకు ప్రతిబింబము చూడుడు.

కూట భాషణగాని, బొంకుననుగాని
వివిధ దుష్కృత్యములను గావించి గాని
కపట వేషాలు దాల్చియుగాని యెటులొ
కడుపు నిండించుకొనువారె ఘనులు నేడు. 1

కం. అమిత ప్రేమాస్పదులై
తమినుండగ దగినయట్టి దంపతు లిలలో
దమలోన దామె యొండొరు
గమకింతురు మోసగింప కౌటిల్యమునన్. 2

చ. అరసిన గానరారు కరుణాఢ్యులు చేపడ రెందు సత్యవా
క్పరతులు లేరయోగులు వినీతి పరాయణులైనవారు, చి
క్కరు వియమానుపాలకులు గల్గరుదారనిసర్గ సద్గుణా
కరులగు వారలొక్కరునుగాని లభింపరు భూతలంబునన్. 3

ఇది యచ్చముగా మనకాలమును కేమెరాతో లాగినట్లే యున్నదిగదా! అటులే నారదుడు జ్ఞాన వైరాగ్యముల పుష్టినిగూర్చి యడుగుటకై మునుల చెంతకు వెళ్ళినపుడు వారతని రాక విని, చూచి, పొందిన తడబాటులో స్వభావ రీతిగా నున్నది. ఒక మీరరానివాడు వచ్చి గడ్డు సమస్య నొకటి మనల నడుగునపుడెటుల తప్పుకొన జూతుమో అది యందు గనిపించును.

తిక్కనగారు సీసములను వస్తు విస్తరమునకై వాడగా శ్రీనాథుడవి వస్తు పుష్టికై యెక్కువగా వాడెను. తెనుగునాట శ్రీనాథుని సీస ప్రభావమునకు లోను గాని కవికుమారుడు లేడు గాని వానినతనివలె సమర్థముగా నిర్వహించి పేరుగని పించుకున్న వారు తక్కువ.

కవికి సీసము సులభము వృత్తమునకు వలె యతిప్రాసలు లేకపోవుట దాని కొక కారణముగా వచ్చును. గాని దాని నెత్తుకొనిన పిమ్మట గంభీరముగా, నిండు దనముగా నేకరీతిగా నడుపుట నందరకు చేతగాదు. తగినంత పుష్టిగా నడుపలేని సీసము బక్కచేసుగును గట్టివేసి నట్లుండును.

ఇతవి సీసము లెత్తుగడయందును తీర్పునందును శ్రీనాథుని దలపించును. అఖిలాగమాంత సిద్ధాంత విష్పన్నుంబు 1-12, శిష్యప్రశిష్య సంసేవిత 2-6, పావన క్షేత్ర సంసేవనంబున కంటె 2-45, భక్తవత్సలుడు శ్రీవత్సాంకుడు 2-74 హింసకులాచార హీనులు 2-81, స్నాన సంధ్యాది 2-132, మున్నగు సీసము లందులకుదాహరణములు. అవి పాదాంత సమకములతో తీర్చి పెట్టినట్లుండును. తినబోవువారికిక రుచులు జెప్పుట యెందులకు? పుస్తకమును విప్పిన మీరే యీ కవిగారి విశేషములెరుగ గలరు గదా!

వాణీ సదనం, నాగర్‌కర్నూలు,
దుర్మతి కార్తీక శుద్ధ నవమి
శుక్రవారం 6-11-81

కపిలవాయి లింగమూర్తి

అంక సూచికలు

1. ప్రపన్నామృతకర్త :

ఇతని పేరనంతాచార్యులని భగవద్రామానుజుల శిష్యుడైన వడుగనంబి వంశీయుడని, చదలవాడ మల్లన సమకాలికుడని క్రీ.శ. 16 వ శతాబ్ది వాడని శ్రీ నిడుదవోలు సుందరేశ్వరరావుగారు తెలిపిరి.

2. బంగారు భావనాచార్యులు :

ఈయన పూర్తి పేరు కోవిల్ కందాడై అణ్ణన్ కృష్ణమాచార్యులు. బంగారు భావనాచార్యులన్నది బిరుదు. వీరు శ్రీవైష్ణవ బ్రాహ్మణులు. వాధూలస గోత్రులు. వీరి జన్మ ప్రాంతము కంచియట. తెలంగాణమున వీరిది పేరందినపీఠము. ఈ వంశీయులు సురభి దొరల గురువులు.

కృష్ణమాచార్యుల తండ్రులు అలమేలుమంగా సింగరాచార్యులు. పురుష వెంకటాచార్యులు వీరి గురువు. బూర్గుల రామకృష్ణారావు, మందుముల నరసింగరావు, మన్నెముకొండ హనుమద్దాసు వీరి శిష్యకోటిలో కొందరు.

3. విక్రాల వెంకటాచార్యులు :

వీరాంధ్ర వైష్ణవ బ్రాహ్మణులు. రాజనగర నివాసులు. భారద్వాజస గోత్రులు. ఆపస్తంబ సూత్రులు. వేంకటాచార్యుల తండ్రిగారు శేషాచార్యులు. వీరికాలమున వనపర్తి యందాచార్ల వారి స్థానము గొప్పది. శేషాచార్యులు తన కుమారుడు ఆచార్ల రంగాచార్లను మించవలెనని విద్యాభ్యాసమునకు కాశికి బంపెను గాని అతనికచటికి వెళ్ళగానే తగిన గురువు దొరకలేదట. కొంత కాలముండి నిరాశతో తిరిగి వచ్చుచు ప్రయాగలో నొకనాడు గంగాతీరమున విచారమున గూర్చుండగా వాకిచట నొక యతీంద్రుడు కనిపించి విచారణ కారణమడిగి దక్షిణామూర్తి మంత్రోపదేశము జేసి నీకిక తగిన గురువు దొరుకును పొమ్మని యుత్సాహపరచి మరల వెనుకకు బంపిరట. అంత వెంకటాచార్యులా మంత్ర

మును జపించుచు కాశికి మరల వెళ్ళగా నతనికి నచ్చిన గురువు దొరికి ఆరేండ్లలో నేర్చుకొనవలసిన విద్య మూడేండ్లలో నేర్పెనట. అపుడతడు నిండుయవ్వనమున నుండెనట అందువలన తీవ్రమైన విద్యా పరిశ్రమతో మతిభ్రమించి కాశీ వీధులలో తిరుగుచుండ తెలిసిన వారెవరో యతని దశ జూచి వచ్చి యింటి దగ్గర తండ్రికి దెలిపిరట. అపుడాయన బంధువులను బంపి కుమారునెలాగో యింటికి రప్పించిన తరువాత కూడ నతనిని లోకమునకు గొనివచ్చుటకొరకు వేశ్యామణి కప్పగించిరట. అపుడామె యతని నీలోకమునకు దెచ్చెనట. గాని యతనికి జీవితాంత మదియొక వ్యసనముగా మిగిలెనట.

4. చింతామణి యామునాచార్యులు :

ఈయన శంకరంపేట నివాసి. శ్రీవైష్ణవ బ్రాహ్మణుడు. సాంఖ్యాయనస గోత్రుడు. ఆపస్తంబ సూత్రుడు. వేంకట లక్ష్మాంబా శేషాచార్యులతని తలిదండ్రులు. ఈయన క్రీ.శ. 1890 లో జన్మించి 1970 లో పరమపదించెను. ఇతడు గద్వాలాస్థాన పండితుడు; బహుగ్రంథ కర్త.

5. బోయినిపల్లె కృష్ణమాచార్యులు :

ఈయన వేంకటాచార్యుల జ్ఞాతి. ఇతనిశాఖ బోయనిపల్లెలో నివసించి యుండెను. భోజనపల్లె-బోయనిపల్లె పూర్వము ప్రక్క ప్రక్క పల్లెలు. కృష్ణమాచార్యులు, వేంకటాచార్యులొకే శాఖకు జెందినవారు. కాని కాలాంతరమున కృష్ణమాచార్యులకు దంతునూరివారని వేంకటాచార్యుల కాత్మకూరివారని వేరువేరు గృహనామము లేర్పడినవి. కృష్ణమాచార్యులను చిన్నతనముననే కవితాకాంత వరించినది. వీరితో పాటీయన భార్య గూడ కవయిత్రి. ఆమె పేరండాళమ్మగారు. ఆమె చింతామణి యామునా చార్యుల సోదరి. ఆమె అలీఘర్ విశ్వవిద్యాలయము నుండి హిందీయందు "భాషాభూషణ" పట్టమంది గద్వాల బాలికోన్నత పాఠశాలయందు ప్రధానోపాధ్యాయురాలిగా పనిజేసెను. హనుమజ్జీవితము, ఉమామహేశ్వర వ్రత కధ ఈమె కృతులు. హనుమజ్జీవితము హిందీనుండి యనువదింప బడినది. ఉమామహేశ్వర వ్రతకధ స్కాంధ మందలి దానికి పద్యానువాదము. దానిప్రతి పీమె యనంతరము శ్రీ మంగునూరి రామేశ్వరరావుగారు సంపాదించి పంపగా కుసుమహారనాధ పత్రికహరు 1957 నవంబరునుండి వరుసగా నాలుగు సంచికలలో ప్రచురించిరి. అవి మొత్తము 95 పద్యము లుండును.

6. బంగారు శాస్త్రిగారు :

ఈయన స్మార్తుడు వీరి యింటి పేరల్లాడవారు. వీరు శ్రీవత్సగోత్రులు, అంబమాంబ లక్ష్మణశాస్త్రిగారు వారి జననీజనకులు. తలిదండ్రు లాయనకు పెట్టిన పేరు వెంకటనరసింహయ్య, ఆయన ఉప్పునూతల సమీపమందలి రంగంపేటలో గల గుడిమంచి అంబయ్యశాస్త్రి గారింటికి దత్తు వెళ్ళెను. ఆయన భార్య పేరు రాఘవమ్మ. వీరికిగూడ సంతానము గలుగలేదు, శాస్త్రిగారు సంస్కృతాంధ్రము లందు మార్గదేశీ రచనలందు చేయి తిరిగినవారు. అచ్యుతస్వామివారి శిష్యులు మరియు అచ్చంపేట నరసింగయ్యగారికి కవితా గురువులు. అన్నింటికి మించి రసజ్ఞశేఖరులు, వారి పాండితీపటిమకు మెచ్చి కొండారెడ్డిపల్లె రాఘవగారు తమ ఆస్థాన కవిగా నియమించుకొనిరి. ఈయన బహుగ్రంథకర్త. వానిలో యక్షగానము లెక్కువ. అవి ప్రౌఢముగా నుండును. శాస్త్రిగారు 18 వ శతాబ్దమున నుండిరి.

7. గంగవరము నరసింహాచార్యులు :

ఈయన శ్రీవైష్ణవ బ్రాహ్మణుడు. గంగవర నివాసి. వీరి యింటిపేరు చింతామణివారు. శేషాంబ వెంకటనరసింహాచార్యు లీతని తలిదండ్రులు, వీరష్టావ ధానమున ఘటికులు. మార్గదేశీ కవితలందు చేయి తిరిగినవారు, బహుగ్రంథ కర్తలు వీరి కృతులలో నాటకము లెక్కువ, వాని అంకితములలో ఈ ప్రాంత మందలి పెక్కు కుటుంబముల ప్రశస్తి దెలియును. ఈయన 19 వ శతాబ్దివాడు.

8. వర్ధమానపురము :

ఈ పేరున నాగర్కర్నూలు తాలూకాలోనేగాక ప్రస్తుత మాత్మకూరు తాలూకాయందు మరియు కర్నూలు జిల్లాయందు ఒక్కొక్క గ్రామములున్నవి, క్రీ. శ. 12 వ శతాబ్దమునాటి ఆలపాడు తామ్రశాసనము వర్ధమానపురము వరాహ విషయమందలి పట్టణమని జెప్పినదిగాని నాడా పేరెంత భాగమునకు వర్తించు చుండెనో తెలియదు, చాణుక్యు దర్థశాస్త్రమున పేర్కొనిన అశ్మంతక దేశము పూర్వ మీ ప్రాంతమేనని శ్రీ తెలకపల్లె విశ్వనాథశర్మగారి మతము.

ఈ గ్రామమునకు క్రీ శ. 9 వ శతాబ్దినాటి పులిజాల, అగస్త్యేశ్వర శాస నములందు వడ్డవాని యనియే వ్యవహారము. వానియందది ఏన్నూటిగా జెప్పబడినది. కాకతీయ శాసనమే మొదటిసారిగా దీనిని సంస్కృతీకరించినట్లు ద్రోచును. నేడిది

జైనతీర్థంకరుడైన వర్ధమాన మహావీరుని పేరిదిగా దలచుచున్నారుగాని దీని సమీప మందలి ధర్మవరమున నవలోకితేశ్వరుని ప్రతిమ యొకటి బయట పడినది దానిని పిల్లలమఱ్ఱికి గొనివెళ్ళిరి.

హనుమకొండ శాసనకర్త ఈ గ్రామమును లంకా పట్టణముతో పోల్చెను. చింతలపల్లి వీరరాఘవకవి మధురవాణీ విలాసమున నామెయొక్క తండ్రి పట్టణ ముగా పరోక్షముగా దీని వైభవమును వర్ణించెను. ఇది రాజధానిగానున్న దినము లందు దీనికి ధర్మవరము న్యాయస్థానముగా, బిజ్జనపల్లె విజ్ఞాన కేంద్రముగా, పాలెము సైన్యావాసముగా, కావాపుర ముపవనముగా మాయెలవాడ క్రీడా క్షేత్ర ముగా నుండెనట.

9. బిజ్జనపల్లె :

దీనికి భోజనపల్లె యని పూర్వ వ్యవహారము. ఈ గ్రామము పూర్వము చోళులచేత బ్రాహ్మణులకు భుక్తికై యిచ్చిన స్థలమున వెలయుటచే నాపేరున బిలిచిరట. పిమ్మట నది యీ ప్రాంతమును పాలించిన చాళుక్య సామంతుడగు బిజ్జన పేర బిజ్జనపల్లెగా మారి నేడు బిజ్జనపల్లె యయ్యెను. చోళుల పిమ్మట నీ ప్రాంతమును గోనప్రభువులేలిరి వారు త్రిశూల లాంఛనులు. చెఱకురెడ్లు ఢమరుక లాంఛనులు.

ఈ ప్రాంతమున గోనవారిచే నీయబడిన భూములు వానియందు వెలసిన గ్రామములు నేడు పెక్కులున్నవి. గోనవారు శైవులు. నేడు బిజ్జనపల్లె సమీపమం దలి జంగమయ్యపల్లె బలిజెపల్లె ఆనాడు వారు జంగాలకు బలిజలకు యిచ్చిన భూములు. అటులే ముమ్మయపల్లె శాయనపల్లె వారశ్వ దళాధిపతుల కిచ్చిన పేరీలు ఇపుడు బిజనపల్లె ప్రక్కనున్న బోయాపుర మొకప్పటి బోయనపల్లె గోనప్రభువుల యాస్థానమున నాడు బోయలు సరదార్లుగా జెట్టీలుగా నుండిరి. కొండ బోయవారు, పుల్లబోయనివారు, భైరవ బోయనివారు, మల్లాజెట్టివారు, ఇమ్మడి జెట్టివారు మున్నగు యింటిపేర్లుగల పెక్కు మున్నూరు కుటుంబము లీ ప్రాంతమున నేడు గనిపించును. ఆ పేర్లలో కనిపించు కొండబోయుడు, పుల్లబోయడు, భైరవ బోయడు, మల్లాజెట్టి, ఇమ్మడిజెట్టి మొదలైన వారానాడు గోనప్రభువులను గొలిచిన యోధులు.

10. ఈ ప్రాంతమున ఇంకను సత్యనారాయణ స్వామి కథను రచించిన వారు :

1)	వఝ్ఝల పాపకవి	: సత్యనారాయణ స్వామి హరికథ (అముద్రితము)
2)	విక్రాల నరసింహాచార్యులు	: శ్రీ మదాంధ్ర సత్యనారాయణ వ్రతము (ముద్రితము)
3)	జాజాల వాసుదేవశర్మ	: ఆంధ్ర సత్యనారాయణ వ్రత కథలు – వచనము (అముద్రితము)
4)	కొకఅణ్ణన్ సంపత్కుమారాచార్యులు	: సత్యనారాయణ స్తవ రాజము (అముద్రితము)
5)	దీక్షితుల నరసింహశాస్త్రి	: తెలుగు సత్యనారాయణ వ్రత కల్పము - పద్యము (అముద్రితము)
6)	చేపూరు పెద్ద లక్ష్మయ్యగారు	: సత్యనారాయణ వ్రతకథా గీతము (అముద్రితము)
7)	కపిలవాయి లింగమూర్తి	: కథా పంచకము వ చ న ము (అముద్రితము)

స ం పూ ర్ణ ము

శ్రీమద్భాగవత మాహాత్మ్యము

ప్రథమాశ్వాసము

కం. శ్రీకర సరయూ జలరుహ
వాక సమేధిత షరోపవన రేఖాంచ
త్సాకేత రాజధానీ
ప్రాకట సామ్రాజ్య లోల! రామనృపాలా! 1

సీ. అతిలోకవస్తు సమంచిత పుష్పక
శుభ విమానాంచిత శోభమాన
కల్పకానో కహ, కలిత తలంబున
దత హైమ సౌధ మధ్యంబునందు
మహనీయ మణిమయ మంజులభా భాస
మాన పీఠాసనాసీనుడగుచు
వామాంకమున శ్రిత పాత్రావనార్థమై
వెలసిన సీత దన్నెలమి గొలువ

హనుమ స్వకృత రామాయణంబు జదువ
మునులు పరతత్వ సిద్ధాంతములు రచింప
మువురు తమ్ములు సేవింప మురువు గాంచు
నంబుదశ్యామ శ్రీరాము నలరికొలతు 2

శా. కౌసల్యా దరశుక్తి మౌక్తిక మహీకన్యా మహూరస్థలీ
వ్యాస క్తాంచితహార, పంక్తిరథ భూపాలాధ్వరా రామరే
ఖా సంవాపిత నవ్య కల్పక, జగత్కల్యాణ సర్వస్వ నా
నా సిద్ధాంత పదీ చతుష్పథ శరణ్యా రామచంద్ర ప్రభూ. 3

మ. అనుపేతుండయి వీతకర్ముఁ డయిస న్యస్తుండునై యొప్పియే
యనఘుండేగిన భీతి వ్యాసుడు కుమారా! యంచు వెన్నాడి, పి
ల్చిన యంతన్, దరువుల్ ప్రతిస్వనములిచ్చెన్ దన్మయత్వాననా
యనవద్యున్ శుకు సర్వభూత హృదయున్ ధ్యానింతు నశ్రాంతమున్. 4

ఉ. పుణ్య సరిత్పవిత్రితము, పుష్ప ఫలాంచిత నైకపాదప
శ్రేణ్య పశోభితంబు, మునిశేఖర సేవితమైన నైమిశా
రణ్యమునం దపోధన పురందరుడై సుఖమున్న మౌని రా
డ్గణ్యుని సూతు శౌనకుడు కౌతుకియై ప్రణమిల్లి యిట్లనున్. 5

చ. ఇనకరముల్ తమి ప్రమవియించిన చాడ్పున తావక ప్రబో
ధనమున మోహజాలము యథాయథలై చనుగావునన్ దపో
ధన! యొక పావనార్థ సముదార కథన్ దగనానతీయవే
యన వధి కోపమంబయిన యట్టిది కర్ణ రసాయనంబుగన్. 6

సీ. పరమ భక్తి జ్ఞాన వైరాగ్యముల కాప్త
మగు వివేకం బెట్లు నెగడ గలదు
వైష్ణవ ప్రవరు లేపగిది గావింతురు
ప్రబల మాయా మోహ భంజనంబు
పావనంబులకెల్ల పావనంబెయ్యది
శ్రేయస్సులకు నెల్ల శ్రేయమెద్ది
దారుణంబగు కలిదాపురించిన యేని
జీవులాసుర వృత్తి జెందగలరు
కలివిశాల కరాళాస్య గహ్వరమున
దవిలి క్లేశ విక్లాంతుడై తప్తుడగుచు
నలమటం జిక్కి చివికిన యట్టి బడుగు
వెడగు సంస్కృతికేమి గావింపవలయు, 7

తే. నలిన సంభవ, సనకసనందనాది
ముఖ్య యోగి దుర్లభమై యమోఘమైన
వాసు దేవుని ప్రాప్తి కుపాయమెద్ది
యట్టి పరమార్థమును దగనాన తీవె, 8

చ. నరపతి మెచ్చెనేనియు ధన ప్రచురంబగు రాజ్యమిచ్చు నా
సురపతి మెచ్చి యిచ్చునెడ, శోభిత దివ్య పదార్థ మిచ్చు, ని
ర్జర విభుడిచ్చునేని యమరావతి వాస సుఖంబె కాని స
ద్గురు వరుడాత్మ మెచ్చిన వికుంఠ పురాశ్రయ సౌఖ్య మిచ్చెడున్. 9

వ. అనిన విని యిట్లు పరతత్త్వ విచార వాంఛ యొదవుట కడులెస్స. ఇది
నాకును సమ్మతంబయినయది గావున నా యోపినంత వట్టు విచారించి
నీ సంశయ విచ్ఛేదంబై ప్రియంబొదవునట్లు వలికెద నవహితుండవై
యా కర్ణింపుమని యిట్లనియె. 10

సీ. అఖిలాగమాంత సిద్ధాంత విష్పన్నంబు
దృఢ భక్తి సంపదుద్దీపకంబు
క్రూర సంసారోరు రోగాపహరణంబు
బహుళ సంశయ వినివారణంబు
హర విధాత్రాది సురాభ్యనుష్ఠేయంబు
మధురశశ్వద్ర సమంజులంబు
జగద తీతానంద సౌధ సోపానంబు
వసు దేవసుత మనోవశ్యకరము

భయదకాల ఫణాధర వదన కబళ
భీతి విర్ణాశ కరణైక హేతువగుచు
కేవలంబయి శుకపరిగీతమయిన
భాగవతమను శాస్త్రమే పరమహితము. 11

తే. జగతి చిత్త సంశుద్ధిని సలుపగలది
దీని కంటెను మరి యొండు గానరాదు
పూర్వ జన్మాంతరార్జిత పూర్ణ పుణ్య
ఫలమటన్నను శ్రీభాగవతము నమ్ము. 12

చ. రవిని భతేజు లౌ మునివి పురందరకోటుల పుణ్య గోష్ఠి మ
క్కువ వెలయం బరీక్షితునకున్ భవపావనమై తనర్చు భా
గవత పురాణమున్ మడువగా శుకుడుద్యతుడైన దేవ పుం
గవుల మృతంపు కుంభమును గైకొని వేయట కేగినమ్రులై. 13

చ. వినుత తపః ప్రవీణ ! అరవింద భవప్రతిమాన! వ్యాసనం
దన ! యమృతంబు గైకొని కథా మృత మీయఁగదయ్య మాకు నీ
వినిమయ మొప్పునేని పృథివీ పతికీ సుధ నీ గదయ్య మే
మొనరగ తత్కథామృతము నుబ్బుచు గ్రోలెదమయ్య నీ కృపన్. 14

వ. ఇక్కార్యంబున రాజునకు ముని కుమార శాపప్రేరిత తక్ష కాశీ విష
భయంబు లేక సుఖం బొదవు. మాకును వాంఛా సిద్ధియగుంగావున
నుభయ తారకంబయిన యీ వినిమయంబునకు నీ వనుమతించెదవే?
యను వేల్పు పలుకు లకు కించిన్మందస్మితరుచిర పుల్లగండ
భాగుండై శుకుండు. 15

తే. అమృత మేడ శ్రీ భాగవతామృతమ్మ
నంగనేడ? జగతి గాజునకును మణికి
సమత యొదవున దేవతా జనములార!
తగని యడియాసలను జెంది వగవ వలదు. 16

వ. అని అమరుల విరక్తరుల, విరాళులం గావించి తనదివ్య చిత్తంబున. 17

సీ. భక్తులు గారని భావించి శుక మౌని
 కథ సుధాంధసులకీ గలుగడయ్యె
పావనశ్రీ భాగవత చరిత్రంబన్న
 బృందారకులకైన జెంద నరిది
యౌత్తరేయుడు ముక్తి నధిగమించిన విని
 యబ్జాసనుడు విస్మయసంబునంది
బ్రహ్మ లోకంబున ద్రాసున తత్కథ
 సాధనాంతరముల సంఘటింప

నధిక గౌరవ మూనె కథామృతంబె
సకల తాపసగణము లాశ్చర్య మొందె
భాగవత శాస్త్రమును భగవత్స్వరూప
మనుచు దలచిరి జగతి నధ్యాత్మ విదులు 18

వ. భాగవత శ్రవణ పఠనాదులు సద్యోమోక్షకరంబులు, పరమ కరుణాకరులగు సనకాదులు నారదునకీ యంశం బొక తఱి నెఱింగించి రదియుంగాక బ్రహ్మ సంబంధం బతని కొదవ్వటంజేసి యెట్లైన దెలియుననుట నిర్వివాదాంశంబు గావున సప్తాహ భాగవత శ్రవణంబున శాశ్వత బ్రహ్మపదంబు సిద్ధించునని సూతుండెఱింగింపఁటయు, శౌనకుండు. 19

తే. నిమిషమేనొక యెడగాలునిలువనీక
నిగిడి జగడాల దనపొట్ట నింపుకొనెడు
నిబుధమౌనికి సప్తాహ విధియు శ్రవణ
సనక ముఖ సమాగమమెట్లు సంఘటిలెనొ? 20

వ. అనిన సూతుండు, నారదుండు ఒక్క సమయంబున బరమ భక్తుండైన శిష్యునితోడ విచారించి, చర్చించి నిష్పన్నంబు గావించికొని యున్న యంశంబు నాకెరింగించె, నాయితిహాసంబు నుడివిన నీ సంశయ నివారణంబును భక్తి సందీపనంబును నగునని తెలిపి సావధానుండవై వినుమని శౌనకున కిట్లని తెలుపం దొడంగె. 21

తే. నఖవు రతిలోక తేజులత్యమలమతులు
సత్సమాగమమునకేగు సమయమందు
శ్రీవిశాలా పురింజేరి సేతవలన
నొకట నారదు గన్గొని యొక్కనాడు. 22

వ. పరమాదరంబున నతండున్నెడ కరిగి సానుకంపంబుగా నతనితో నిట్లనిరి. 23

సీ. వెల్వెల బారు నీ విన్నదనం బేల
మాన్య నీవదనేందు మండలమున
వ్యసనంబు వట్టోడి వసమరి పోనేల
ప్రాజ్ఞనీ యచల ధీరత్వ గరిమ
ధనము గోల్పడినట్టి మనుజు వోలె యిఁకేల
మహనీయ యీమతి, మాలి యునికి

సర్వసంగ విముక్తి సలిపిన నీకేల
పరువు సెల్లని నీయవస్థ గలుగ
నింత తొందర జనుచుంటి వెటకొ గావి
యెట్టి గురుకార్యమైనగాకేగ గలవె
యాటకు నెందుండి వచ్చితి ఋషిలలామ !
దీనికగు కారణమదేమొ తెలుపు మయ్య. 24

వ. అనవుడు నారదుండు తన వృత్తాంతంబు మహనీయుల కిటుల వక్కాణించె. 25

మ ధర సర్వోత్తమ మండలంపున బ్రమోదం బార నేతెంచి పు
ష్కరముంగాంచి ప్రయాగకేగితి గయాకాశీ కురుక్షేత్రముల్
పరిశీలించుచు గౌతమింగని హరిద్వారంబు శ్రీరంగమున్
గరిశైలేశ్వరు సేతుబంధనము వేడ్కన్ జేరి సేవించితిన్. 26

మ. అవనిన్ నే జని పూజ సల్పనివి పుణ్యక్షేత్రముల్ లేవు, నే
నవగాహింపని దివ్య తీర్థములు లేవందెన్నొ సార్లేగినే
నవి పాటించితినైనగాని యెట శాంత్యానంద సౌఖ్యప్రదం
బవు క్షేత్రోత్తమ మొక్కటైన గననయ్యా। ధాత్రి నేవింతకున్. 27

తే. కరమధర్మ ఘమిత్రుడై కడగునట్టి
ఘోరకలి చెయ్యములచేత గుంది తనదు
చేవ, నానాట గొలవడి చిక్కి వసుధ
పార హీనతగాంచె నీ సమయమందు. 28

తే. సత్యమడుగంటె శౌచంబు సమసిపోయె
దాన ధర్మము నామ మాత్రంబు లయ్యె
తపముతో జప మస్తంగతత్వమొందె
శమ దమదయాదులిల విరస్తంబులయ్యె. 29

వ. జనులతి మంద మతులయి కార్య సిద్ధిగానక పరువులిడుచు మంద భాగ్యు లగుచు బలు శోకల పోవ జాతురు మతియును. 30

తే. పరమ పాషండ నిరతులై బరగువార
లరయ సమ భావులైన సత్పురుషవరుల
కులము గోత్రంబు గానట్టి కులట పొందు
కలుగువారలె భక్తాగ్ర గణ్యులవని. 31

తే. కూట భాషలగాని బొంకుననుగాని
వివిధ దుష్కృత్యములను గావించిగాని
కపట వేషాలు దాల్చియుగాని యెటులొ
కడుపు నిండించు కొనువారె ఘనులు బుధులు. 32

కం. అమిత ప్రేమాస్పదులై
తమినుండగ దగిన యట్టి దంపతులిలలో
దమలోనఁ దామ యొండొరు
గమకింతురు మోసగింపఁ గౌటిల్యమునన్. 33

చ. అరపిన గానరారు కరుణాఢ్యులు చేపదరెందు సత్యవా
జ్నిరతులు లేరు యోగులు వినీతి పరాయణులైన వారు చి
క్కరు నియమాను పాలకులు గల్గరు దారవిసర్గ సద్గుణా
కరులగు వారలొక్కరునుగాని లభింపరు-భూతలంబునన్. 34

ఉ. ఇంతుల పెత్తనంబె యొక యింటను దప్పక చెల్లుచుండు, న
త్యంత దురాశలందవిలి యాత్మజలన్ వెలకమ్ము చుంద్రు, బో
ధింతురు బుద్ధి ప్యాలకులు దేవగృహాంగణ పుణ్య వాహినీ
సంతతు లెంతయున్ యవనజాల నిరంతల రుద్ధమైచనున్. 35

సీ. కలిదవానలమున గాలి రూపరి వర్ణ
సాధనతతులు నాశంబులయ్యె
వేద విక్రేతలై వివిధ వృత్తు లొనర్చ
దివిరిరి భూసురుల్ తెలివిమాలి
పాడి దప్పి చరించి పణ్యాంగనా వృత్తి
పరతంత్రులైరి తన్వంగులెల్ల

నతిథి పూజలడంగి యన్న విక్రయశాల
లొప్పారెనొకపల్లె తప్పకుండ
విట్టి కలి దోషములనెన్ని యేని గనుచు
నవనితలమెల్లవలగొని యదుకుమార
బాల్యలీలావిలాస, సంభరితమగుచు
వెలగు యమునా తటంబును జేరజనితి. 36

వ. ఓ ముని పురందరులారా! ఇటులనటకేగి యేనభ్భువనపావన యమునా తరంగిణీ తీరో పాంతవనంబున నొక యాశ్చర్యంబు గంటి; నది మీదివ్య చిత్తంబున నవధరింపుడు. 37

సీ. ధరణిగూలిన యచేతనులిర్వు రెలమి, వి
ట్టూర్చు వృద్ధుల కడనున్నదాని
పరిచర్య లొనరించి పరిపరిబోధించి
కృత కృత్యగాక శోకించుదాని
దమిఁ దమనోమ నే ధన్యు లేతెంతురో
యని యెల్ల దిక్కుల నరయుదాని
యోషా శతము సారె యోదార్చి యోదార్చి
చేరి వీచుచు గొల్వు సేయుదాని
దారుణ విషాదఖిన్నయౌ తరుణి నొకతె
గాంచి వనరి డాసిన నన్ను గాంచి లేచి
యనఘ! క్షణమాగి నా ఖేదమపనయించు
మనుచు వివశయైవేడె నన్నామృగాక్షి. 38

కం. ఘోరాఘవారణంబయి
భూరి శుభాధారమగుచు మోదాకరమౌ
నారయ నీ దర్శనమో
నారద ప్రాక్పుణ్య వశమునంగాకగునే? 39

వ. సకల భువన భాగ్య సంధాయకంబైన భవద్దర్శనంబున నిష్టావహంబైన యభీష్టా పాదకంబగుటకేమి సందియంబు. తావక సహజస్నిగ్ధ మధుర

గంభీర రహిత సాంత్వన వాక్యామృతాభిషేకంబున మదీయ చింతా సంతాపంబుపశమిల్లునని తప్పర్థించు నామెంగని నా ర ద ము ని కులావతంసంబు. 40

మ. తరుణీ! యెవ్వతె నీవు చేరువదటిత్తన్వంగు లెవ్వార లీ
పరితప్తస్వాంతలచేత సొల్లపితులెవ్వారీ మహా వృద్ధులి
ర్వురు నీవెందులదాన, వేమి పనికై పూఁబోణి యిందుంటి, వీ
పరితాపం బిదియేమి? యెట్లోడవె చెల్వా! యిన్నిఁటిం దెల్పవే? 41

వ. అనవుడు నత్తన్వి సవినయంబుగా సప్రశ్రయంబుగా సవిస్తరంబుగా స్వకీయోదంతం బిట్లు విన్నవించె. 42

తే. భక్తియనుదాన నీరాత్మ భవులు నాకు
జ్ఞాన వైరాగ్య నామములూను వారు
కాలగతి నంగ శిథిలత గాంచి వీరు
వృద్ధ దశవిట్లు గనుటకే వెత జనించె 43

వ. ఇంక నీ పరిచారికా జనంబు లెవ్వరనిన. 44

మ. పరిచర్యా పరతంత్రులై కడిపి విశ్వాసంబునం గొల్చు నీ
పరమోత్కృష్ట జగచ్ఛుభంకరణ రూపశ్రీల శోభిల్లు పు
ష్కర పత్రాయత లోచనా జనము లా గంగాది పుణ్యాంగనల్
సరవిన్ శ్రేయములేదు నాకు సురపూజ్య స్ఫూర్తి చేకూరియున్. 45

వ ఇంక నా జన్మాదికంబు సాకల్యంబుగా వివరించెద, నవధరింపుము. 46

తే. జననమందితి ద్రవిడదేశంబులోన
వృద్ధి గాంచితి కర్నాట విషయమందు
పాటిలె నొకింత మేలు మరాట సీమ
ఘూర్జరంబున జీర్ణించి కుంటువడితి. 47

మ. కలి యోగంబున జేపి చేవగొని వీకన్ దుష్ట పాషండులఁ
గ్గలికన్ దాడుల సజ్జనావళులపైఁ గావించు నావేశనం

దులనే దైవగతిన్ వసించిన మమున్ దోడ్తో పిలూ నాంగులన్
పలుపన్ మందతగంటి మందిత తనూజాతద్వయోపేతనై. 48

చ. తనువున దుర్బలత్వము, పదంబుల మందత, నాత్మ ఖేదమున్
తనయులతోడ నాకిటులదార్కొని యింతకు నెంతకాలమో
చనె. నటమేముగన్నయగచాట్లవి జెప్పఁగజాలనో తపో
ధన! ఇటకెట్లు వచ్చితిమొ యాశ్రమ దైవమ యేమి సెప్పుదున్. 49

వ. అట్లు బహుళ శ్రమంబుల యలజడి కోర్చియు దర్కబద్ధాశాపరతంత్ర మానసంబున నీ సమీప భూమికే తెంచి 50

శా. బృందారణ్య మహిన్ బదంబిడితినో యింకేనియున్ లేదొ, యం
తందో తెంచె విభావనీయ సుషమాతారళ్య లావణ్య మా
సౌందర్యం బట దోడు తోడ నొదవెన్ సర్వాంగ తారుణ్యల
క్ష్మిం దీపించెడు నూత్నయౌవనము నామేనన్ విశేషంబుగన్. 51

వ. ఇది బృందావన మహిమంబు దాన నీవాడు నవయౌవన రూపవిభ్రమ కళా సంపన్నులై యున్నవాడ, నింకపిట బాపి దేశాంతరంబున కరుగు తలంపు వాడముచున్నయది అదియుంగాక. 52

సీ. పూప ప్రాయమునంద ముదిపి శయానులై
యలమట వందురి నలుగుసట్టి
నాకన్న కొడుకులకీ కష్టము, లికెంత
కాలమంచని యోర్వగలుగుదాన
జగతినెందైన నను జనని కంటెను దనూ
భవులు కొండికలుగా వలయుగాదె
మువ్వుర మెడబాటు బొంది యెఱుంగము
విపరీతమిట్లేల విధి ఘటించె
కొమరు ప్రాయంబు నాకు జేకూరి సుతులు
పూర్ణ యువకులు వృద్ధులై పోవనేల
తలచి వెఱగంది మదిఁ గుంది తల్లడిల్లు దు
రెఱపు మేదైన హేతువు దీనికున్న. 53

వ. అని ప్రార్థించిన భక్తి దేవింగని నారదుండు కరుణాంతరంగుండై,
ప్రమోద ధైర్యోత్సాహంబు లంకురింప నద్దేవి కిట్లనియె 54

మ. తరుణీ! నీ మదిలో రవంతయు విషాదంబూనగా బోకు శ్రీ
హరి నీకున్ సుఖమీయగా గలడు నేనాత్మన్ సమస్తాంశమున్
బరిపూర్ణంబగు జ్ఞానదృష్టిఁ గని నీభావి ప్రకారంబు, వి
స్తరతం దెల్పెద సావధానముగ నాస్థన్ సర్వమాలింపుమా. 55

వ. అనిక్షణమాత్ర నిమీలిత లోచనుండై తన దివ్య జ్ఞానంబున సకలంబు తేట
తెల్లంబుగా నెఱింగి, భావికాల భవదీయగతి వినుమని యిట్లనియె 56

ఉ. భీకరమత్య పాకృత వివేక వినీతి దయాది సద్గుణా
నీకము ధూతదేవ పితృనిత్య నిమిత్తము ఖాగమ క్రియో
త్సేకము, ధ్వస్తయోగిజనశీల తపోవ్రత సత్యదాన, సు
శ్లోకము నైగడంగి కలిజొచ్చి వెలింగె, నవార్యమై మహిన్. 57

వ. మరియు నీ వసుమతీ తలంబునం గలుగు సకల పవిత్ర సాధనంబులు కలి
ప్రకర్షంజేసి నానాటి కత్యంతా హాయంబు నొందుచున్నయవి. 58

సీ. సత్యంబు జెల్లదు జపము రూపఱి బోవు
కుల సదాచారముల్ కలతనొందు
యోగ సమాధుల యుద్యోగములు మాను
సాధన సంపత్తి సన్నగిల్లు
దుష్కృత్యముల కేపు దొరకని పెంపూను
సత్క్రియా కాండముల్ సమసిపోవు
ఘోరా సురాయితుల్ కుమతులై జనములు
శౌర్య దుష్కర్మముల్ సలుపు చుండ్రు

సుజనులాపద నొందుచు స్రుక్కుచుంద
రిట్టి కలి పేర్మి కెవ భీతి నెనయ నీక
తివిరి తన పూన్కి కొనసాగదీర్చి కొనెడు
వాడె ధీశాలి, ధీరుఁడు పండితుండు. 59

వ. ఇట్లు బహుళాపాయ జనకంబగు కలి ప్రవర్తంజేసి. 60

మ అతివృద్ధింగను నీయపాత్రుల నితాంతా స్పృశ్య పాషండ సం
హతుఁడన్ గాంచుచు మోయుచున్ స్వపృధు మహాత్మ్యంబు
గోల్పోయియున్
క్షితిశేషాహి ఫణాసహస్రములకున్ జేకూర్చు భారం బొగిన్
బ్రతివర్షంబు విరక్త పుణ్య తమ సౌభాగ్య క్రియాహీనయై. 61

మ. అనురాగాంధుల యొల్లఁబొటునఁ, గుమారాన్వితవై నీవు నొ
య్యన శుష్కించిన దానవట్లు మరి బృందారణ్య సంప్రాప్తి నూ
తన తారుణ్య తరంగితాంగివయి వత్సా! ఇట్టులున్నావు, పా
వన బృందావనమెంత ధన్యమట భక్తి క్రీడ లొప్పారెడున్ 62

వ. అని మరియును 63

కం. ధర విన్ను నీ కుమారుల
బరికింపగ జాలునట్టి పరహితమతులె
వ్వరు లేరుగాన దేశాం
తరమేగక, వివసింప దనరున్ శుభముల్. 64

తే. వీరిఁజేరంగదీసి సంప్రీతి జేయు
వారలిందైన లేకున్కి వీరిముదిమి
వదలదైన వింపుంటయే పరమహితము
కొంత సుఖ విద్రయైన జేకూరు నిచట 65

వ. అని నారదుండు భక్తి కెఱింగించి, యన్యదేశ గమనాభిలాషంబు నివర్తింప జేసిన వద్దేవి పరమ పావనంబై నిత్య సౌఖ్యా పాదకంబైన బృందావనంబు నంద నివసింప నిశ్చయించి మరియు నతనిం గని. 66

చ. ఘనుడు పరీక్షితుండు కలిగాంచి యడంపక నేల నిల్పె, నా
దనుజకులాంతకుండు హరి దాగని యేటికి మిన్నకుండె, నె

ట్టిన కలిరాక సారములడంగుట దేమికతంబొ యిన్నిటిన్
వినఁ దమము తావకోక్తులను వేదనదీరి సుఖాత్మ నయ్యెదన్. 67

వ. అని వేడిన దేవి భక్తి పలుకు లాకర్ణించి నారదుండు వెండియు నిట్లనియె. 68

మ. చెలువా! ఏ నదుదంతమున్ వినఁగ నీ చిత్తంబునం దెంచి య
ర్మిలి ప్రశ్నించితివా సమస్త మిదె నెమ్మిన్ నీకు వాక్రుత్తు యొ
త్తిలి ప్రేమన్ వినుమాపదల్ దలఁగు మమ్మీయంచు దేవర్షి ని
ర్మల వాక్యార్థ రస ప్రకర్ష చెలువారన్ బల్కె నీ తీరునన్. 69

చ. చెలువగు శ్రీవికుంఠపురి జేరగ మాధవు డెన్నఁడీ మహీ
స్థలి విడె నాటగోలె మహిత ప్రథమాన విశిష్ట సాధనం
బులగల సర్వసారముడివ్వోయి యధర్ముఁడు పీటవెట్టి దె
క్కలి కలిదా పురించె ఖలకామిత పూర్ణ ఫలప్రదాతయై. 70

వ. భూలోకంబట్ల వారణ గలి ప్రవేశించి యవినయ హింసాన్యాయాసూయా క్రోధ కుటిల మాత్సర్యాదుల ప్రజా బాహుళ్యంబున ప్రవర్తింపజేయుచు విచ్చల విడి సంచరింపుచునొక్కనాడు. 71

చ. అలఘు మహీశలాంఛన సమగ్రుడు గోద్విజ సాధు సజ్జనా
కుల కరక్షైక శీలుడతి ఘోరుడు శూద్రుడు దండ హస్తుడై
తలఁకి వృషా కృతిన్ మెలగు ధర్మ పదంబున దన్నుచున్న న
క్కలిగనె రాజు దిగ్విజయ కాలమునందొక చోటనుగ్రుడై. 72

వ. కవియక్కురు వంశ భూషణుండు ధర్మద్రోహిపై హుంకరించి పోకు పోకుమని ప్రచండరయంబున డాసి. 73

మ. అతిలోక స్థిర సత్య విక్రమ కురుక్ష్మాధీశ సంపాలిత
క్షితి నెవ్వండిటు నీవెకాకొరు దెటం జేయంగ, మన్గంబె? దు
ర్మతి శిక్షార్హుఁదవీవయౌఁ దగునె! యౌరా! గోవృషోత్తంసమో
పతితా! నిన్ సమయించి యీ జగము నిష్పాపంబు గావించెదన్. 74

వ. అతికోపాటోప సముద్దీపిత కరాళ సంసక్త రక్త నయన కోకనదుండై, యుద్దండ దండధర ప్రచండమూర్తియై యక్కూరు కంఠీరవుండు బెడిదంబుగా నడిదంబు కేలన్ గమిచిపట్టె.

మ. పొలియింపన్ సమకట్టి పై దొడరి పోఁబోవంగ నాపీచుడు
త్తల పాటొప్ప నృపాకృతిన్ వదలి హస్త ద్వంద్వమున్ మోడ్చి బె
గ్గిలి పాదాబ్జములంటి దీనుని గటాక్షించంగదే దేవ! యీ
కలినంచున్ బ్రతిమాలె! దీనుడుబలెన్ గౌరవ్య చూడామణిన్. 75

వ. ఇట్లక్కలి నిజప్రాణావన పరాయణత్వంబున శరణాగతుండై యక్కూరు కులాలంకారుతో పరమ దైన్యాను నయ పూర్వకంబుగా నిట్లనియె. 76

కం. కాలక్రమమగు ధర్మము
వాలాయముజెల్లి తీరవలసిన యదిగా
గాలాత్మకు నియమంబది
యీలాగున జెల్లనుంట నిటులొదవె నృపా. 77

వ. కావున శరణాగత రక్షా పరాయణ! కౌరవకుల కలశ జలనిధి సుధాకరా! ఈ శరణాగతు క్షమించి విడిచి పుచ్చుమిక మీద, నీ ముదల యట్లట్ల వినయ వినమ్రుడనై వర్తించగలవాడ. భగవదంశ సంభూతుండవగు నీ యాజ్ఞాను పాలనంబు నాకు విహితంబైన పరమ కర్తవ్యంబు. నా పూర్వ వాసనా విశేషంబున నీ సువిశాల భగవత్సృష్టియందీయ కార్యాచరణంబుల కేను దక్కొరులు జాలరనునట్లు నియమింపబడితి. ఈ ఘోరంబు భవత్కృపా విలసనంబున గొంతకాలంబైన దప్పె. నేను బరమ ప్రమోదంబున సుఖంబుండు! తెగం జూడకుమో దేవా! అని పరమ కరుణంబుగా ప్రార్థించిన కలి విన్నపంబు సాకల్యంబుగా నా కర్ణించి, నెమ్మనంబున చర్చించి. 78

చ. అలము తపస్సమాధులు జపాదులు యోగము లాచరించియే
నలవడలేని ముక్తినెనయంబడు శ్రీహరియన్న మాత్ర వి
క్కలినవి యెంచగాచె మహికాంతుడు ద్రుంచుట పాడిగాదటం
చలరున దేనెనాపియశి యవ్విరి నొంపవి పోల్కినాతనిన్. 97

చ. అరయన సత్క్రియాకృతి పదార్థము సర్వము సారహీనమౌ
తరిగత బీజమోదుష విధంబమరున్ గలి సేతనిట్టి దు
స్తర బహుళ ప్రమాద భరితంబయినన్ గలి పారవంత మం
చరపి యెవిల్పెరాజు కలినాఖిల లోకహితైక కాంక్షతోన్. 80

వ. అని కలి వృత్తాంతంబు దెలిపి మరియు గలి సేన్మినొదవు విశేషంబుల
నెఱింగించువాడై నారదుండు భక్తి కిట్లనియె. 81

ఉ. పారులు ధర్మ దూరులయి పాడు ధనంబున కాశజేసి సం
సార విరాసకంబయి ప్రశస్త తమంబగు నిత్యభూతి న
వ్వారి గనీయ జాలు భగవత్కథ లొక్కొక్క యింటికేగి, వే
సారక చెప్పుచుండుట నసారము గాంచె గథా ప్రపంచమున్. 82

ఉ. మాయికులై యవైదికపు మార్గములైన మహోగ్రకృత్యముల్
పేయుచు సజ్జనాపకృతి జేయుచు నాస్తికులైన దుర్మతుల్
వాయక పుణ్య తీర్థముల వాసముజేయుటజేసి యెన్నడో
పోయెను ధారుణిన్ వదలి పూతతదద్భుత సారమంతయున్. 83

శా. కామ క్రోధ మదానురాగయుతులై గర్వాభిభూతాత్ములై
నేమజ్ఞాన శుచిత్వ శీలనయముల్ విర్జీవముల్ జేసి వి
స్రైమిత్యంబున దుష్ట మానసులు తృష్ణాలోల సంకల్పులై
తామెంతే దపమాచరించ జనెదత్సారంబు సర్వస్వమున్. 84

మ కపటంబున్ మద లోభడంభము లహంకారంబులన్ బుద్ధిలో
నపనోదింపగ లేకనే యకృత శాస్త్రాభ్యాసులై మానసం
బపకర్షించి జయించ లేక శ్రుతి బాహ్య సక్తులౌ పాపుల
త్రపయోగంబొనరింప బూనజనె దత్సారంబు సర్వస్వమున్. 85

సీ దున్నలవలె సుధీంద్రులు కళత్రములతో
విధు వనోత్సవముల నెఱపుచుండ్రు
సుత సముత్పాదన కతి సమర్థులెగాని
ముక్తి సాధనము కళత్తులరయ

సత్సంప్రదాయాగ్ర సరులగు వైష్ణవుల్
పాటించి కవిన నెచ్చోటలేరు
వస్తు పారంబెల్ల బ్రశయత విటుగనె
ధర దేశదేశంబు దప్పకుండ
యుగవి సర్గ ధర్మమిదిగ, యొకరినింద
వింద సేయంగ దగు హేతు వెందు గలుగు
నందుచే నకారణ కరుణాగ్ర గణ్యు
దైవ శ్రీపతి సతము నీతోనమెలగు. 86

కం. అవినన్ సురముని పలుకులు
విని భక్తి మదిన్ నితాంత విస్మయ మతియై
మునితో దెలిపిన యంశము
వినుశౌనక దాని నీకు వినిపింతు దగన్. 87

వ ఇట్లు నారద ప్రబోధితమై భక్తి దేవి విశ్వాస పురస్సరంబుగా నతని
ప్రశంపించి. 88

చ. అమర మునీంద్ర! నీవతి కృతార్థుడవెంతయు మత్పురి భూత భా
గ్యమున భవత్స మాగమముగల్గెను ధన్యత గంటి నీకృపన్
బ్రమదమెసంగె సాంప్రత మవశ్యము నాకిది సుప్రభాతమౌ
నమధిక సాధుదర్శన మొసంగగ జాలదె సర్వసిద్ధులన్. 89

మ. ధృవమై యొప్పు పదంబు నొందెను ధ్రువుండెవ్వాని దివ్యత్కృపా
లవ పాతంబున మాయగెల్చె మును ప్రహ్లాదుండునే పుణ్యవై
ష్ణవు బోధామితశక్తి నట్టి త్రిజగత్కల్యాణ దాయిన్ జగ
ద్భవు కాపాదకు బ్రహ్మపుత్రునతి విశ్వాసంబునన్ ప్రమ్రొక్కెదన్. 90

వ. అని యామువి సత్తమున కభివాదనంబు గావించి, జ్ఞాన విరక్తులపాటుగని
పలుగతులందలబోసి, దలబోసి, వనవుచున్న భక్తింగని నారదుండూ
రార్చుచు నిట్లనియె. 91

ఉ. వారక ఖేదమందెదవయో యిటు చింతిలనేల ద్రౌపదిన్
గౌరవదుష్కృతిన్ దలగ గాచిన వాడెటు పోవలేదు. ర
క్షారతి గోపికావనద కారణబంధుడు కృష్ణుడున్న, వా
డారటమాని, వాని చరణాబ్జములన్ స్మరియింప మేలగున్. 90

మ. ప్రణుతైకావనుడైన మాధవునకున్ ప్రాణాధిక ప్రేయసీ
మణివౌదీవు కరమ్మునమ్మ నిను ప్రేమంబార కృష్ణుండ పా
రణ సామాన్యుల యిండ్లకైన జను విప్రానీకముల్ సంపద
గ్రణులున్ బిల్చిన బోవనొల్లని యలోక ప్రాప్యుడుత్సాహియై. 91

తే. మొనసి సత్యాది యుగముల మూటియందు
జ్ఞానవైరాగ్యములు ముక్తిసాధనములు
కలిని భక్తియె సుమ్మ కేవలముగాగ
బ్రహ్మసామ్రాజ్య మొసగు నుపాయ మరయ, 92

తే. జ్ఞానగమ్యుండు చిన్మయాకారు డాత్మ
నిశ్చయించిన రూపుగ నిను సృజించె
విశ్వసంభావనీయ పవిత్రమూర్తి
కృష్ణవల్లభ సుందరి ప్రేమమయివి, 93

వ. పరమాత్మ సంకల్పసంభవవైన నీవు నిన్ను మరచి కొంత కాలంబు చనిన మీద నొక్కనాడు. 94

కం. మనమున నిను సృజియించిన
వనజోదరు జేరి భక్తి భావిని వగుచున్
బనియేమి యనుచు నీకర
వనజంబులు మోడ్చి యతని ప్రార్థించుటయున్. 95

కం. హరి నినుగని నాభక్తుల
బరిపోషణసేయు మనుచు బనిచియు మది నీ
యురరీకృతి కలరి యొసగె
పరిచారికగాగ ముక్తి భవదర్థంబై. 96

వ. మరియు సతతంబు నీ సహజస్నిగ్ధ ప్రేమౌదార్య వినయాఖ్యవాదుల కలరి. 97

చ. తనయుల గాఁ విర్వు రనఁదారుల జ్ఞానవిరాగ నాములన్
గొనుమని ప్రేమచే నొసగ కూరిమిఁగైకొని వారలం బ్రియం
బొనరగ నైజరూపమున నోముచునుంటివి శ్రీవికుంఠ ప
త్తనమున బెద్దకాలము ముదంబున ముక్తిభజింప బ్రీతితోన్ 98

వ. పదంపడి కతిపయకాలంబు గడచిన మీద నీవు భగవదాజ్ఞాపితవై శ్రీ
వైకుంఠపురంబు వాసి. 99

శా. ఛాయారూపము బూని యీ వసుధపై సద్భక్తి పెంపూనగా
జేయన్ జ్ఞానవిరాగ ముక్తులెలమిన్ సేవించుచున్ దోన, వి
చ్చేయన్ మేదినిఁ జేరియుంటివి సుఖశ్రీలొప్పగా మున్న భ
క్తీ! యాది, త్రియుగంబు విందుగ సమాప్తింజెందు పర్యంతమున్. 100

కం. కలిపాషండా మయములు
దలకొని క్షీణించ ముక్తిదశగని నీవే
సెలవీయ నామెజనె, ను
జ్జ్వలత మరల శ్రీవికుంఠ పత్తనమునకున్. 101

తే. భక్తి వినుమీవు విన్నెంచు ముక్తి నీకు
నెపుడు దాస్యంబు సలుపన నెదద దలచు
నీవు రమ్మన్న నియ్యెడ కేగుదెంచు
జనుము నీవన్న వెంటనే! జనును మరల. 102

చ కడగి సతంబు పజ్జవిడి కాచెడు నీసుత విద్వేశేషు లి
య్యెడగల దుష్టిదగ్ధ జనులెల్ల దపం బొనరించు దాన వి
బ్బడుగు దనాన వృద్ధదశబాయగ నేవరమైన నేమి నీ
వుడుగుము చింత దీని కనువొందు నుపాయము నేనొర్చెదన్. 103

చ. కలినెనయంగ నేయుగముగాని మఱొండికలేదు గాన న
క్కలి విను వింటవింటను దగం, గనకొక్కని మానసంబునన్

దలకొన జేయనేని బెరధర్మము గాదని నీ మహోత్సవం
బుల నెఱికొల్పనేని, నెటులో హరిదాసుడ నందు నేవికవ్. 104

సీ. పరమభక్త్య నురక్తి బరిగిన జీవులే
కలిలోన బుట్టువు గాంచగలరు
భయమింతయును లేక పాపులై నసుగావి
కృష్ణైలయంబులకేగ గలరు
ప్రేమరూపంబయి విలసిల్లు సద్భక్తి
నెవ్వారి యాత్మల నివ్వటిల్లు
నా మహా విమలాత్ములగు వారలించుక
కలనైన గీనాలు గానబోదు
ప్రేతసుర రాక్షస పిశాచ భూతచయము
లైననగుగాక వారల యాత్మలందు
భక్తిగలవారి పుణ్యసంస్పర్శ చేత
యెట్టివాడైన ప్రభువయి యెసక మెసగు. 105

చ. తపమున జ్ఞానయోగమున ధ్యానమునన్ మరియున్ మఖాదులన్
జపమున బ్రహ్మచర్యమున సత్క్రతులన్ మఱిదేననైన సా
ధ్యపడని యా రమేశుడు దయాంబుధి కృష్ణుడు సాధ్యమౌ గదా!
యుపచయ భక్తికిందు కవవాందు ప్రమాణము గోపసుందరుల్. 106

ఉ. ఆయత పూర్వజన్మ సుకృతాతిశయంబున గాన భక్తిపై
వేయి భవంబు లందొకట ప్రీతి జనింపదు మానవాళికిన్
హేయ గుణాకరంబయిన యీ కలి భక్తి భవాబ్ధి తారణో
పాయము భక్తిగల్గ భగవంతుడె చేరువనుండు కృష్ణుడై. 107

కం. అపకృతి భక్తి కొనర్చెదు
కృపణుడు ముజ్జగములందు గీడొందుమమున్
జపలత భక్తిన్ దెగడిన
నెపమున దుర్వాసుదొందె నిఖిలాపదలన్. 108

ఉ. చాలవు సంత ముక్తిని నొసంగగ జ్ఞానము లైక చర్చలున్
జాలవు సర్వయోగములు జన్మములున్ జపముల్ వ్రతాదులున్
జాలవు వేదపాఠములు జాహ్నవిముఖ్య పవిత్రవాహినీ
జాలములెల్ల భక్తియ యొసంగగ జాలును ముక్తి నీ కటన్. 109

మ. అని దేవర్షివరుండు దెల్ప దనమాహాత్మ్యంబు నాలించి సొం
పనుపారన్ సకలాంగవృద్ధిగని యమ్మోనీంద్రుతో భక్తి యి
ట్లను ధన్యాత్ముడవీవు నీవిమల దివ్యప్రేమమీరీతి యొ
ప్పునె నాపై మునివర్య నేనిపుడు సమ్మోదంబు మై నుండెదన్. 110

వ. అని యవ్వేలుపుం దపసిని సన్నుతించి. 111

ఉ. సాధుకులావతంస ! మునిసత్తమ ! నీ యనుకంపజేసి నా
బాధ దొలంగె గాని యిటుబడ్డ యచేతనులైన వీరి సం
బోధనమాచరించి కృప బ్రోదియొనర్పగదే జగత్సమా
రాధనకేళిలోల ! అశరణ్య సముద్ధరణైకవత్సలా ! 112

చ. అని తనుభక్తివేడ విని యక్కటికం బెదగూర నారదుం
డనుపమ బంధుభావ మలరారగ వారివిడాపి కేలుద
మ్మిని మెయినల్లనన్ నిమిరి మేల్కొను; జ్ఞానవిరాగ మేలుకొ
మ్మని చెవి జేరెలుంగు నొలయం బిలువన్ బిలువంగ నత్తరిన్. 113

తే. సామ వేదాంత గీతాది సరసమధుర
గానములగాక మేల్కొలు గలుగనట్టి
వారు మేల్కాంచి యాయాసపడుచు నెట్లొ
కదగి యా నారదాహ్వాన గౌరవమున. 114

సీ. కనులు విప్పి యొకింత గాని కావగలేక
యొడలిపై స్మృతిదప్పి యున్న వారి
నతిశుష్క కాష్ఠోప మాంగకులై నేల
కొరిగి వికాకృతి నున్నవారి

నలిరేగు నాకటి నలకున మై దను
వైన గదల్చగ లేనివారి
నలము పేరలసత నావులించుచు దూలి
దూగాడు నిద్దుర దోగువారి

జ్ఞాన వైరాగ్యులను గాంచి జాలినొంది
యకట! నీ ముది నీ నిద్ర నందు చేమి?
అనుచు జింతించి సురమౌని యాత్మదలచె
బరము రాము పరాత్పరు భక్తవరదు. 115

వ. ఇట్లు తదీయోద్ధరణార్థం బత్యంత వ్యగ్ర మానసంబున నిశ్చలైక భక్తి భావనం బరబ్రహ్మంబును సంస్మరించి నంత మధుర గంభీరంబయిన యొక్క యశరీరవాణి యంబర మధ్యంబు వెలువడి యెల్లరు విన. 116

మ. కలిగం బోకు ఫలించు యత్నమొక సత్కర్మంబు గావించు వీ
రలకై దానిపచింత్రు సాధులది నిర్వర్తించు నట్లైన వే
దొలగున్ వీరికి నిద్రతో ముదిమి దోడ్తో బెంపగున్ భక్తి న
ర్మిలి నో నారద యన్న బల్కొకటి బర్వెన్ మింట బేర్వెల్గుచున్. 117

సీ. ఆ యాకసపు బల్కు లటగల యందఱ
నధిక మోదంబున నాలకించి
రదియేమొ యెరుగవా కలవిగాదని పల్కె
నపుడ్మనీశ్వరు డబ్బు రమ్ము నొంది
యే సాధనమున మే లెనయునో వీరికి
నేది కార్యముగా గ్రహించ నగునొ
సాధువు లెక్కడ సమకూడుదురొ యాయు
పాయము వారెట్లు బలుక గలరొ

ఇందు నాముఖ్య కర్తవ్య మేమి యనుచు
వారి నిరువుర నందుంచి నారదుండు
దాని సమకూర్చుకొను పూన్కి దనిలి తరలి
నిఖిల తీర్థాల వెంబడి వెదక జనియె. 118

వ. అట్లు నారదుండు తదీయ సముద్ధరణంబు వొందె నాకాశవాణి యాదే
శించిన నిగూఢ వచనంబున కర్థంబు దెలియ వేదతత్త్వసాధుసందర్శనంబునకై
వసుమతింగల పుణ్య నదీ నద వన పర్వత దుర్గక్షేత్ర తపోధనాశ్రమాదుల
మున్నగు పావన ప్రదేశంబుల గలయం ద్రిమ్మరుచు నయ్యైతావుల నగపడిన
తాపసులకు దనవచ్చిన కార్యం బెఱింగించుచు నెందును సంశయ నివృత్తి
గామికి పలుతెఱంగుల బలుతావుల కేగు చుండ నయ్యెచోటుల. 119

మ. అమరర్షీంద్రుడు వచ్చెనా విని మునిస్తోమంబు యోచించి యే
కరణిం జూప్మవి యించుకైన నుడువంగా బూనలేరయ్యె బె
క్కుడు మూకత్వము దాల్చియుండిరి మహా గూఢార్థమంచన్య లు
త్తరమున్ దెల్పిరి కొందరాడిరి యసాధ్యంబైన దంచప్పుడున్. 120

మ. అవధానంబు లభింపమిన్ మరవ గాహంబైన దంచొక్క మౌ
ని వచించెన్ శర తాపసుండధిక దుర్జ్ఞేయంబునన్ సాధు పుం
గవుడొక్కండు దురూహమంచనియె నింకన్ బెక్కుయోగీశ్వరుల్
దవులం గాంచి పలాయనైక పరతంత్ర ప్రాణులై రత్తఱిన్. 121

మ. అమరర్షీంద్రుడు వచ్చెనా విని స్వకీయస్వ స్వ యుక్తంబు స్వా
శ్రయముల్ మున్న దొరంగి చెట్టికొంకిరై త్రాసంబునం బారి ర
న్య మునీశుల్ సమయోచిత క్రియల నయ్యైరీతులన్ యుక్తియు
క్తముగా నాపద దాటనెంచిరి నిజత్రాణైక మంత్రంబులన్. 122

చ. అటువివి దారి తన్నెఱుగనైనను జాలక భ్రాంతచిత్తులై
యటువలె బారు మౌని నివహంబుల గాంచి తపస్వులార మీ
రెటు జనుచున్నవార లిటులేటికి నావుడు వారు నారదుం
డటులరుదెంచె నావినిన యంతన వీరము బారిపట్టుటన్. 123

వ. అంత నొక్క తపోధనుం డమ్మునీంద్రులంగని యో మహాత్ములారా!
అవధరించెదరే యని వారలకిట్లనియె. 124

సీ. కమనీయ సుస్వర ఘనపద క్రమజటా
వేద మంత్రంబుల వినికి వలన

మంత్ర మంత్రార్థ సంబంధములఁ దెలిపెడు
 నుపనిష దుక్తుల యునికి వలన
పాప్య సంప్రాపకో పాయముల్ వివరించు
 నవ్యగాథా కీర్తనముల వలన
నాస్తిక్య సంహార నాతి ధురంధర
 బ్రహ్మ సూత్ర ప్రచారముల వలన
నిత్య జాగ్రత్స్వ భావులై నెగడినట్టి
మఱిపి జ్ఞాన వి రాగు లెప్పుడును గాని
నిద్రయే దప్ప మెలకువ నేరకున్న
వారలట నిదియేమి దెప్పరమొ గాని. 125

కం అని మొకముని యొక మునికిన్
వినిపించగ నతడెఱింగి వేరొకనికి జె
ప్పిన నీ నా చెవులంబడి
వినబడె ముల్లోకములను విస్మయకరమై. 126

వ. అట్లు నారదప్రశ్న, క్రమ క్రమంబుగా త్రిభువన వ్యాప్తంబయ్యె నా సమ
యంబున నందందు పుణ్య నదీనద వన దేవాయతన దివ్య క్షేత్రాదికంబులం
గల తాపసోత్తము లొండొరులం గదిసి తమలో దామ - 127

మ సరసీజాసన! మానసోద్భవుడు విజ్ఞానైక ధామంబు శ్రీ
హరి దివ్యాంఘ్రి సరోజచింతనుడు నిత్యైక కాంత భక్తుండు నౌ
సురమౌనీభ్యు దెఱుంగడన్న యెడ నెచ్చోనైన మర్త్యాళికిన్
దరమౌనే గగనోక్త సూక్తి కగు నర్థంబున్ వివేచింపగన్. 128

వ. అని సమాశ్వాసంబు గావించు కొనుచుండిరి అంత నారదుండు తన
కార్యసిద్ధి గానమికి జింతించుచు, నా యా తీర్థంబులం గ్రుమ్మరుచు
విధివశంబునం జేసి.

మ. బదరీకానన సీమకేగి యట దత్ప్రాప్తి ప్రకారాంతరం
బెదియే సన్యము గానరామిని దపంబే జేతునం చూని నా

రదుడున్నంత పరస్సహస్ర తపన ప్రద్యోత మానాంగు, ల
భ్యుదయోదారులు సాధువుల్ సనకముఖ్యుల్ రాగనెన్ జెంగటన్. 130

వ. అట్లు విచ్చేయు సాధుసత్తముల కెదురేగి నారదుండు సమయ సముచిత ప్రణామాదికంబు లొనర్చి, స్వాగతంబడిగి, విహితార్చనాద్యుపచారంబులు, నిర్వర్తించి, యానంద బాష్ప పూరిత నయనుండును, పులకిత గాత్రుం డును ప్రేమ ప్రసన్న హృదయుండునునై, లోక సౌభాగ్య సంధాన పరత్వంబున, నక్కుమార తాపసుల నుద్దేశించి. 130

సీ. చిరపుణ్యవాసన జేకూరె నాకిందు
భవదీయ దర్శన భాగ్య మిపుడు
బుద్ధిమంతులు తపోధనులు బహుశ్రుతుల్
జ్ఞాన యోగానంద సాంద్ర మతులు
పంచ హాయన వయః పరిభాస మానులు
నాద్యులకుం గర మాద్యతములు
చిరకాల పరిపాటి జెందిన వారలు
మదిలేని మనసుల బోదలు వారు

సతత వైకుంఠ నిలయులు చక్రి నామ
విరత కీర్తనా భిరతులు హరి మనోజ్ఞ
భూరి లీలాసుధారస స్వైర పాన
పరవశానంద విహృతులై బరగువారు. 132

సీ. భువిగూలి రెవ్వాని భ్రూ భంగమున దొల్లి
వాసుదేవ ద్వార పాలవరులె
కల్మషంబు లడంగి కనిరి నిజస్థాన
మెవని కృపాదృష్టి యెనయు కతన
మాధవ సత్కథా మాత్రైక జీవన
మే ప్రొద్దు గావింతు రెవరు ప్రీతి
హరిరేవ శరణ మస్మాకమ్మనెడు పల్కు
విరత మెవ్వరి నోట విగుడు నట్టి

మీ యుదార సమాగమా మేయ ఫలము
పరమ సౌభాగ్య వశమున బడయ గల్గె
కృపణు, దయనీయు నను దీను దయగమండు
శ్రిత శుభాపాద నాసక్త చిత్తులారా। 133

వ అని ప్రార్థించి. 134

మ. స్థిరమౌసౌఖ్యము తుష్టి పుష్టి యును భక్తిజ్ఞాన వైరాగ్య లే
కరణిం గాంతురు సర్వ వర్ణములలో గాఢంబుగా వారి నే
సరణిన్ స్థాపన జేయవచ్చునొ। యనుష్ఠా నార్హసత్కర్మ యం
బరవాణిన్ వచియించినట్టి దెదియో వ్రాకుచ్చి రక్షింపరే 135

వ. అనిన సురవాచంయమి వినతి నంగీకరించి కుమార మునివతంసుడు 136

తే. ఓయి। సురమౌని వర్య! ధన్యుండనైతి
మింక జింతసేయకు మూను, మెవమదంబు
కలుగు వింతకు పూర్వమె సులభ సాధ్య
మై యెసంగెడు పావనోపాయ మొండు 137

మ. వ్రతచూడామణి। యోగిభాస్కర। విరక్త గ్రామణీ, యన్యదు
ర్మత నీహారపతంగ! భాగవత ధర్మస్థాపనాచార్య। పూ
జిత శ్రీకృష్ణ పదాబ్జ సేవక జన శ్రేణీ శిరోభూష! యో।
పతితోద్ధారక। నీ ప్రయత్నమది విశ్వప్రత్యూహమై గ్రాలెడిన్. 138

ఆ. ఓపి భక్తికిట్లు లుపకృతి గావించు
నీకు వింతగల్గ నేరదెందు
కృష్ణ భక్తతతికి కేవలంబుగ జెల్లు
వసుధ భక్తిసతము పాదు కొల్ప 139

ఉ. కాదనకింతపాటి యుపకారము భక్తికి నాచరించు నీ
కేది యసాధ్య మారయగ? నెందు విచిత్రములేదు భక్తి వి
త్యోదయ మందునట్లు లనువొంద ప్రతిష్ఠ నొనర్పగల్గు శ్రీ
యాదవవంశ వారిధి సుధాంశుని కృష్ణుని దాసకోటికిన్. 140

ఉ లోకమునన్ మహర్షు లతిలోక పథంబుల నేకవైఖరుల్
వాకొని యున్నవాని దలపంగ నవెల్ల క్రియాన సాధ్యముల్
నాకఫలప్రదంబు లయినట్టివెగాని వికుంఠ పత్తన
శ్రీకర రాజమార్గమది చేరవ యయ్యును గోప్యమై తగున్. 141

సీ స్వాధ్యాయ యజ్ఞంబు జప యజ్ఞమును దపో
యజ్ఞంబు లెల్లను నరపి చూడ
కర్మ సూచకములు ఘన భాగవతమునే
జ్ఞాన యజ్ఞంబుని జగతి నంద్రు
శుకముఖ పరిగీత సురుచిర శ్రీభాగ
వత కథా లాపంబు వలన మిగుల
భవ్య భక్తి జ్ఞాన వైరాగ్యముల కతి
బలము చేకురు కష్టములు దొలంగు

భక్తి కత్యంత సౌఖ్యంబు పరిఢ విల్లు
దృప్త మృగరాజ గర్జన వృకములట్లు
ప్రళయమును గాంచు కలిదోష పటలమెల్ల
భాగవత కథ నినద సంశ్రవణ మాత్ర. 142

ఉ. జ్ఞాన విరక్తులంబెరపి జానయి ప్రేమ రసార్ద్రియౌచు బెం
పూను సమగ్రభక్తి భువినొక్కొక గేహమునన్ జనంబు నం
బూని ప్రభూతమోద మెద బొంపిరి వోవగ క్రీడసల్పు నో
మౌనికులేంద్ర! భాగవత మంగళ మంజుల ఘోషణ శ్రుతిన్. 143

సీ. వేద వేదాంత గీతాది గాన విశేష
ములగాక మెలకువ గలుగునట్టి
భక్తియు జ్ఞాన విరక్తు లిమ్మువ్వురు
వితర రీతుల నెన్ని యేనిగాని
జేపిన బోధము జెంద నేరనివారు
భాగవ తాలాప వశత నెటుల
మెలకువ గాంచగా గలరాగ మార్థము
పద్య పద్యమ్మున పద పదమున

నొదవు నెట్లను సంశయ మడుగ దెలిపి
యాలపింపక నన్ బ్రోవు డనఘులార !
ఓ యమోఘ దర్శనులైన యోగులార !
ప్రకటిత జగద్ధిత కుశ లాకాంక్షులార ! 144

వ. అనిన విని కుమార సనకాదులు నారదున కిట్లనిరి. 145

సీ. చెఱకులో చక్కెర చేజిక్కని విధాన
పాలలో నెయ్యి చేబడని పగిది
పలుచోట్ల పలు రూపముల భిన్నమగ నున్న
యాగమోపనిషద ర్థామృతంబు
నెరసువో వడబోయ నెగడిన కూడలి
యత్యుత్తమమ్ము మహా ఫలంబు
దేవతా జనరసో ద్దీపన కారణ
మవితర సులభ ఫలాంచితమ్ము

ప్రౌఢి భక్తి సుజ్ఞాన విరక్తుల విలి
పాదుకొల్పెడి తలపున బయలొసర్ప
బరగి కరము భాసిల్లు శ్రీ భాగవతము
నాగమార్థము సులకేమి యబ్బురంబు. 146

తే. ఆగమోప నిషత్ప్రణేతు డైనవాడు
గీత నొనరించి మించిన కీర్తిశాలి
బాదరాయణు డజ్ఞాన వార్ధి మునిగి
పూర్ణ పరితాప తప్తుడై ప్రొక్కువేళ. 147

వ. అనుపమ తత్త్వజ్ఞాన సుధానిధివగు నీవతనిం గదిసి సహజకారుణ్యంబున దొల్లి భవద్విరచిత భాగవతార్థ పరిబృంహితంబగు చతుశ్లోకి నుపదేశించుట గాదె కృష్ణ ద్వైపాయనుండు నిర్గతాధియై ప్రశాంత చిత్తుండై శ్రీ మహా భాగవతంబు సమస్త భాగవతోప జీవనార్థంబు గావించె నట్టి యతర్క బ్రహ్మజ్ఞాన సంపన్నుండవగు నీ కీమోహావంసర్గంబేమి ? ఎందులకు బ్రశ్నించెదవు. భవత్ప్రకాశిత శ్రీభాగవతార్థ శ్రవణ ప్రభావంబున మంగళ

కలిదోష సంక్రాంత శోకదుఃఖాది నానాపీడపరిహారంబై విరవధిక విత్యా
నంద సౌఖ్యంబు సమకూరెడినని సనకాదులెరింగించిన ప్రణయ ప్రకర్షణం
బున సురముని సత్తముండు. 148

చ. ఎవరి యమోఘదర్శన మనేక భవార్తులడంచి మేలు మా
నవులకు విచ్చునో? యెవర నారతశేషము భావిగీత భా
గవతకథా సుధారస సకౌతుకచిత్తులో యట్టివారినే
నవిరళ భక్తి ప్రేమము బయల్పడజేయగ వాశ్రయించెదన్. 149

ఉ. నైక జనుస్సహస్ర సముదంచిత భాగ్య మహా ఫలోదయో
త్సేకత సత్సమాగమము జేకుఱునప్పుడు పూరుషుండు బో
ధాకరహేతు మోహ మద దంభ ఘనాంధ తమంబడంచి, య
స్తోకవివేకమున్ బొడము తోడన పెంపొనరించుకోదగున్. 150

వ. అని దేవసంయమి కుమారసనకాదుల ప్రశంసించెనని సూతుండు శౌన
కాదుల కెఱింగించుటయు, 151

చ శివ కమలాసనాద్యమర సిద్ధమునిస్తుతిపాత్ర లోకబాం
ధవకుల దుగ్ధసాగర! సుధాకర తీర్థపదారవింద! వై
శ్రవణ మదావశేంద్ర మృగరాజ! ఖరాంతక విర్జితేంద్ర! వై
భవనతపారిజాత! రఘువల్లభ! దాశరధీ! దయానిధీ! 152

కం. నీరేజ పత్రలోచన
పారామల సద్గుణ ప్రసవసౌరభ సం
పూరిత సకలాజాండా
ధారాధర నీలధామ! దశరథరామా! 153

మాలిని: సవన కుశలకారీ! సాధు లోకోపకారీ!
భువన భరణదక్షా! భూసుతేచ్ఛా ప్రతీకా!
దివిజ నికరసేవ్యా! ధీరవిత్యాను భావ్యా
శ్రవణ సుఖదనామా! చారు సాకేతధామా! 154

గద్య :- ఇది శ్రీరామచంద్ర కరుణాపరిలబ్ధ కవితా
విభ్రాజమాన భోజనపల్లికులపవిత్ర కౌండిన్యస
గోత్ర కృష్ణార్యతనూభవ వేంకటార్య విరచితం
బయిన శ్రీ భాగవత మాహాత్మ్యంబునందు 155

ప్రథమాశ్వాసము సంపూర్ణము

శ్రీ మద్భాగవత మాహాత్మ్యము

ద్వితీయాశ్వాసము

క. నవనావన భవపావన
శివపటు కోదండదళన! సీతారమణా!
భువనైక సుజన జీవన
ప్రవిమల సుగుణైక ధామ రాఘవరామా. 1

వ. దేవా! ఏకాగ్ర చిత్తంబున నవధరించెదవుగాత! సకల పురాణాఖ్యాన విఖ్యాతుండైన సూతుండఖిల హరికథా శ్రవణ పరిణతాంతః కరణుండగు శౌనకున కిట్లని తెలుపందొడండె

అట్లు దేవముఖశేఖరుం డత్తపోధన పురందరుల బ్రస్తుతించి పదంపడి యవలోకించి. 2

మ. సదసద్జ్ఞాన విరక్తి భక్తుల బ్రతిష్ఠంజేయు యత్నంబునన్
హృదయా మోదకరార్థ గౌరవ వచో హృద్యంబు నానాకథా
స్పదమౌ శ్రీ శుకశాస్త్ర మెంచను ప్రశస్త జ్ఞాన యజ్ఞంబు బెం
పొదవన్ జేయుటకర్హమైన పదమేదో దాని భాషింపరే. 3

వ. అని ప్రార్థించిన 4

సీ. మధురార్థ శుకశాస్త్ర మహితాను భావంబు
గురు రహస్యార్థముల్ గుదురు పడగ
వేద వేదాంగాది విదులైన సాధువుల్
విశదంబు కథన గావింప వలయు

శ్రీ శుకవ్యాహృత శ్రీ భాగవతకథా
శ్రవణ కొన్ని దినాలు సలుప వలయు
నియతిమై గావించు నియమంబు లెల్లను
విరచించ వలయును విధము దెలిపి

ప్రేమ గ్రహమున నవి వివరింపు డవ్వి
యనుచు ప్రార్థించ నాతని నాదరించి
సనకముఖ తపోధన చంద్రు లిట్టు
లనిరి యుచిత మృదూక్తుల నతనితోడ. 5

కం. స్నాతక జనపాతక సం
ఘాత ప్రక్షాళన చరణ గంగాతటినీ
శీతల వాతార్భక పరి
పూత ముఖ ద్వార వికట భూభాగమునన్. 6

సీ. శిష్య ప్రశిష్య సంశ్రితజన సేవిత
వరతపోధన పరివారితంబు
సాధ్య విద్యాధర చారణ గంధర్వ
దేవ సిద్ధ కదంబ సేవితంబు
దివ్య మేకాంత ప్రదేశస్థ మనుపమ
మామోద కరము సుఖాలయంబు
చామీకరసరోజ చంచరీక మరాళ
రుచిరాంబుపూర్ణ సరోవరంబు
పుష్పఫలలతా తరువన భూషితంబు
కోమల పులిన హృదయాభి రామతలము
అపగత విరోధిజంతు సమాకులంబు
దనరు నానందనామక తటవనంబు. 7

వ అచట. 8

చ. సలుపుము జ్ఞానయజ్ఞముల సర్వము నీకు సుసాధ్యమౌను కే
వల రసరూపమై వెలయు భాగవతార్థము పొగునందు వృ

ద్ధుల దనతోడ నిర్వరను దోకొనివచ్చును భక్తి మాధవో
జ్జ్వల కథలొప్పు తావులకు వత్తురు భక్తి ముఖాదు లబ్బుచున్. 9

తే. హరికథాశబ్ద మిసుమంత నాలకింప
వారు మష్వరు నవవయః పాటవంబు
మేన జేకూరి పొలుతు రమేయ కాంతి
ఝరము సర్వాంగముల బర్వ సత్వరమ్ము 10

తే. ఈ విధంబున దెల్పి సమిద్ధతేజు
లా కుమారులు సనకాదు లతవి గూడి
తత్కథా రసపాన తత్పరత వెలయ
తరలి గంగాతటంబును దరియ జనిరి 11

తే. భూర్భువర్లోక సురలోక ముఖ్యలోక
వాసులగు వైష్ణవోత్తముల్ వచ్చిరటకు
భాగవత కథా పీయూష పానమునకు
మూగి రసలంపటాత్ములై మొట్టమొదట 12

తే ఆధిక గౌరవమునజేపి యరుగలేవి
దేవ గంధర్వ కిన్నరాదిక వగాళి
భృగువు వెరవార బోధగావించి పనుప
వరిది తత్కథా రస శ్రవణాను రక్తి. 13

సీ. గౌతమ భృగుకణ్వ కశ్యప జమదగ్ని
గాధేయ గర్గశాకల వశిష్ఠ
జైమిని మాండవ్య జాబాల వరతంతు
దేవల కోహల దేవరాత
కౌత్స మార్కండేయ గాలవ శాండిల్య
పైల భరద్వాజ పరశురామ
మైత్రేయ రోమశ మౌద్గల్య పిప్పల
చ్యవనాత్రి వశ్వార యాజ్ఞ వల్క్య

పర్వత పరాశరాసిత వ్యాస సుబల
ఘటభవ ... చ్ఛాయా శుకాదులైన
యోగివర్యులు శిష్యాది యుక్తు లగుచు
వచ్చిరి కథాసుధా నిషేవణ మనీష 14

వ. మరియును, 15

సీ. చతురాగమోప నిషన్మంత్ర తంత్ర ష
ట్శాస్త్ర స్మృతి పురాణ సంచయములు
గంగా సరస్వతీ గౌతమీ ముఖనదీ
పుష్కరాది సరస్సమూహ ములను
వారణాసీ గయా బదరీ కురుక్షేత్ర
సేతు ముఖాఖిల క్షేత్ర ములను
ప్రాఙ్మఖాశాష్టక ప్రాతరాదిక కాల
మందరాద్య చల సమాజ ముఖను
దండకాది కారణ్య కదంబ కములు
దివ్య సుందరా కృతులూని తేజ మెసగ
భాగవత కథామృత రసాస్వాద నిరతి
విబుధ గంగాతటము జేర వేడ్కజనిరి. 16

కం. సుర విద్యాధర కిన్నర
గరుడోరగ సిద్ధ సాధ్య గంధర్వులు వ
చ్చిరి గంగాతటి జేరగ
హరిచరితామృత నిషేవణాసక్తి మెయిన్. 17

మ. శ్రవణాసక్తిని యేగుదెంచిన యమర్త్యశ్రేణి మున్నైన భా
గవత గ్రామీణులన్ యథావిధి బహూకారాసన న్యాసనా
ర్ఘ్య విశేషంబుల బూజనల్పె గుశలప్రశ్నా మపూర్వంబుగా
దివిజర్షీంద్రుడు దీక్షితుండగుచు నాతిథ్య క్రియాలోలుడై. 18

సీ. పరమ హంసక పరివ్రాజకా చార్యులై
వైష్ణవాద్యులు బ్రహ్మవాదు లైన
సనకాదులన మించి స్వ స్వోచితాసన
సముప విష్టులయిరి సభకు లందు
నగ్రభాగంబున నధివసించిరి హరి
స్మరణ పరాయణుల్ సనక ముఖులు
వారి కభిముఖులై నారదు డొకయోర
నొకట దపోధను లొకట సురలు
నొకట వేదోపనిషదాదు లొకట నదులు
నొకట వనములు క్షేత్రంబు లొకట నొకట
సత్కథా కర్ణనాగత సకలజనులు
గా నిటువసించిరా సభాంగణమునందు. 19

వ. ఆ శుభసమయంబునందు. 20

చ. జయరవముల్ నమస్కృతులు శంఖరవంబులు మిన్నుముట్టె పై
వయిచిరి సూన లాజ పటవాస కులాక్షతలన్ సురాంగనల్
ప్రియమున వారిమీద గురిపించిరి కల్పక పుష్పవర్షముల్
బయల విమానరాజముల పై జరియించుచు దేవనాయకుల్. 21

ఉ. యోగివరేణ్యు లాదిముని లుత్తములౌ సనకాదులట్లు శ్రీ
భాగవత ప్రభావ మనవద్య సమాహిత నిశ్చలైక చే
తోగరిమన్ వచించిరి మృదుస్ఫుట నవ్యతరోక్తులన్ మహా
భాగుడు సర్వభూతహిత భావయుతుండగు దేవమౌనికిన్. 22

ఉ. ఏయది విన్న మాత్రముననే యపవర్గము చేతిలోనిదౌ
నేయది యాలకింప జగదీశుడు వాసముజేయు నాత్మలో
నా యతిలోక భద్రకరమై రసపూరితమై యనన్య సా
ఖ్యాయతనంబు నాగ నలరారెడు భాగవతాఖ్య సంహితన్. 23

వ. సవిస్తరంబుగా వక్కాణింతుము యయ్యా! సురపారి కాంక్షి వర్యా!
దత్తావధానుండవగు మయ్యాసి యష్టాదశ గ్రంథ పరిమితంబై ద్వాదశ

స్కంధ సంహితాత్మకంబై పరీక్షిచ్ఛుక సంవాద రూపంబై తేజరిల్లు,
శ్రీ మన్మహాభాగవత పురాణ రాజంబఖిల లోకానుపద సంసేవ్యంబును,
సముపాస్యంబును, సంభావ్యంబును, శ్రోతవ్యంబునునై యలరారు. 24

మ. అనఘంబై బుధసేవ్యమైన శుక శాస్త్రాంచత్కథా లాపముల్
జనులెందాక వినండో! యంతవరకున్ సంసార చక్రంబునం
దనిశంబెంతయు సంభ్రమించుచు దురాశాకీర్ణ విక్లాంత చే
తనులై వందురుచుండు నాపదలచేతన్ దుస్తరాజ్ఞానతన్. 25

చ. తడబడజేసి బుద్ధి పెడదారులు బట్టగఁ జేసినట్టి మీ
వెడగు పురాణశాస్త్రములు వేదములేమి ప్రయోజనంబు లౌ
గడుకొని మోక్షలక్ష్మి నిదె గైకొను మిచ్చెదనంచు బూని న
ల్గడ నెలుగెత్తి చాటుచు జెలంగెడు భాగవతంబు గల్గగన్. 26

తే. వాజిమేధ సహస్రంబు వాజపేయి
శతము శుకశాస్త్ర షోడశాంశంబు బోల
వెప్పుడును భాగవత కథ లెసగునట్టి
గృహమఖిల తీర్థస్వరూపమై యెసక మెసగు. 27

మ. అరవిందోదర దివ్యనామ గుణలీలాంచత్కథో దాత్తమై
పరమ శ్రీకరమైన భాగవతమున్ భక్తిన్ సమస్తంబుగా
నరులెందాక వినంగనేరరో! యఘవ్రాతంబులెల్లన్ నిరం
తరమున్ వారల బాయవంతకు దపోధన్యా! మునిగ్రామణీ! 28

సీ. పుష్కర గంగాది పుణ్యతీర్థస్నాన
ఫలములు సమతను బడయలేవు
కాశీ ప్రయాగాదిక క్షేత్రదర్శన
ఫలములు సామ్యంబు బడయలేవు
హయమేధ రాజసూయాధ్వరాదిక మహా
ఫలములు తుల్యత బడయలేవు
జప తపోదాన దీక్షాముఖ్య సముపాత్త
ఫలములు సాటిని బడయలేవు

ప్రాజ్య వేదేతిహాస పురాణకథన
ఫలము లెన్నైన నిసుమంత బడయలేవు
హృద్య భాగవతకథా సమిద్ధ ఫలము
నందు నొక శతాంశముతోడ నైన నరుడు. 29

తే. పరమ పదవాంఛ నెమ్మది బరగువార
లొనర భాగవతశ్లోక మొక్కటైన
నర్ధమైనను దగ బాదమైనగాని
భక్తి నిరతంబు పఠియింప వలయుఁజుమ్ము. 30

సీ. ప్రణవాక్షరమునకు భాగవతమునకు
వేదాంతమునకును వేదమునకు
ద్వాదశాత్మునకును, ద్వాదశాక్షరికిని
ద్వాదశికిన్ హరి, వాసరముకు
పురుషోత్తమునకును సురభికి దులసికి
అగ్నిదేవునకు ప్రయాగమునకు
నవపీసురునకు గాయత్రికిని వసంత
మునకు బురుషసూక్తమునకు వత్స
రాత్మకమగు కాలమ్మున కాత్మలందు
ప్రాజ్ఞు లెంతేని భేదభావంబులేక
వాసుదేవుని దివ్యరూపములుగాన
ప్రీతిచేతను భక్తి భావించుచుంద్రు. 31

మ. అనిశమెవండు భాగవత మర్థముతోడ బఠించు నా మహా
త్మునకు జనుస్సహస్రకృత దోషచయంబులు నాశమొంది పెం
పొనయగ రాజసూయమఖమున్ హయమేధ మఖంబుదారతన్
బొనరుచు పూర్వపుణ్యములు బొంది సుఖించును నిక్కవంబుగన్. 32

సీ. మహిమాంచితంబయి మంగళప్రదమయి
పొలుపొందు తులసికా పోషణంబు

సకలపాపహరంబయి యత్యంత శుభదమై
చెలగెడు ధేను సంసేవనంబు
ప్రకటాగమాంచల ప్రతిపాద్య మానమౌ
భాగవత పురాణ పఠన నిరతి
సముపాస్యమానమై స్వస్వాను రూపమై
చెలువారు శ్రీహరి చింతనంబు
సరయ నొండొంటితో సాటియని వచింతు
సకల ధర్మానుశాసన సభలయందు
నిఖిల తాత్వికవిదులయి నెగడుమునులు
సకల లోకోపకారంబు సలుపుకొరకు. 33

కం. జీవోత్క్రమణము వేళన్
బావన శుకశాస్త్ర పుణ్య హార్ద్య స్ఫురణన్
గావించువాని కొసగున్
గోవిందుడు పరమపదము కూర్మిదలిర్పన్. 34

తే. స్వర్ణ సింహాన్వితముగ శ్రీభాగవతము
పాత్రుడగు భాగవతునకు భక్తి నొసగు
పరమధన్యుడు సాయుజ్య పదవిబొంది
కేవలా నందమునుజెందు కృష్ణతోడ. 35

సీ. జననమాదిగనొక క్షణకాల మేనియు
బూనిక నేకచిత్తమున దనరి
యే భాగ్యహీనుండు శ్రీభాగవతకథా
మృతమానడో ! ఆ నికృష్టతముడు
చండాలు విధము రాసభము విధంబున
వ్యర్థము వానిజీవనము వాని
పశునముండని మహి భారరూపుండని
సంతతామంగళ చరణుడనియు

జనని జన్మము దుఃఖ భాజనమెనర్చు
పాపకర్ముడు నీ వాని బ్రతుకదేల?
తలప జీవచ్ఛవంబని పలుకుచుందు
రంబురుహ సంభవేంద్రాదులైన మునులు. 36

తే. కోటిజన్మ సమార్జితాకుంఠ సుకృత
పరిణతింగాక శ్రీభాగవత పురాణ
మంజులకథా సుధాస్వాద మహిత సుఖము
నెనయు భాగ్యంబు మరి లభియింపగలదే. 37

చ. ఋకమును బ్రహ్మచర్యము సమిద్ధ కులోచితవృత్తమొప్ప నూ
ర్జితమతి నిత్యమున్ గడగి శ్రీకర గోపకుమార సత్కథా
ద్భుత శుకగీత భాగవతమున్ ముదమూరగ నాలకింపనా
యతతపోధురీణ! కమలాసనమానసపుత్ర నారదా! 38

తే. దివసనియమంబు పనిలేదు దీర్ఘభక్తి
నిశ్చలైక మనస్కుడై నియతితోడ
పూజ్య భాగవతమును సంపూర్ణముగను
సర్వకాల మాకర్ణింప జనుసుమ్మి. 39

మ. మనమునంగెల్చి విధిప్రకారమగు నేమంబొప్ప దీక్షనుపా
లనమున్ జేయ నశక్యమైతగుకలిన్ లక్షించి శ్రీవ్యాసనం
దనుడౌ శ్రీ శుకదేవుడేర్పరచె నాస్థన్ లోకకల్యాణ భా
జనమైనట్టి విధానమొండు మును శ్రీ సప్తాహమున్ సత్కృతిన్. 40

మ నిరతన్ శ్రావణ మాఘమాసముల నిర్వాణాను సంధాన బం
ధుర మాహాత్మ్య విశుద్ధ భాగవత...న్ దోరంబు సద్భక్తిమై
గరమాలించిన యట్టి సత్ఫలము సాకల్యంబు నానాశుభో
త్కర సప్తాహ కథానక శ్రవణ మాత్రం జేకురున్ నారదా! 41

ఉ. మోహమదాదులేచి పలు శోకలు బోవు మనంబు నర్థపుం
దాహము రోగపుంజములు దార్కొని యాయువు నా హరింప ను

త్సాహముడిందుచున్న కలిజాతుల మేలు మదిందలంచి స
ప్తాహ సమగ్ర సంశ్రవణ మారసిచేసె శుకుండు సత్కృపన్. 42

తే. తలప యోగ సమాధులు జపములెన్ని
నలిపిననుగాని యెంతేని గలుగనట్టి
సత్ఫలంబు సప్తాహ సంశ్రవణ వశత
నబ్బు దానికదియ నిరాయాసముగను. 43

సీ. పావన క్షేత్ర సంసేవనంబునకంటె
నఖిల తీర్థావగాహనముకంటె
శృతి పాఠములకంటె వ్రతరాజముల కంటె
సత్పురాణేతి హాసముల కంటె
రాజసూయము కంటె వాజపేయము కంటె
జపముకంటెను మహా తపముకంటె
దానంబు కంటెను ధ్యానయోగము కంటె
యమ నియమాది యోగముల కంటె

నధికతరమైన సప్తాహ మలరుమిగుల
నదిర! సప్తాహ మహిమమేమనగవచ్చు
పతిత కృపణాది ముక్తి సంపాదకంబు;
సకల సముపాస్య పరమార్థ సాధకంబు. 44

ఉ జ్ఞాన జపాది ధర్మములు గాదని యోగవిదాదిసూచకం
బౌ, నిరవద్య భాగవత మారయ కేవలముక్తిదాయకం
బౌనను వింతపల్కు లిపుడాడితి రేగతిగల్గె దాదృశా
నూన మహత్వగౌరవ మనోజ్ఞత దానికి సూత దెల్పవే. 45

వ ఆని వేడిన శౌనకునకు సూతుండిట్లని యడిగె. 46

సీ. వసుమతీ తలమును వదలి దామోదరు
దేనాడు వైకుంఠ మేగదలచె
ఆనాడె యావార్త నాలించి యుద్ధవు
డచ్యుత విశ్లేష మాత్మదలచి

కాతరుడై కృష్ణు గడిసి విధేయత
నిటలాంచి తాంజలి పుటము వెలయ
భయద దుస్సహ ఘోర భావికాల జనిష్య
మాణాపదుద్విగ్న మానసమున
ప్రేమ భయభక్తి వినయ వివేక యుక్తు
డగుచు నభివాదనమొనర్చి యంతికమున
ప్రార్థన న్యాయ సాంత్వనాద్యఖిల గతుల
వెలయ విన్నపమిట్లు గావించె నతడు. 47

ఉ. నీవు ధరందొరంగి నిజ నిత్యవిభూతిపదంబు జేరగా
బోవగ, మోదమాత్మ దగబొందెదుగాని యిటన్ సమస్తమున్
నీవని నమ్మియున్నమము నెట్టన నెవ్వగపాలద్రోచి నీ
వేవిధి బోవనెంచితివొ ! ఈశ ! యచింత్యములౌ భవద్విధుల్. 48

చ. అదె యరుదెంచు నీవరుగునంతన లోకభయంకరాతి దు
ర్మదకలి, దుర్విపాక ఖలమండల మెండుకొనంగలాడు, దు
ర్హృదయుల సంగతిన్ సుజను,లెల్ల దురాగ్రహచిత్తులై మహిన్
గొదగొన జాతురీపగిది ఘూర్ణిలుసుమ్మి జగంబులన్నియున్. 49

తే. కలిని నానాట బెంపును గాంచు పాప
భరము మోవంగ జాలక పల్లటిల్లు
దీనయగు గోరూప భూదేవి యన్య
నింకమీద నెవ్వని యాశ్రయించు నాకొ. 50

తే. కడగి సమదృష్టితోన రక్షాపరత్వ
మరిప నీకంటె నితరుల కలవిగాదు
గాన సుజనులయెడ నీవు కనికరించి
భక్తవత్సల వదలిపోవలదు మమ్ము. 51

చ. శ్రితజన రక్షణార్థమయి చిన్మయనిర్గుణమూర్తి నుండు నీ
వతుల విభూతి రాజిలగ నాకృతినొంది మెలంగినట్టి య

చ్యుత ! వసుదేవనందన ! భవోదధితారక దివ్యనామ ! మా
స్థితిగతులెంచి మామనవి జేకొనవే కృపనైకవత్సలా ! 52

శా. రాజీవేక్షణ ! నీకు భక్తజన సంరక్షాపరత్వంబదే
యోజం దప్పదు గాన నీదగు ప్రయాణోద్యోగమున్ మాని ని
ర్వ్యాజానూన దయాసుధారస పరీవాహంబు పూరించి యు
ద్వేజత్కాలకఠోర తీవ్ర దురితక్ష్వేడాగ్ని జల్లార్పవే. 53

ఉ. దానశరణ్య ! నీ విరహ దారుణవహ్నికి మ్రగ్గకిమ్మహిన్
వాసమొనర్చి నిల్తురటె భక్తులు కష్టసమేత నిర్గుణో
పాసనదుష్కరంబు దురవాపముగాన మదిన్ విచారమున్
జేసిన తావనార్థమయి జేయుముపాయమనుగ్రహంబునన్. 54

కం. అను సద్ధవు పలుకులువిని
వనజోదరుడా ప్రబాస వరతీర్థమునన్
మనమున మిగుల విచారం
బొనరించి యుపాయమరయ నుద్యోగించెన్. 55

కం. భక్తావలంబ మునకున్
యుక్తోపాయంబు విటుల నొనరుతునని సం
సక్తముగావించెను హరి
ప్రాక్తన నిజతేజమెల్ల భాగవతమునన్. 56

మ. హరి యంతర్ధివహించి భాగవత దుగ్ధాంబోధిలోనన్ పిరం
తర సంపూర్ణ విశిష్ట మంజుల రసోదాత్తోల్లసద్రూప, వి
స్ఫురణంబొప్ప ప్రవిష్టుడౌట ననిదంపూర్వైక సంద్రుశ్యమై
మురజిన్వాఙ్మయమూర్తి భాగవతిమై బొల్చెన్ జగద్గేయమై. 57

తే. బహుళ దారిద్ర్య దుఃఖ దౌర్భాగ్య ముఖ్య
వృజన విర్మూలనంబు, గావించు కొఱకు
కామముఖ వైరి షట్క విష్కాసమునకు
నరయ గలిలోన ధర్మమియ్యదియె సుమ్మ. 58

వ. కావున పురుషులెంతటి విజ్ఞానసంపన్నులే యగుదురుగాక! తాదృశంబైన దైవమాయ దరించ నేరరని కాదె? శుకుండు సప్తాహంబును కేవల ధర్మంబుగా కలియుగంబున వియమించెనని, సూతముని పురందరుండు, శౌనకాదితాపస పుంగవులకు జెప్పి మరల విట్లనియె. 59

తే. కడగి సనకాదులిట్లు ప్రకాశపరచు
చున్న సప్తాహ సంశ్రవణానుధర్మ
మా సదస్యుల కవగాహమయ్యె, కాని
యట్టితఱి దోచె నట నొకయద్భుతంబు. 60

వ. అది యెట్లంటేని వివరించెద సవహితుండవై వినుము. 61

చ. తరుణ వయస్కులై తగు సుతద్వయితో నొడసూపె భక్తి మం
దరధర! నందగోపసుత! తామరసాక్ష! ముకుంద! శౌరి! శ్రీ
హరి! యను కృష్ణనామములు పారెకు పారెక నేకమైన వై
ఖరుల నుతించుచున్ బ్రణయ గౌరవమొప్ప సభాంతరంబునన్. 62

ఉ. భాగవతార్థభూష! నిరుపాధిక మంగళవేష! సంతత
త్యాగమనీష! యౌచనలరారెడు భక్తిని గాంచి రమ్మహా
భాగ తపస్విలోక పరివారితమీసభ యెట్టులెప్పుడిం
దేగతిజేరె భక్తియని యెంతయు సభ్యులు సంశయాత్ములై. 63

చ. అనుపమ మాధురీయుతకథా ప్రతిపాదితమయ్యె భక్తి సీ
తనయులతోడ విందిపుడుదార హరిశ్రవణత ప్రసన్నయై
యని ఘనులాకుమారసనకాదులు సభ్యులతో వచింపగా
విని, వినయావనమ్రమయయి వేడె సనందన భక్తివారలన్ 64

ఉ ఓ సనకాదులార! పెనుపొందిన మీ యనుకంపజేసి, వి
ర్వాపితమయ్యె దుష్కలియు ప్రాజ్య ముకుందకథా రసంబునన్
శ్రీచెలువార వేడుకలచే నలువొందితి నెందునుండు నా
వాసము నాసతిండు విరుపాధికమైనదొకండు నాకికన్. 65

చ. అని తమువేడు భక్తిగని యా సనకాదులు నీవు ప్రేమ భా
సినివయి విష్ణురూపమున జెన్నుదలర్చి భవోగ్రరోగభం
జనమొనరించుచున్ బరమసాధులు వైష్ణవులైనవారి పా
వన హృదయంబులందెపుడు వాసమొనర్చు మహాప్తకామవై 66

ఉ. ఈ కలిదోషజాలము లవెంత సమర్థములైననైన నా
లోకన జేయనైన బయిలోడునుగాన వసింపుమందె, వి
ర్భీకత నంచు వారు వివరించిన యంతన భక్తి కౌతుకో
త్సేకత డెంకిజేసె హరిసేవకమానస మందిరంబులన్. 67

మ. ధన పాండిత్య కులీనతాదులు కొలంతం జెందినన్ జెందె, నె
వ్వనిచిత్తంబు ముకుందు భక్తికిరవో? వాడన్నిటన్ ధన్యుడౌ
టను దన్మానసమందుజేయును వికుంఠస్థానమున్ వీడి పా
వనభక్తి ప్రణయైకలోలుడయి శ్రీవాసుండు సంవాసమున్. 68

మ. పరమోత్కృష్టతమంబు పాపహరమై బ్రహ్మాత్మకంబౌ శుభా
కరమీ భాగవతంబు విట్టిదని యింకన్ జెప్పగానేల నో
సురమౌనీ! తదుపాసనా వశమునన్ శ్రోతల్ ప్రవక్తల్ దగన్
హరిసాయుజ్యము గాంచుచో నితర ధర్మావశ్య మింకేటికిన్. 69

ఉ. వైష్ణవలోక చిత్త నిరవద్య తరాప్రతిమానభక్తి వ
ర్ధిష్ణు భవిష్ణు భక్తి నటు ప్రేమమయింగని శ్రీవికుంఠ వ
ర్తిష్ణుతమాని, కృష్ణుడొనరించె ప్రియంబున గాపురంబు రో
చిష్ణు జయిష్ణు భక్తజన చిత్తములందతి కౌతుకంబునన్. 70

సీ. భక్తవత్సలుడు శ్రీవత్సాంకు డుల్లస
న్మణి కర్ణకుండల మండితుండు
వనమాలి లలిత త్రిభంగి విలాసు డ
గణ్య మనోజ లావణ్య యుతుడు
సజలపయోధర శ్యామలాంగుడు పీత
వాసుడు చందన వాసితుండు

కౌస్తుభోపేతుడు కాంచీముఖానేక
దివ్యాభరణ సముద్దీపితుండు
మావితానంద చిన్మూర్తి మధురవేణు
హృద్య గానాభిరతుడు శ్రీకృష్ణుడట్లు
భక్తి నిత్యానుషక్తుడై భక్తజనుల
చిత్తములయందు వాసంబు జేయదొడగె. 71

చ. భవపరిహారి హృద్యరస భాసురి భాగవతామహాకథా
శ్రవణ కుతూహలం బెసఁగ సందడిసేయ వికుంఠ వాసు లు
ద్ధవముఖులైన వైష్ణవులు ధన్యులు సత్వరమేగుదెంచి యు
త్సవమున గూఢరూపములు దాలిచియుండి రనన్యచిత్తులై. 72

వ. అదిదం పూర్వ ప్రవర్తమానంబై యతిలోక దివ్యమహోత్సవ పరంపరా సంభావితంబై యసాధారణ మహిమాభిరామంబై యనన్య సిద్ధ లౌకిక సుఖానందపరంబై, యలరారుచు, సప్తాహసత్ర ప్రవర్తితంబై యొప్పెడునట్టి. 73

సీ. సప్తాహ మహామట్లు సర్వతోముఖముగ
సంపూర్ణతనుగాంచు సమయమందు
జయ జయారవములు బయలనిండె కరంబు
విరిసె నలౌకికోద్వేల రసము
సారెసారెకు మ్రోసె శంఖారవంబులు
కురిసె సచూర్ణమై విరులవాన
తనుగేహవిస్మృతి గనిరి సదస్యులు
కేవల పార లౌకిక సుఖంబు

నీ స్థిరచరాత్మక మయిన సృష్టికిట్టు
లొక్కటన తన్మయావస్థ యొదవ గాంచి
విస్మయంబంది సురమౌని వేడెనిట్లు
సనక ముఖ తపోధన సత్తములను. 74

సీ. సర్వాతిశాయి యీ సప్తాహ మహిమ మ
లౌకిక మధిక ఫల ప్రదంబు
విరతిశయోజ్జ్వల నిర్వాణదాయక
మఖిలైన సంసేవ్య మగుటజేసి
యానందనామ విఖ్యాత తపంబెంత
ధన్యతమంబుగాదా తలంప
విటజరించెడు ఖగ మృగ పన్నగాదులు
శఠ మూఢ కితవాద్య సాధు తతులు

సపహతాఘంబులై సుఖమందుగాన
పృథివిలో భవాపహమై పవిత్రమగుచు
చిత్త మాలిన్య సంశుద్ధి సేయ కలివి
యీ కథ సమాన మొండిక నేదిలేదు. 75

ఉ. శ్రీహరి నామరూపగుణ శీల కథామయమై తనర్చు స
ప్తాహమఖంబు లోకహితమారసి సత్కరుణాంతరంగు ల
వ్యాహత మార్గమొండిటు బయల్పడజేసిరి యట్టిదాన దు
ర్మోహమడంగి యెట్టిరు ప్రభూత శుచిత్వము గాంత్రు తెల్పరే? 76

వ. అని పరమభక్తి సాంద్రుండగు సురముని చంద్రుండు విచారించుటయు, పరతత్త్వ జ్ఞాన విస్తంద్రులైన కుమార సనకాది యోగీంద్రులు సప్తాహ నైసర్గిక మాహాత్మ్యం బిట్టిదని తెలుపసమకట్టిరి. 77

సీ. హింస కులాచార హీనులు క్రూరులు
క్రోధాగ్ని దగ్ధులు కుటిలమతులు
పంచోగ్ర పాతకుల్ వంచన శీలురు
బ్రహ్మ స్వపుష్టులు పాపరతులు
మదమత్తచిత్తులు మత్సరగ్రస్తులు
కృపణులు కితవు లకీర్తిపరులు
దుష్టులు పితృమాతృ దూషకుల్ దాంభికు
లాశ్రమ ధర్మజ్ఞు లనృతపరులు

మనసుచే వాక్కుచేతను తనువుచేత
నిత్య మఘము లెన్నియో జేయు నీచులైన
భవ్యసప్తాహ యజ్ఞానుభావ మునను
పూతులై ముక్తులగుదురో మునివరేణ్య! 78

వ. ఇంతటి సకలపాప పరిహారకంబును, నిరవద్య నిత్యసుఖ ప్రతిపాదకంబును నగు పురాణేతిహాసంబొండు గలదు. దానిని వక్కాణింతు మాకర్ణింపుము 79

సీ. కలికల్మషాపహ కల్యాణకల్లోల
తుంగభద్రానదీ తోయసిక్త
పావన తటమున బహు సంపదలు గల్గి
పుష్ప ఫలోద్యాన ములను వెలసి
సుఖము లతిరవయి నోలిల్లి నిజధర్మ
నిరత చాతుర్వర్ణ్య నిబిడ మగుచు
గ్రాలుపురమున నపర భాస్కరుని పగిది
వేద వేదాంగ సంవేది విత్తశాలి
భిక్షుకుండు శ్రౌతస్మార్త దక్షుడగుచు
నవనిసురు, డాత్మదేవు డంచనగ నొకడు. 80

చ. ఆతనికి ధర్మపత్ని కలహప్రియ సుందరి సత్కులీన గ
ర్వితి బహుజల్ప, స్వీయగృహకృత్య సమర్థ వరప్రవృత్తి సం
శ్రుతిరత, యన్యవంచన. వచోరచనాతి విదగ్ధ, ధూర్త, సం
తతనిజ వాగ్గీకరణ తత్పర, దుంధులి నా దనర్చెదున్. 81

వ. ఇట్లయ్యు నయ్యేలనాగ నిజభర్తృ సమక్షంబున. 82

చ. వినయ వినీతులుం బ్రణయ భీతులు దోప విసర్గ దుర్గుణం
బనువుగ లోనడంచి దిటమారగ దుంధులి నిత్యమాత్మదే
వుని దనయాత్మ దేవుడను బుద్ధి భజింపగ సంతసిల్లి య
య్యనఘుడు పత్నితోగనె సుఖైక మనీష విహారభోగమున్. 83

వ. అట్లయ్యు నతండు, సంతానచింతా దంతురిత స్వాంతుండై. 84

ఉ. అంచిత రూప యవ్వన సమన్విత యా కులకాంతతోడ దా
గాంచిన నవ్యభోగములు కామము లర్థము లెన్నియైన నా
క్కించుక వింపుగామి రచియించెను గో ధరణీ హిరణ్య, గే
హాంచిత భూషణాంబరము లర్థులకిచ్చుచు పెక్కు ధర్మముల్ 85

చ అనిశము ధర్మమాత్రమున కాతని చిత్తము లోన నర్థమున్
జనియె నెపైననేమి తను జాతుని నైన తనూజ నైననున్
గనమికి జింతనొంది యొకనాడతడేగె మహోగ్ర దుర్గ కా
ననమున కిల్లువాకిలి మనంబున రోసి విషాదతప్తుడై. 86

వ. ఇట్లక్కాంచన గర్భాన్వయ పయోరాశి సుధాంశుండైన యాత్మ దేవుండు; సంతాన చింతా వితాంతఖిద్యమాన మానసుండై, నానా తరువల్లీ కుడుంగాది సంబాధంబై, బహుళ వన్య సత్వసమాకులంబై, క్రూర వికటాకార, కరకరాసన ధర వనేచర శబర పరివారితంబై, భీకర దర్వీకరవికర సంవేల్లిత కరాళశాఖా భయదశాఖి సమభివ్యాప్తంబై, మహోత్తుంగ శిఖర శిరః పాతుక నిర్ఘరఝరీ ఝూళ ఝుళీరవ ముఖరిత ఘూన కోంతరాళంబై యొప్పు దుర్గమారణ్యంబున; సమ విషమ నిమ్నోన్నతంబైన మార్గంబున, మిట్ట మధ్యాహ్నంబై, యతిక్రమించుచున్నతకుం జనిజని మిగుల దప్పినలు మూలలరయుచు జనుచుండ, దైవవంశబునం జేరువ విమల మధురోదక పూర్ణంబైన యొక్కతటాకంబు గని, యూరడిల్లి యటకుంజని, తత్తటాకంబున జలంబులాడి, సంధ్యావందనాది విహిత క్రియాకలాపంబుల నిర్వర్తించి, శీతల మధురోదకంబులం గ్రోలి, యచ్చేరువన స్నిగ్ధచ్ఛాయా విలసితంబైన యొక్క తరుమూలంబున నధివసించి యున్నంత, కొంత వడికి. 87

మ. ఒకడత్యంత జగద్ధితాచరణ నిత్యోద్యోగి సందీప్త పా
వక సంకాశుడఖండ దుష్కర తపోభ్యాసుండు దంతాఖిలై
హిక సర్వస్వు డదృష్టపూర్వుడగు యోగీంద్రుండు సుశ్లోకు ద
త్యకలంక స్వపురాణ పుణ్యఫలమై యచ్చోటి కేతెంచినన్. 88

మ. కని యా సౌమ్యుని దివ్యతేజమునకున్ కౌతూహలంబంది యా
యనఘుండంత తటాకనీరముల డాయంబోయి వీరాని చెం
తన నొండొక్కట గూరుచున్న నటకీ ధాత్రీ సురుండేగి వం
దనమున్ జేసి కరంబులన్ మొగిచి వంతన్ జెందచున్ నిల్చినన్, 89

వ. కని తపోధనసత్తముం డతనితో నిట్లనియె. 90

కం. బలితపు జింతకులోనై
విలపించెదవేలనోయి విప్రా! నీకున్
గల చింతాకారణమున్
దెలుపుము కలరూపునాకు తెల్లముగాగన్. 91

కం అని కరుణం జల్లని చూ
పెనయగ వీక్షించి పలుకు ఋషివర్యునితో
తన దుఃఖ హేతువిట్లని
వినిపించె నతండు స్వీయవృత్తము దెలియన్. 92

సీ. తెలుపంగ నింకేమిగలదు పూర్వార్జిత
పాపౌఘ పరిపాక వశతజేసి
మాపెద్దలీనాడు మందోష్ణ జలములే
విషమ పోల్కి ననుభవింతు రకట!
నా యిడ్డపిండముల్ డాయరు ప్రియమున
దైవికంబుగ విధి దప్పిగాక
నా చేయు కర్మముల్ వీచ తమంబులై
యరుగును వింకొక్క తెరువులేక

వనికి వచ్చితి జీవముల్ వాయుకొఱకు
జీవనంబేల? గృహమేల? సిరులికేల?
చదువులేల? స్నానములేల? సంధ్యలేల?
కులములేల? సంతాన హీనులకు జగతి. 93

సీ. వెఱట నాటిన వృక్ష వితతు లింతకునైన
ఫలశూన్యమై గొడ్డువారు చుండు
నే వేడ్కఁమంచిన, గోవు సైతము కట్టి
నైననుంగనక వంధ్యాత్వ మూను
నేవేళలందైన నేదెచ్చి మాయింట
విడునంత ఫలచయం బెండువారు
ప్రేమచే నే బెంచు వృషదంశకంబైన
కూనలబెట్టక గొడ్డువోవు

యిట్టి సంతాన సౌభాగ్య హీనతముడు
నైన నాకింక నీజీవి తాశ యేల?
చాలు వలదంచు కన్నీరు జాలుగొనెడు 94
నట్లు వాపోయె బ్రాహ్మణుడతని ప్రోల.

వ. ఇట్లు క్షణక్షణ ప్రవర్ధమాన శోకాతిరేక వ్యాకులాత్ముండై, యాత్మదేవుండు
వాయెత్తి పెద్దపెట్టున నేడ్చుచున్నంత, హృదయంబవిసి కరుణారసంబు,
నయనారవిందంబుల వెల్లివిరిసె నాయన చల్లని చూపులనతనిఁగటాక్షించి, 95
సాదరాతిశయంబున నతనితో యోగీంద్రుండిట్లనియె.

సీ. సంతాన మోహంబు వదలింపు మీ వింక
నీ పురాకర్మంబు విస్తరంబు
గాన వివేకంబు గైకొని సంసార
పాశమింతట ద్రెంచి పారవైచి
సుఖతర సన్న్యాస సురుచిర సౌభాగ్య
మనుభవించి ముక్తిగనుట మేలు
సప్త జన్మంబుల జనుదాక కొమరుల
గనెద వనెడుమాట కల్ల సుమ్మి

జ్ఞానదృష్టి భవద్భావి చరితమెల్ల
గంటి కొడుకుల గనియు సౌఖ్యంబు గనవు
సుతుల కతమున శోకంబు గనరె తొల్లి 96
సగర నరపాలు డంగరాజన్య వరుడు.

ఉ. నావుడు విన్నబాటు వదనంబున దోపగ బల్కె నాతడో
దేవ! వివేకమొల్ల ! సముదీర్ణ విరాగమునొల్ల ! లోక సం
భావితు నాత్మ జాతువి, గృపామతి విమ్మిటు లేకదక్కఁచో
నీవ కనుంగొనంగ త్యజియింతును బ్రాణము లీక్షణంబునన్. 97

కం. సంతానాదిక సుఖముల
స్వాంతములో నెరుగనట్టి సన్యాసత్వం
బెంతయు శుష్కంబయి య
త్యంతాభావే విరక్తి యనునట్టులగున్. 98

తే. పుత్రపౌత్రాది సుఖపరి పూర్ణుడగుచు
దనరు గృహమేధి సరసుడు ధన్యచరితు
డట్టి మహనీయ సౌభాగ్య మందలేవి
ఈ నికృష్ట జీవిత మింకేటి కనుచు. 99

వ. సద్యోమరణ వ్యవసాయ పరుండైన యాత్మదేవునివారించి, యయ్యో
గీంద్రుం డతనితో మరియు నిట్లనియె. 100

సీ. విధివ్రాత దప్పించి విపదబ్ధిమునుగడే
చిత్రకేతు నృపాల శేఖరుండు
దైవోపహత సముద్యముడ వీవెటులైన
సుతుల గాంచిన యేవి సుఖముగనవు
హఠమును వీడవీ వర్థివి నీకేమి
యింత కెక్కుడు పచియింతు ననఘ
యని వాని యాగ్రహ వ్యగ్రత యన్య
పథమికెద్దియు నగపడమి జేసి

యా తపస్వి యనాగత మాత్మనెరిగి
దీని నీభార్య భుజియించు నేని నీకు
కుల సముద్దీపకుండగు కొమరు డొదవ
గలడటంచని యొకదివ్య ఫలమొసంగి. 101

వ. ఓయీ! నీవిట్లు పట్టినపట్టు వీడకున్న వాడవగుటంజేసి, విధి విధానంబున కన్యధాత్వంబు గావింపవలసి వచ్చుట కతన, నిప్పలంబొసంగితి ఇది నీపత్నిభుజియించి యొక సంవత్సర పర్యంతంబు సత్య శౌచాది నియమంబుల బాటించునేని నీ యిష్టార్థంబు సిద్ధించునని పలికి యత్తపోధన వరేణ్యుండు యథేచ్ఛంజనియె, నంత విప్రుండు నిజమందిరంబునకు బరమ వ్యామోహంబున నరుగుదెంచి, నిజపత్నింగని, యద్దివ్యఫలం బొసంగి, దన్మహిమంబును, దన్నియమాచరణా వశ్యకతయు సవిస్తరంబుగా వచియించి, కొంతవడికి కార్యాంతరాసక్తుండై యెటకేనిం జనియె, అంత దుంధులి యొక యనుంగు నెచ్చలిం బిలిచి దానితో నిట్లనియె. 102

తే. కుడిచి కూర్చుండి నాతోడ గూడిమాడి
యొడలు మరపించు భోగముల్ వడయలేక
కొడుకులు కొడుకు లోయని గుందిగుంది
నట్టనడురేయి జనెనొక్క నాడతండు. 103

వ. అట్లు పోయిన పోక నిక్కంబని నమ్మి నింతటితో నాయెడ, వాపె నిక నింతియ చాలునని నిశ్చింతగ కాలంబు గడుపుచుండ, నేడెచటినుండి యోవచ్చి నాపాపంబు పండినట్లు ఫలంబొండు దెచ్చి నా చేతనిడి నీవీ ఫలంబు భుజింపుము. దీని ప్రభావంబున మనకు సత్పుత్రుండుదయించునని ఏవియో కొన్ని నియమంబు లుపదేశించి కొంతవడికి కార్యాంతరంబున నెయ్యెడకో జనియె, నంతట నేనేమి దోచక నిన్ను బిలిపించితి. నింతటి దాననయ్యు నే నతని మ్రోల నేమాటాడుటకుం బయిలోడి ఈయాపద కులోనై చింతిల్లుచున్నదాన నీ దురంతర విపత్తు బాయుటెట్లు ఇకమీద దెరువెయ్యది? నే నీ ఫలంబు భుజియింపనోప నది యేమిటికంటేని 104

సీ. ఫలభక్షణంబున గర్భంబు నిలుచును
గర్భంబు నిలిచిన కడుపుబెరుగు
కడుపు బెరిగినంత కుడుపు నాచనిగాదు
కుడుపుతగ్గిన బలముడిగి పోవు

బలముడిగిన వింద పనిసాగ దదిగాక
సుకుమారి నగునాకు ప్రసవబాధ
నోర్వంగ దరమౌనె యొక వేళ శిశువద్ద
మరుదేర మరణంబె శరణమగును

అటులగాక మంచాన నే నలసిబడిన
గలుగునది యెల్లజేపట్ట గలదు వదినె
సత్య మాచారములు నాకు సాధ్యపడునె
వింతకును మూలమగుపందు నెట్లుదిందు. 105

కం. పనివడి యావలి వాదకు
జనరాదు పలాయనంబు వశపడదేఁలా
గునజూచిన గీడవి తో
చనుపో ! జూలాలితనము జోలియదేలా. 106

కం. సుతలాలన పాలనముల
జితనం బతిదుఃఖకరము స్వైరవిహారా
ప్రతిరోధకరము క్షితినే
మతిమాలిన వారౌగాక ! మన్నింతురఁటే ! 107

కం. గొడ్డైన విధవయైనను
బిడ్డలు గననట్టి వెలది వివిధసుఖములే
జిడ్డెరుగక కాంచును దన
కడ్డము లేకుండ దోచునది యదిజేయున్. 108

సీ. అంతంత పసులైన నవలీల దృటిలోన
దీర్పజాల్దిటమెల్ల దీరకున్నె ?
ఇంట నేపనికైన వంట వార్పులకైన
జంటగోరక యొంటి నల్పనగునె ?
గరగరలాడుచు కనువిందు గొలిపెడు
తలిరు సోయగమెల్ల బాయకున్నె ?

యీ జిగి యీ బిగి యీ కుంపు విడుసొంపు
    సర్వాంగ ములకు దొరంగకున్నె
ఇంతవర కొక్క గతి జరియించుచున్న
కోదమ ప్రాయంపు రసికుల కొలువులోన
నుదుటు గరువంపు తన ముడివోవకున్నె
సుతులకాళించి యిది భుజియించితేని. 109

వ. అని యిట్లప్పరమ మూర్ఖురాలు దౌర్భాగ్య విశేషంబున గుతర్కంబు గావించి, యిహపరంబుల ననమాన సౌభాగ్య సంపద లొసంగంజాలు నప్పులో త్తమంబు భుజింపక నొక రహస్య ప్రదేశంబున గుప్తపరచి యున్నంత. 110

తే. ఆత్మదేవు డిల్లాలి మృషాతివాద
కఠినమానస ! దుంధులి గాంచి పలికె
ఫలము భక్షించితివిగాదె బహుజనుస్ప
మార్జితాగణ్య తరపుణ్య ఫలముకతన్. 111

వ. అనవుడు నబ్బోంకులాడి. 112

సీ. మంగళస్నానయై మణిమయా భరణముల్
    వలిపంపు పట్టుపుట్టములు దాల్చి
విఘ్నేశు పూజించి పితృదేవతలగొల్చి
    యిలవేల్పు భక్తిరాజిల భజించి
కుల గురూ త్తమున కంజలిఘట్టి జేపట్టి
    ఫలదాత నాత్మలో దలచి మ్రొక్కి
భవదీయ పావన పాదాంబురుహములు
    హృదయ పీఠంబునం దిడి నమించి
దీప ధూప నివేద నాదికసమర్చ
పలిపి నిశ్చలైకతర ప్రసన్నమతిని
వంశదీపకుడగు తనూభవుని నొకని
ఫలవరేణ్యము మాకిమ్ము పరమకరుణ. 113

వ. అని పరమనిష్ఠ నప్ఫలంబు భక్షించితి నదిమొదలు దినదినంబాత్మ కత్యంత
వికాసంబొదవు చున్నదని యాదబ్బర మరియు నతనితో దనయుచిత
సుగుణ విశేషంబు లెరుంగునదియుపోలె నిట్లనియె. 114

చ. ఫలము భుజింపనో యనెడు భావము దోచెనె యెంతవెట్టి వా
రలయిననన్ భుజింపక దొలంగుదురే యది యెంతమాట సూ
నుల బడయంగ నేరక వనోవ్యధ నొందిన మాట బైకినే
బలుకని యంత్రమాత్ర సుతవాంఛయె లేదని యెంచినారలే? 115

వ. అని శుద్ధార్జవ శీలుండయిన నాత్మదేవునకు దాను సువ్రత, సత్యనిరత,
విగూఢ, గభీరభావ యని దోపంజేయ కొన్ని కల్ల పొల్లు చల్లని మాటలాడి
సంతుష్టాంతరంగుం గావించి కొండొక సమయంబున భర్త్రయింటలేనితరి
యదృచ్ఛాగత యగు నిజభగినితో దనకుంగల చింతాకారణంబెల్ల
నుడివి. 116

ఉ. ఈ వెతపేర్మి నేనయితి నిల్లెటుదోచదు నాకు నింకనే
ద్రోవ యటంచువేడ, నని దుంధులితో నిసుమంత దానికే
వీవిటు భీతినంద వెలెనే? వినుమింతట చింత సోదరీ
యీ వెత తీరుదారి వచియింతు నొనర్పుముదాని నేర్పునన్. 1.7

వ. అని యూరడంబలికి, దనమనంబున నియ్యెడకు మంచి సమయంబుననే
యరుదెంచితివి గావున, నాయత్నంబు సిద్ధించినదిగా దలంతునని సంతసిల్లి
సప్రణయంబునం బోలె చెలియలిం గవుంగలించి మోముమోమునంజేర్చి
సాకూతంబుగా దిలకించి. 118

కం. చూలొదవి యున్న దానను
వాలాయ మ్మిత్తునేను బాలుని నీకా
కాలంబుదాక నీవుం
జూలొదవిన చొప్పు పతికి జూపట్టునటుల్. 119

వ. ప్రవాదంబుప్పతిలజేసి గుప్తంబుగ గృహంబున సుఖంబుగ వసింపు
మీరహస్య భేదనంబు గాకుండవలయు జుమ్మా! నా ప్రసవానంతరంబున

గొంతవిత్తంబు నా పతికనుపు మటులైన, యప్పాలుని తక్షణంబున దెచ్చి యాగలందు నీతంత్రంబు బయటపడకుండ యేను నానందనుండు మృతుండయ్యె నని యీ ప్రవాద మొదవింతు. అట్లయిన మన పథకంబు నిరంతరాయంబుగా పరిపవా ప్తింగాంచు. ఇక నెద్దియేని మిషవన్ని నేననుదినంబును మీ యింటికరుదెంచి స్తన్యంబిచ్చి పోగలను. నీ వీఫలంబు గొవున కొసంగు మటులైన దీని ప్రభావం బెఱుంగవచ్చునని చెప్పిన స్త్రీ సామాన్య సహజచాపల్యంబునం జేసి దుంధులి యద్దివ్య ఫలోత్తమంబు తమ ధేనువునకుం భక్షింపనిడి, నటమీద తనతోబుట్టువును గృహంబున కనిచి నాటినుండి క్రమక్రమంబున దానును జూలొదివిన యనియవోలె మెఱకువ గలిగి ప్రవర్తించుచుండ, కొంతకాలంబు గడచిన మీద నొకనాటియందు 120

కం. తన భగిని తనయు గనెనని
విని యనిచిన విత్తమంది వేజనకుడు నం
దనుదెచ్చి తనకొసగునం
తన పతికెరిగించె గుటి తనయుని నటంచున్. 121

వ. ఇది యెంతయు రహస్యంబగుట నీకుతంత్రంబు సన్నిహిత సంబంధంబు గలవారికి తక్కొరుల కెరుకపడదయ్యె. అంత నాత్మదేవునకు పుత్రోదయంబైన నర్వజనుల కామోదంబయ్యె నతనిమందిరద్వార ప్రదేశంబున మంగళ వాద్యత్రయంబులెసంగె, నానావిధ శోభనంబులు కమ్మహీసురాలయంబు దావలందయ్యె. నతండు పాత్రులగు ద్విజులకు వివిధ మహాదానంబులిచ్చి, దీనాంధ కృపణాది ప్రకృతిజనంబుల కన్నవస్త్రాది దానంబు లాచరించి, పదంపడి బాలునకు జాతకర్మాది బ్రాహ్మణోచిత క్రియాకలాపంబు లొనరించి, దుంధుకారి యని నామకరణం బొనర్చి, విస్తుల సంతోష భరితుండై, బహూత్సవంబులు సలుపుచు ప్రమోదమానసుండై యున్నయెడ నతని పజ్జకరుదెంచి సానుతాపంబు సానుకంపంబు, సానురాగంబుల నతని బరవశుంజేసి మధురంబుగా, నిపుణంబుగా దుంధులి భర్తకిట్లనియె. 122

ఉ. చన్నులపాలు లేవెటుల సాకుదు నీవసిగందు దాది పా
లన్న లభింప వన్ని సమయంబులయందు మదగ్ర జాతకున్
మొన్న తనూభవుండొదవి పోయెను గావున బిల్వబంచినన్
గ్రన్నన వచ్చి పాలొసగుగాదె ప్రియంబున కన్నతల్లియై. 123

వ. అనిన యాత్మదేవుం డనుంగు పత్ని మాటకంగీకరించి తోడన యామెను రావించి అమ్మా కొంతకాలంబు మాయింటనుండి యీ కుమారునకు స్తన్యంబొసంగి రక్షింపుము. వీడు నీకు కొమరుండే యగుంగాదె నీ సోదరి యనుభవ రహిత శిశు పోషణ విధి నెరుంగదు. సర్వంబును నీ యధీనంబయని శిశువును వదినెచేబెట్టి యాతం డూరటం గాంచె అంతట మూడు నెలలు నిండిన మీద నాత్మదేవుని గృహంబునం దొకనాటి సుముహూర్త కాలంబున. 124

మ. కనియెన్ ధేనువు దర్శనీయు బుటపాక స్వర్ణవర్ణున్ వినూ
తన సర్వాంగ సమగ్ర సుందరు వినిద్ర జ్ఞాన వైరాగ్య భా
వను విశ్వైక విలోభనీయ గుణ సంభావ్యున్ దపోయోగ పా
వనదీక్షానిరతున్ సుతున్ జనులకెల్లన్ మోదముప్పొంగగన్. 125

వ. అంత నాత్మ దేవుండు ధేనుసూనుంగాంచి యత్యంత విస్మయుండును ప్రమోదభరితుండునునై ప్రసన్న మానసంబున నతనికి జాతకర్మ నామ కరణాదులు మహా వైభవంబుగా నిర్వర్తించి గోకర్ణంబు లుండుటంజేసి గోకర్ణుండను నామంబిడియె. సకల జనంబులు జనుదెంచి సంభ్రమాశ్చర్య ప్రమోద మానమానసులై యతని యసాధారణాతిలోక దివ్వతర తేజోగరి మంబునకు నరుదంది నితండు దేవరూపియగుంగాని యితరుండు గాడని భావించి యాత్మదేవుని పూర్ణపుణ్యాతిశయంబునకు మెచ్చి యానందించి, యతని యుదయంబు తమకు మహోదయంబని మహోత్సవంబులుసేసి, పరమానందంబునం బొదలుచుండిరంత, గొంతకాలం బత్యంత తృప్తి కరంబుగ జననబ్బాలకు లిరువురు సమవయస్కులగుట వారికి బాల్యంబేది తారుణ్యంబు దలసూపుచుండ నయ్యిరువురిలోన బిన్నయగు. 126

ఉ. స్వర్ణసమప్రభుండు నిజవర్ణ సమంచిత ధర్మరక్షణో
దీర్ణమనస్కుఁ డత్యమలతేజుఁడు జ్ఞానవిరాగ నిత్యసం
పూర్ణుఁడు సర్వలోక పరిపూర్ణయశోంచితుఁడై తనర్చుఁగో
కర్ణుఁడు స్వప్రభావహత గాఢతమాన్య హృదంధకారుఁడై. 27

వ. వెలుంగొందుచుండె మరియు నతని పూర్వజుండగు ధుంధుకారి. 128

సీ. స్నాన సంధ్యాదిక స్వకుల కర్మవిహీను
డత్యంత దుర్లక్షణాభిరతుఁడు
క్రోధ సంయుతుఁ డార్యబాధా వినోదుండు
దుష్పరిగ్రహకర్త దుర్భగుండు
సర్వజన ద్వేషి చౌర్య ప్రవీణుండు
కృపణ దీనాంధాది హింసకుండు
చండాల వాటికా సంచరిష్ణుఁడు శస్త్ర
ధారి పరాలయ దాహకుండు

ప్రేత పిండోదనాదిక ప్రీతికరుఁడు
ద్యూతకరుఁడు నికృష్టుండు దుష్టతముఁడు
పరభయంకర భూరి దోర్బల యుతుండు
ధూర్తవర్తనుఁడై యొప్పె దుష్టమతిని. 129

వ. మరియు నతఁడొరుల పసిబిడ్డల లాలనంబున చంకనిడుకొని జనవిజనం
బైన యంధ కూపంబులందు బడవైచి వినోదించుచు, నొకతఱి నొకతఱి
మహారణ్యంబుల దారులరికట్టి, బాటసారులంగొట్టి, వారి యొరంగల
సర్వస్వంబు గైకొని, వారి హింసించుచు, నొకసమయంబున నట్టనడురేయి
సంపన్న గృహస్థులయిండ్లం గొల్లగొట్టి కనక రత్న భూషణాంబరాది
ధనరాసులందెచ్చి జూదంబులాడుచు, పుణ్యాంగనా మాన ప్రాణా
పహరణంబు సేయుచు, సజ్జనకంటకుండయి వర్తించుచుండి, యొకనాడు
జూదంబున పణంబోటువడి యెయ్యెడ ధనంబు లభింపకున్న, నిజ
గృహంబున కరుదెంచి, జననీ జనకులంబట్టి చావమోది, పాత్రాదికంబు
లెత్తుకొనిపోయిన, నాత్మదేవుండతని దుష్టారంభంబునకు కడుంగడు వగచి,

వాపోయి, యిట్టి కుపుత్రత్వంబుకంటె నపుత్రత్వంబు యుత్తమంబని దలంచి నింక నెందు నివసింతు? నెటకేగుదు? దారి యెయ్యది? యెవండు నా దుఃఖంబు బాపగలండు? నాకెట్టి దుర్గతి వచ్చె? నికెట్టులని విలపించు నా సమయంబున, దైవ యోగంబునంజేసి గోకర్ణుండయ్యెడ కరుదెంచి, తండ్రి కభివాదనంబుగావించి, యాతనికి గలిగిన యాపదనరిసి సప్రేమంబుగా, సవినయంబుగా, విశేష జ్ఞానభాసురుండగుట వైరాగ్య స్వరూపం బిట్టిదని సనిదర్శనంబుగా జనకు దెలుపదలచి. 130

సీ. సంసార మధిక నిస్సారంబు బహు ఘోర
మతి దుఃఖకరము మోహావహంబు
తనయు లెవ్వరివారు ధనమది యెవరిది
యెవరి పశువులవి యెవరి గృహము
చనుదెంచు నాడేని చనియెడు నాడేని
యొంటరి వేగాక జంటయున్నె?
చక్రవర్తికినైన స్వారాజ్య మేలెడు
సుర నాయకునకైన సుఖము గలదె

ప్రణయ వంతుడు విత్యంబు జ్వలన మందు
నాలుబిడ్డలు విలువాకిలనెడు మోహ
ముడుగు మజ్ఞానము నరక మొందజేయు
నరయ వైరాగ్య మన్నిటికన్న సుఖము. 131

వ. ఈ తనువేనాటనైన నీటిబుగ్గ చందంబశంగుట నిక్కువంబు నీతనువే నీయదిగానినాడు, తదితర వస్తుజాతంబులు నీయవియెట్లగు? కర్మ ప్రవాహవశంబున కొంతకాలం బొక్కెడజేరి తత్తత్కాలోచిత సుఖ దుఃఖంబు లనుభవించి, యాబుణ రూపకర్మంబుదేరిన, నెవరిదారివ వారరిగెద రంతియగాక, తత్కర్మకు పూర్వంబునను, నాశనానంతరంబు నను నెవరికి నెవరగుదు రందరకా సర్వశక్తి సమగ్రుండగు సర్వేశ్వరుం డొక్కడే దిక్కగుంగావున, మిధ్యారూప భ్రమవదలి యారంభ పేశలంబులై, పరిణామ ఘోరంబులగుచు సుఖాభాసంబులైన భోగ భోగ్య భోగోపకరణంబు లన్నియు నాసతో నిర్మూలంబుగా నూడ్చి, పారవైచి

పరమ వైరాగ్య సంపన్నుండవై వనంబున కరిగి యచట నిత్యైకాంత
జీవనుండవై, మునివృత్తి నవలంబింతువేని నీకు నిరత నిర్మలానంద
శాశ్వత బ్రహ్మానందం బొదవునని జనకున కెఱింగించ నాత్మదేవుండు. 1 2

చ. సముచితమౌచు నాత్మహిత సాధకమైన కుమారు దివ్య బో
ధము దగనాలకించి ప్రమదంబునగానకు బోదలంచి త
త్త్వము వచియింపుమయ్య సవిధానముగా నని నేమొనర్తు శీ
ఘ్రము తనుజాతరూపమును దాల్చిన యో జగదేక దేశికా! 133

శా. కర్మప్రేరణ స్నేహపాశముల చక్కంబట్టి బంధించినన్
నిర్మర్యాద భవాంధ కూపమున వేనెట్టం బడందోచి రా
దుర్మార్గాహితులేచి శావకవచోత్తుంగాపి తద్బంధమున్
నిర్మూలించి సముద్ధరింపు నను తండ్రీ సౌఖ్య నందాయివై. 134

వ. అని యార్తిని బ్రార్థించిన ద్రవీభూత హృదయుండై గోకర్ణుండు. 135

సీ. దుర్మాంస రుధిరాస్థి దుర్గంధ భూయిష్ఠ
కాయాభి మానంబు బాయద్రోసి
జాయా సుతాలయ సంపదాదుల యందు
మమకార మింతట మానివైచి
పరగుణ దోషంబు లరయక నీలోక
ధర్మంబు లెల్లను దలగద్రోసి
కామ తృష్ణాదుల కడక రూపడగించి
ధర్మాను భజన మెంతయు రచించి

సాధుపురుషుల సేవించి సంతతంబు
జ్ఞాన భక్తి విరక్తుల జతను పరచి
భాగవత కథామృత నిషేవణ మొనర్చి
గాంచుమట నీవు నిత్యసౌఖ్యంబు దండ్రీ! 136

మ. అన పుత్రోక్తివశాన నిల్వదలి డాయంజేరె వాష్ఠి హా
యన వర్ణీయుడు బ్రాహ్మణోత్తముడు దుర్గారణ్య భాగంబునం

దృఢయంబున్ స్థిరచిత్తుడై హరి పద ధ్యాన స్తవారధనా
ర్చనకేళిరతి ముక్తిగాంచె దశమస్కంధోక్త మార్గంబునన్. 137

వ. అని యమర మునిసత్తమునకు కుమారసనకాది వాచంయమి చంద్రు
లెరింగించిరని సూతపౌరాణికుండు శౌనకాదులకు దెలుపుటయు. 138

చ. శరముఖ శోషితాంబుధి విశాల భుజాంతర పీవరాంస, తా
మరస దళాయతాక్ష ! మునిమానస సౌధవిహార ! కోసలే
శ్వర ! చిరపుణ్యసార ! జితభార్గవరామ ! వివస్వదన్వయా
భరణ ! కృపాతరంగ ! నతవత్సల ! సంగరరంగ పండితా. 139

కం. సాకేతనగర లక్ష్మీ
సాకల్యైశ్వర్య భోక్త ! జనక తనూజా
కోక కుచార్ద్రాంగ లేప
వ్యాకీర్ణో రస్క ! రామభద్ర మహీశా ! 140

మాలిని :- సజల జలదవర్ణా ! చారుకారుణ్య పూర్ణా !
వ్రజన వనకుఠారా ! వేదచూడా విహారా !
సుజనసుఖవిధాయీ ! సూరిమోదప్రదాయీ !
విజితపరశురామా ! విశ్వలోకాభిరామా. 141

గద్యము :- ఇది శ్రీరామచంద్ర సహజకరుణా పరిలబ్ధ, సరసకవితా భాజన, భోజనపల్లి కులపవిత్ర కృష్ణ దేశిక పుత్ర, సుజన సేవార్య, వేంకటార్య ప్రణీతంబయిన శ్రీ భాగవత మాహాత్మ్యంబునందు ద్వితీయాశ్వాసము సంపూర్ణము. 141

స ం పూ ర్ణ ము

శ్రీమద్భాగవత మాహాత్మ్యము

తృతీయాశ్వాసము

కం. శరణాగత విమతానుజ
కరుణార్పితరాజ్య భక్తకల్పక గంగా
ధర చిరకీర్తిత నామా
తరణి కులాంబోధి సోమ దశరథరామా! 1

వ. దేవా! అవధరింపుము వివిధ పురాణేతిహాసకథా కథనాతి చతురో
పేతుండగు సూతుండు సకలపుణ్య కథా శ్రవణ ప్రవణుండైన శౌనకు
దుంధు కారోదంతం బిట్లని వివరించె. 2

మ. జనకుండేగిననాడు నాటను దురాచారాతి లోలత్వమే
పెనయం దల్లి విబట్టి కొట్టి వెలుచన్ హింపించి విత్తంబు జూ
పవిచో పీ విధనంబు దప్పదనుడున్ భ్రాంతాత్మయై యొక్క రే
యువి నూతిం బడి జచ్చె ధుంధులి సుదుష్కృత్యంబు సోకోర్వకే. 3

వ. అంతవిక ధేనుసూనుండు, 4

శా. గోకర్ణాఖ్యుడు తీర్థయాత్ర కరిగెన్ గోకర్ణ కేదార మా
యా కాంచీముఖ దర్శనీయ తమ పుణ్యక్షేత్ర సందోహ సే
వా కౌతూహలియై కళిందతనయా భాగీరథీ సింధు రే
వా కావేరి ముఖాతి పూత తటినీ వ్రాతంబులం దోగుచున్. 5

మ. హితులనిలేరు, లేరురిపులెవ్వరు కష్టసుఖంబులన్న దు
ల్యతగనువాడు సాధుజనతా ప్రతిపత్తి యొనర్చువాడు సం
తత నియమాను పాలకుడు దారతపః పరిపూత శాంతసం
స్కృతమతి ధేనుజాతు డావరించుచుమండె సమస్త యాత్రలన్. 6

వ. ఇట్లు గోకర్ణుండు పుణ్యయాత్ర లొనర్చుచుండ నతని పూర్వజుండగు దుంధుకారి విలాసినీ జన వశంవదుండై. 7

ఉ. వారవధూటులన్ నిజ నివాసము నందు వసింపజేసి యా
క్రూరుడు వారలన్ మనుప ఘోర వినింద్యము లాచరించుచున్
వారల కోర్కి దీర్ప నొకపట్టున నొక్కనృపాలు భూరి భాం
డారము దొంగిలించె నిబిడంపు నిశీధిని సాహసంబునన్. 8

వ. ఇట్లు కామాంధుండై మీద మూడనున్న ముప్పుందలంపక తాను సాహసంబున కొల్లగొట్టిన నమ్మృగ్ధ ధనరాసు లింటనించుకొని కొన్ని వస్త్రాభరణంబులు కొంత ధనంబు తన యుంపుడు గత్తెలకిచ్చినంత నాటి రాత్రి యతండలసి గాఢనిద్రా పరవశుండై యున్నతటి యక్కులటలు తద్ధనరాశులెల్ల గంయుం జూచి రిచ్చవడి యొక్క యేకాంత ప్రదేశంబుం జేరి స్త్రీ సామాన్య సహజ చాపల్యంబున. 9

చ. తెలిపెనె దొంగ యీ చెనటి తెంపున విత్తము ద్రవ్యమిట్లు తె
క్కలిగొనిదెచ్చు దీని మహికాంతుడెఱింగిన వేగివచ్చు నీ
ఖలుని వధించి విత్తమును గైకొని యెయ్యెడకైన బోద మం
చల కులటాజనంబులు రహస్యముగా దలపోసి యంతటన్. 10

వ. అందరొక్కుమ్మడి వాని పయింబడి దృఢతర పాశంబులం బంధించి యా తోడన.

ఉ. పాశము కంఠమందు బిడవైచి కరంబిరువాగు మృత్యు సం
కాశులువట్టి లాగినను గాని మృతిం గనకుండినన్ దయా
లేశములేక వోసిరి జ్వలించెడు వహ్నికణంబులన్ దురా
దేశ విమోహితాత్ములయి దృష్టుల పైఖరి వాని మోమునన్. 11

మ. అనలజ్వాలల గ్రాగి యాతనకు లోనై ప్రాణముల్ వాసె దో
డన గర్తంబున దత్కళేబరము నెట్టన్ గ్రక్కునన్ బూడ్చి రం
తన వారై దగు రైదుభాగములుగా దద్విత్తముంబంచి గై
కొనిరా సాహసురాండ్రు కామినులు పెక్కల్మాట లింకేటికిన్. 12

వ. దైవవశంబున నీ రహస్యంబెవ్వరికి దెలియదయ్యె నంతగొన్నిదినంబులకు దుంధుకారి గానరామి లోకులతనిం గురించి నా జగజంతల విచారించ నాత్మలందిదియ యన్మత్ప్రీమాద తరణావసరంబని యెంచికొని చతుర గంభీరంబుగ "ధన సంపాదనార్థంబు దేశాంతరంబున కేగిన వాడర్జిర్జన పరుకిల్లు, వాకిలి, చెలులు, చుట్టాలు, సుఖదుఃఖంబుల నెరుంగరుగాదే! యతండేగు సమయంబున నీ వత్సరాంతంబున నరుదెంతు ననియె"నని వారి నాశ్వాసించి ననుపుచుండిరి. గావున విద్వాంసులైన వారాంద్రయెడ విశ్వాసంబు సలుప నేర రన్యుండు బుద్ధిహీనుండై యట్లు సలిపెనేని దుంధుకారుని భంగి యగు. 13

తే. కాముకులకెన్న రసపోషకంబు లగుచు
పలుకు లమృతోప మంబులై యలరు చుండు
హృదయ మసిధార వలె నెఱపద నెసంగు
నెవడు ప్రియుడింక వింతుల కీ ధరిత్రి 14

వ. ఇక వారిచే మరణించిన ధుంధుకారి. 15

మ. తనగావించిన దుష్క్రియా గరిమచేతన్ హేయ ప్రేతత్వమున్
గని వాత్యామయమూర్తియై దిరుగుచున్ గారించు పేరాకటన్
వనటం జెందుచు వానకుం జలికి నోర్వన్లేక బీరెండ తా
కున కగ్గంబయి గాలిదూలి యెట దిక్కున్గాన కల్లాడుచున్. 16

వ. ఎన్నియో కష్టంబులకు గురియై శాంతి విశ్రాంతు లొక నిమిషంబైన గానక చిడిముడి పాటొందుచు తృష్ణార్తితుండై నల్గడల పరిభ్రమించుచుండె అంత కొంత కాలంబున కెల్లో లోకంబువలన దుంధుకారి మరణవార్త నెఱింగి దయాళుండైన గోకర్ణుండ గతికుండైన తనయన్న ప్రేతత్వ విముక్తికై గయాశ్రాద్ధంబు గావించి యటమీద దా నే యే పుణ్య తీర్థంబులకరిగె నా యా స్థలంబుల బిండప్రదాన జల తర్పణాదిక శ్రాద్ధంబులు గావించుచు నొక్క సమయంబున. 17

ఉ. అర్ణవ వేష్టితాఖిల ధరాంతర సంస్థిత పాపహార కో
దీర్ణ మహా పరిద్వమల తీర్థ విగాహ పవిత్రమూర్తి గో

కర్ణుడు నేగుదెంచెను నికామ తపోమహితాను భావ సం
పూర్ణుడు జన్మదేశమును బూతముసేయగ నాదరంబునన్. 18

వ. అట్లు. 19

చ. తిరుగుచు ధేనుజాతు దరుదెంచి విశిందనయూరు జేరి తా
బరుల కగోచరుండగుచు వచ్చి స్వకీయ నికాయ చత్వరాం
తరమున బవ్వళించిన యుదారుని గన్గొని "ధుంధుకారి" సో
దరుడని యెంచి చూపె సముదగ్ర నిజోరు భయానకాకృతిన్. 20

మ. ఒకమాటు న్మదకుంభియై భయద దంష్ట్రోగ్రంపు శార్దూలమై
యొకటం గాసరమై యొకంట వృకమై యొండొక్కటన్ భోగియై
యొకటం బావకుడై మహేంద్రుడయి వేరొక్కంట మర్త్యుండునై
యొకటం దోచెను ధుంధుకారి నిజమాయా జాలముల్ జూపుచున్. 21

తే. చెలగి యీ విధి వాడు రచించునట్టి
వైపరీత్యంబు లన్నియు బారజూచి
యతడదెవ్వడో నొక్క యగతికు డిట్టు
లయ్యెనని యెంచి వానితో ననియెనిట్లు. 22

ఉ. ఓయి యెవండవీవు? సురవాక్కొ! పిశాచమ వాక్కొ! భూతవై
తేయులలోన నొక్కడవా? దెల్పుము మాయలు చాలు నింక, నీ
కాయము జూడ ప్రేతదశ గాంచిన చందము గానిపించు న
య్యో, యెఱిగింపు మిట్టిగతి, నందుట కేమికతంబు నాకికన్. 23

ఉ. అంచిత పూర్వజన్మ సముపార్జిత విస్తుల పుణ్యరాశి దో
తెంచిన పోల్కి జేరనరుదెంచి దయామతి నట్లుదవ్వి చా
రించిన యమ్మహా గుణ గరిష్ఠునకున్ నిజ వృత్తమెల్ల భా
షించెడు శక్తిలేకునికి జేసయిగన్ దెలియంగ జేసినన్. 24

వ. అప్పరోక్షజ్ఞాన సంపన్నుండు లక్షించి. 25

చ. పలికెడు శక్తిలేకునికి భావమునం దలపోసియాతడం
జలి జలమెత్తి వానిపయి జల్లినయంత గతాఘుడై విశ్రం

ఖలముగ నీవిధంబు వలుకం గడగెన్ మొదలింటినుండి యా
కలిత తపోవిధానమయి గ్రాజునిజానుజు సమ్ముఖంబునన్. 26

ఉ. భ్రాతను ధుందుకారి యనువాడ స్వయంకృత బాపకర్మ చే
బూత మహీసురత్వమును బాసి నికృష్టపు బ్రేతరూపినై
యాతన దోగిదోగి యవిలాశన వృత్తిజరింతు నిత్యమో
భూతదయాధురీణ! గుణభూషణ! యేగతిలేక దీనతన్. 27

మ. అనఘా! తమ్ముడ భ్రాతృవత్సల నితాంతాసహ్య దౌర్గత్య, మో
చనముంజేసి సముద్ధరింపు వడి, పాశోన్మత్పురా మోఘపా
వనపుణ్యాయిత! దేవనందన! జగద్బంధూ! ప్రసన్నాత్మయీ
ఘన దుర్వారతరోగ్ర తాపమున కాగన్లేను నేవింపకేన్. 28

వ. అని పలుదెఱంగుల దన దీనావస్థ నెఱింగించుచున్న సమయంబున. 29

శా. గోకర్ణుం డతడన్నదెల్ల విని నీకుం బ్రేతభావం బిటుల్
రాకుండన్ వలెనంచు నే గయకు జేరంబోయి శ్రాద్ధంబటన్
సాకల్యంబుగ జేసి జేసితినొగిన్ స్వర్వాహినీముఖ్య నా
నా కల్లోలవతీ మతల్లికల లోనం బిండదానంబులన్. 29

వ. అని మరియు నిట్లనియె. 30

కం. తలప గయాశ్రాద్ధంబున
దొలగని ప్రేతత్వ ముడుగు తోయ మికెందున్
గలుగం బోదన్యం బటె
గలిగిన వచియింపు దాని కలరూపెరుగన్. 30

వ. అనిన ప్రేతభ్రాత మరల నతనికిట్లనియె. 31

తే. ఒక గయాశ్రాద్ధమున నేల యుడుగలేద
టంచు విస్మయమందె దీ వట్టి వాక్కు
శతమునకు గావి మత్పాప శమనశక్తి
కలుగ నేరదటం చెద దలుపుమింక. 32

ఉ. గావున సాధనాంతర మొకండు విచారముజేసి వేగనన్
బ్రోవుమటన్న తద్వచనమున్ విని విస్మయ మంది లోక సం
సేవితమై దనర్చు గయజేసిన శ్రాద్ధశతంబు చేత నుం
బోవని యీ భవద్గతి విముక్తి యసాధ్యమదెన్ని భంగులన్. 33

తే. అయిన దేమైనగాని పిర్భయ మెసంగ
నేగి నీచోట నీవుండు మింతనుండి
తావకోన్ముక్తి సాధనాంతర మొకండు
నే విచారించి గావింతు నిక్కవంబు. 34

వ. అని యుభయం బొనంగిన. 35

మ. అనుజాజ్ఞంజనె ధుందుకారి తన యావాసంబు డాయంగ గో
కనుజాతుండట దక్పముద్ధరణ చింతన్ రాత్రివేగించె నం
తన వేడ్కన్ సుచిరాగతుండయిన యాధన్యున్ విలోకించి, నా
య్యన నేతెంచి బహూకరించెను జనం బాబాల గోపాలమున్. 36

వ. అట్లు బ్రాహ్మణాది చాతుర్వర్ణంబు సప్రేమంబుగా సందర్శనంబున కరుదెంచి సేవించి, బహూకరించి దీవించి ఉచితక్రమంబున స్వాగతాద్యుప చారంబు లానర్చి పరమానంద భరితులైరి అందు కొందరు వృద్ధులు ప్రమోదానురాగంబులు పొంపిరి పోవ నోయిగోకర్ణా! యెందరిగితివి? యే యే పావన క్షేత్రంబులు సందర్శించితివి? యే యే పుణ్యతీర్థ రాజంబులం గ్రుంకితివి? యే యే వింతలు గనుగొంటివి యవియెల్ల వివరించవే; ఓ జగత్కల్యాణకారణ! అస్మదీయ బహుజన్మ పుణ్యావాసనం గాక నీయట్టి సాధూత్తములం బడయ గలుగుదుమే? మానోములు ఫలించె, మా తపస్సిద్ధి యొదవె, మా పుట్టువులు పూజ్యంబయ్యె చరితార్థులమైతిమని ప్రశంసించిరి, అంత నతండమ్మహా జనంబుల యథార్హ ప్రణామ బహూ కరణా లింగ నా శీర్వాదా భి నందన కుశల ప్రశ్నాను పూర్వకంబుగా నభినందించి యాభిజనోత్తములతో దానటువాసి జనిన నాటనుండి నేటిదాక గల వృత్తాంతంబంతయు సవిస్తరంబుగ నుడివి దోడన. 37

ఉ. తానరుదెంచుటల్ మొదలు తన్నిక సంఘటితంబుసర్వమా
ఖ్యాన మతండొనర్ప విని యందు దపస్వులు యోగులుత్తమ
జ్ఞానులు బ్రహ్మవాదులగు సత్పురుషుల్ బహుళాత్రజాత మం
తైనను గాంచి గాంచి చనరైరి పదీయ విముక్తి మార్గమున్. 38

మ. అనఘుల్, ఘాతదయాపరుల్ బుధులు హా! ప్రేత సంస్కార సా
ధన మెంచుంగనలేక యుండుటకు మార్తాండోక్తి లక్ష్యంబుగా
గావిరంతన్ నిలిపెం బరంగు రథమా గోకర్ణు డత్యూర్జితా
త్మ నిరూఢామలభక్తి సంపద వియన్మధ్యంబు నందత్తరిన్. 39

వ. అట్లు నిలిపి గోకర్ణుండు పరమభక్తి నాదిత్య దేవతాకంబులైన వేద మంత్రోచ్చారణ పరుండై యేకతరనిష్ఠా గరిష్ఠుండై కర్మసాక్షియగు రవి నుద్దేశించి. 40

మ. చపలుండై మతిమాలి జేసిన దురాచారంబునంజేసి య
చ్చపు బ్రహ్మత్వము గోలుపోయి కుటిల ప్రేతత్వముం గాంచె నీ
యపరాధిం గృపజూచి ముక్తి తెరువే దైనం బ్రసాదింపుమో
తపనా! భాస్కర! లోకబాంధవ! జగత్సాక్షీ నమోవాకముల్. 41

వ. అని ప్రార్థించిన ధుంధుకారి ప్రేతత్వ విమోచ నార్థంబుగా గోకర్ణ సంస్థంభితుండయి యప్పుడు. 42

ఉ. ఆ హరిదశ్వుడామనవి యాదరతన్వివి యానతిచ్చె, స
ప్తాహములందు భాగవత మచ్చపుభక్తి పఠింపుమెట్టి సం
దేహములేక ముక్తుడగు దేనుజ! యంచు దవీయ మంజుల
వ్యాహృతులెల్లరున్ వినెడునట్లుగ నస్ఫుట వాక్య పద్ధతిన్. 43

తే. ధర్మయుతము సద్యఃఫల దాయకమ్ము
సులభ సాధ్యంబునై యొప్పు సూర్యవలుకు
లచటి వారెల్ల రెంతయు నాలకించి
హర్ష సంపుల్ల చిత్తులైరి కరము. 44

వ. అట్లు విని వారు బహు సుకరంబు, నవశ్యా చరణీయంబు నగుట నద్యః కర్తవ్యంబని యేక మనస్కులై నిశ్చయించిరంత గోకర్ణుండందుల కంగీకరించి స్వయంబుగా శ్రీమద్భాగవత సప్తాహ వాచనంబునకు ప్రవర్తించె నా సమయంబున. 45

మ. తనరన్ భాగవతామహాకథన చేతః ప్రీతి నేతెంచి రం
తన పౌరుల్ నృప వైశ్య శూద్రులును విద్వాంసుల్ కవుల్ పామరుల్
జనుషాంధుల్ జడ మంద పంగు బధిరుల్ సన్యాసులున్ యోగు లా
య్యావ నల్దిక్కులనుండి పాప పరిహారార్థంబు నచ్చోటికిన్. 46

వ. అట్లు గోకర్ణ కరిష్యమాణ సప్తాహ భాగవత పారాయణ కథాశ్రవణార్థులై పుర గ్రామ జనపద పక్కణాది వివిధస్థాన సమాగత జనకదంబ సమాకులంబును పార్వతీయాటవికాది బహుళాకీర్ణంబునునై నాస్థలంబు యెందుజూచిన నినుము జల్లిన రాలని చందంబున బంధురంబై దేవాశ్చర్య కరంబునై యొప్పె అంత గోకర్ణుండు శ్రీభాగవత వాచనార్థం బాసనోప విష్ఠుండగు చున్నంత ప్రేతత్వాపన్నుండగు దుంధుకారి బయల వాయు రూపధరుండై యుండ నశక్యంబైన నందంద బరికించి తనకట్టెదుర నొక యెదురు పొద దట్టంబై పెంపార గనుంగొని నయ్యేరంబున దూరి యందు పండుపెదురొక్కండు సప్తస్వర సమంచితంబై యుండుపెఱింగి, తన్మూలంబున సన్నని నెఱియంజూచి తన్మధ్యంబున వాయు రూపంబున దూరి నిలిచె అత్తరి గోకర్ణుండు పరమ వైష్ణవుండైన బ్రాహ్మణోత్తము నొక్కని తన సమ్ముఖంబునందు చితాసనంబున నునిచి యర్చించి, శ్రోతగా నేర్పరచుకొని ప్రథమస్కంధ ప్రభృతి ద్వాదశ స్కంధ పర్యంతంబు క్రమంబుగా స్పష్టఫణితి బఠించి వ్యాఖ్యానించ నుపక్రమించె. 47

చ. మధుర మృదు స్ఫుటార్థ రసమాధురి సౌరభ వాసితంబుగా
బుధ జడ పామరాశయ సముజ్జ్వల రంగములందు భక్తివల్
విధముల లీలలన్ నెరప విశ్రుత భాగవతా మహాకథా
కథన మొనర్చి గోసుతు డఖండతర ప్రతిభాభి రాముడై. 48

మ. దివసాంతంబగు నంతకుం బరమభక్తిం దత్కథా ఖ్యానమున్
సవిమర్శంబుగ జేయుచుండగ మహాశ్చర్యంబుగా దన్మహో
త్సవ సౌభాగ్య విలోకనాగత సమాజంబెల్ల వీక్షింపగా
రవమేపారగ నయ్యె కీచక కఠోర గ్రంథి విచ్ఛేదమున్. 49

వ. ఇట్లు ద్వితీయ తృతీయ దివసంబులయందు విరామముఖ సమయంబునంద, తదీయ ద్వితీయ తృతీయ గ్రంధి విచ్ఛేదనంబగుచు క్రమంబున సప్త వాసరావసానకాలంబున సప్తమపర్వంబును విచ్ఛేదంబయ్యె అంత సప్త వాసర శ్రీమద్భాగవత కథాశ్రవణ ప్రభావంబునంజేసి నిజ నీచ ఘోరా వహ్య ప్రేతాకారం బుజ్జగించి 50

మ. వనమాలాంచిత భూరివక్షుడు చతుర్బాహుండు పీతాంబరుం
డు నవాబ్జేక్షణు డుల్లసన్మణి కిరీటుం డంబుదశ్యామ పా
వన దేహుండయి దుంధుకారి హరిరూపశ్రీ వెలంగొంది వే
జని గోకర్ణ యటంచు దమ్ముని పదాబ్జాతంబున్ జాగిలెన్. 51

వ. ఇట్లు పరమ విశ్వాస ప్రణయ వినయాదు లొండొండ నందడింప, సాష్టాంగాలింగిత మహీతలుండయి యభివాదనంబు గావించి గోకర్ణు నుద్దేశించి. 52

మ. సదయా! దీనజనైక బాంధవ! భవత్సద్గుణ్య కారుణ్య, సం
పద, ప్రేతత్వ దురంత కశ్మలము బోవంద్రోచి నిర్వాణ, మిం
పొదవన్ గూర్చితి! ధన్యమూర్తి వనుజా యెంతేనియున్ ధన్య మ
భ్యుదయా పాదకమైన భాగవతమున్ పూజ్యం బుపాస్యంబిలన్. 53

మ. అపవిత్రత్వ నివారకంబయి సమస్తాంహో వినిర్వాపణా
మపమానంబయి గోత్రసంచయ సుఖాయుశ్శ్రీ బలారోగ్య భా
గ్య పద శ్వాదిక దాయకంబయి జగత్కల్యాణ సంపాదకం
బపవర్గ ప్రతిపాదకంబునగు సప్తాహంబు ధన్యంబిలన్. 54

వ. భాగవత సప్తాహ శ్రవణంబు నా యఘ పుంజబులం బావకుండు సమిన్ని వహంబు లట్లు భస్మీ పటలంబు గావించె అస్మదీయార్ద్ర, క్షిప్ర, శుష్క,

లఘు, స్థూలంబులగు, జ్ఞాజ్ఞానః కృతంబులైన సకలదురిత ప్రళయం బీ కథాశ్రవణంబు గావించె, శ్రీ శుకశాస్త్ర కథా ప్రసంగంబులేక యజ్ఞాన వశంబున గలిగిన యసుకంబుల గండబు దేరబెంచి పుష్టింజేకూర్చి రక్షించెదు నీ యస్థిరంబైన శరీరంబు వలని ప్రయోజనం బేమి? అస్థి స్తంభంబు స్నాయుబద్ధంబు మాంసశోణిత లేపితంబును చర్మావనద్ధంబును మూత్ర పురీష పాత్రంబును దుర్గంధబంధురంబు జరారోగ విపాకార్తంబు సకలామయ నిలయంబు దుర్గ్రహాకరంబు దుష్పూరంబు దుర్ధరంబు దుష్టంబు దోషజుష్టంబు క్షణభంగురంబు నాతురంబు క్రిమివిడ్భస్మాంతంబు షడ్వికారియా సహితంబునైనదాని శరీరంబని వర్ణింతురు. నిత్యంబుగాని మేనితో నిరపాయంబైన శాశ్వత సుఖంబొదవించు సత్కర్మంబును సాధింప లేనినాడది నిష్ఫలంబగు గాదే? రేపటి వంటకంబు బాసిననట్టి యన్నరసంబున బెంపుగన్న నీ శరీరంబునకు నిత్యత యెక్కడిది గావున నీ శరీరాభిమానంబు వీడి శాశ్వత నిరవధికానంద ధామంబునకు యత్నించు నతడు మిగుల ధన్యుండు సప్తాహ కథాశ్రవణ ప్రభావంబున భగవంతుం డైన శ్రీకృష్ణుండా సన్నివర్తియగు గావున ననేక జన్మాంతరో పార్జితాఘ పుంజ నిర్మూలనార్థం బిది యొక్కటియ పరమ చరమోపాయంబు శ్రీ భాగవత కథాశ్రవణ వర్జితు లుదకంబున బుద్బుదంబులను జంతువుల మశకంబు లెట్లట్ల కేవల నాశంబుకే జనింతురు. జడంబయిన శుష్కవంశ గ్రంధి విచ్ఛేదనంబగుచుండ భాగవత కథాకర్ణనంబున హృదయగ్రంధి విచ్ఛేదం బగుటేమి వింత. 55

మ. హృదయగ్రంధి విశీర్ణమైపను వివారించున్ సమస్తాఘముల్
తుదముట్టన్ బడుసంశయంబులడగున్ దోద్తోడ కర్మాళి మా
న్య దయాముఖ్య గుణాళితో వెలుగు జ్ఞానజ్యోతి నానాశుభా
స్పద మాహాద్రసపూర్ణ భాగవత సప్తాహంబు నాలించుటన్. 56

వ. అని గోకర్ణు ప్రణయ పురస్సరంబుగా నాలింగనంబు జేసికొని. 57

సీ. పరమ ధన్యతమము భాగవతపురాణ
మఖిల సేవ్యముల సుఖాల యంబు
పరమ పదైక సంప్రాప కోపాయంబు
దారుణ ప్రేతత్వ వారకంబు

సంసారతాప ప్రశమ నౌషధ వరంబు
శ్రావక శ్రోత్రాది సౌఖ్య కరము
ఘోర పాపవనీ కఠోర కుఠారంబు
సప్తాహ పరికథా శ్రవణ మహిమ
దేవనందన! నీ కృపాదృష్టి వలన
దుష్కర ప్రేత బాధావిముక్తి గంటి
భాగవత కథాతీర్థ నివాస రతుల
కరయ జేతిలోనిది ముక్తి యనిరి బుధులు. 58

మ. అని యేరీతి ప్రశస్త భాగవత సప్తాహ ప్రభావాభి వ
ర్ణనముం జేయుచు తరిన్ సదస్యనయనా నందంబుగా జేర వ
చ్చిన వైమానిక రాజ మద్భుత భట శ్రేష్ఠాంచితం బమ్మహా
ఘనుడా దుంధులి సూను డెక్కెను బహూ కారాను పూర్వంబుగన్. 59

వ. ఆ సమయంబున గోకర్ణుండు విష్ణు దూతలంగని. 60

చ. పలువురు (శ్రోత) లిందఱర వారలనెల్ల నొకంటి దోడ్కొ పో
వలసిన చోటనిట్లు గొనివచ్చితిరేల వివేకమొందు వం
దఱుగొనితేక శ్రీహరి కథాశ్రవణంబు సమానమైనచో
ఫలమున భేదమెట్లొదవు భాగవతోత్తములార దెల్పరే. 61

మ. అనినన్ శ్రీహరి సేవకుల్ బలికిరయ్యా యిక్కలో భేద మం
దిన దానన్ ఫలభేదమున్ సహజ మా తీరయ్యె నాకర్ణనం
బున వీరెల్లరు సాటిలేని మననంబున్ జేయ రా రీతి నె
ట్టన నీతండుప వాసియై వినియె నిష్ఠన్ ద్వాదశస్కంధముల్. 62

వ. అదియునుగాక పశ్చాత్తాపంబున ననన్య విశ్వాసమానసుండై శ్రవణ మన
నాదు లత్యంత తాత్పర్యంబున నేడహోరాత్రంబులు నవసించి వినెగావున
వితండట్టి వాడయ్యె మరియు 63

సీ. స్థిరచిత్త మెనయమి తెలివి రూపరిపోవు
దడబాటుచే నిక్కి తప్పుటమమ

మంత్రంబు సందిగ్ధమతి దారుమారగు
వ్యగ్రచిత్తతచేత వాడెచెడును
విష్ణు భక్తులులేని విషయంబు ఖిలమగు
సత్పాత్ర మెనయమి శ్రాద్ధమడగు
వ్యర్థత గనుదాన మశ్రోత్రియునకిడ్డ
కులమనాచారత గలతనొందు

గాన గురువాక్యమున నమ్మకంబు గల్గి
తనదు దీనత తలపోసి మనసులోవి
విఖిల దోషమ్ములను వీడి నిర్మలైక
భావమున జేయు శ్రవణంబు ఫలమొసంగు. 64

వ. గాన మరియు వింకొకమాటు సప్తవాసరంబుల శ్రీభాగవత మహాపురాణ కథాకథనంబు గావింతువేని తత్కథా శ్రవణాంతంబున శ్రోతలకెల్ల శ్రీవైకుంఠ నికేతనవసతి యవశ్యంబు సిద్ధించెడిని, గోకర్ణా! నీకు భక్తవత్సలుండైన పుండరీకాక్షుండు యనితర లభ్యంబైన గోలోకం బొసంగ గలడని పలికి విష్ణుదూతలు దుంధుకారి సహితంబుగా విమానారూఢులై వైకుంఠాభిముఖులై చనిరిచట. 65

మ. భగవద్దివ్య గుణాభిరామమయి సేవ్యంబై సుఖాపాదన
శ్రవణంబౌ శుకశాస్త్ర ముత్తర రసార్ద్రంబైన హృద్యోక్తులన్
స్తవనీయంబుగ దెల్పె, శ్రావణ పునస్సప్తాహ కాలంబునం
దవధానంబుగ దేనుజుండు శ్రవణానందంబుగా సర్వమున్. 66

వ. ఆ పునస్సప్తాహ భాగవతకథా సమాప్తి సమయంబున వియన్మండల మధ్య భాగంబు విదారించి మార్తాండ ప్రభావ ధీరణా ప్రసన్న దివ్యతేజః పుంజంబున దిగ్దిగంత రాంతరాళ పరివ్యాప్తంబుగా నవతీర్ణంబు గావించి తత్తద్భువనాధీశు లాబాల గోపాలంబుగ నరుదెంచి యొసంగు పరమారాధనంబుల మంగళ కరుణా తరంగితా పాంగావలోకంబుల నంగీకరించి కృతార్థీకరించుచు మధ్యమలోక సౌభాగ్య గరిమంబున మహోత్కర్షంబుగా నయ్యెడకు - 67

మ. చనుదెంచెన్ హరి నిత్యసేవకులతో జంచత్కటాక్షుదు లో
య్యన సామాజిక మానసాంబుజ మరందాస్వాదముల్ జేయ భో
రన శంఖారవముల్ నమశ్శ్రుతు లుదారశ్రీ జయారావముల్
ఘనమై పర్వ విమాన కోటిగొని గోకర్ణుం బ్రసాదింపగన్. 68

మ. తనకుందానె ప్రమోద భారమున చిందంబొ త్తి కృష్ణుండు, మె
త్తన గోకర్ణు కవుంగలించి తన చందంబూనగాజేసి చే
సె విశేషంబున। పీతవాసుల ఘనశ్రీ దీప్తులం గర్జ వే
ష్టన కేయూర కిరీట ముఖ్య వర భూషాధారులన్ శ్రోతలన్ 69

మ. తనరన్ భాగవతా కథాశృతికి నత్యంత ప్రహృష్టాత్ముడై
పనిచెన్ శ్రోతలతోడ దన్నగరి జీవవ్రాతమెల్లన్ బ్రియం
బున యోగి ప్రవరైక లభ్యమగుచుం బొల్పారు వైకుంఠ ప
త్తనముం జేరగ ధేనుజాతువికృపన్ తాద్భుగ్వి మానంబులన్. 70

మ. దివిజేంద్రాదుల కందరానిదయి యాదిత్యామృతాంశూజ్వల
చ్ఛవికిం దవ్వయి నిత్యమైతగి ప్రశస్తంబైన గోలోకమం
ద వసించెన్ శుకశాస్త్ర సంశ్రవణ చేతః ప్రీతి వందేగి యా
భవ పీరేజభవాది వందితుడు గోపాలుండు గోకర్ణుతోన్. 71

మ. మును సాకేతపురీ నివాసులను రాముండెట్లు వెన్వెంట జే
కొనిపోయెన్ దలపోయ నిప్పుడటులే గొంపోయె కృష్ణుండు పా
వన సప్తాహ కథానక శ్రవణ సౌభాగ్యంబు చేకొన్న శ్రో
తృ నికాయం బెంతగలాదొ। యంతయు సురర్షీంద్రా!
విశేషంబునన్. 72

వ అనిపలికి కుమార సనకాదు లమరముని నుపలక్షించి. 73

మ. ఘన గోకర్ణకథాక్షరాలి నెవడాకర్ణించు వో వానికా
జననీ గర్భనివాస దుఃఖమటుపై సంప్రాప్తిగాదన్న, పా
వన సప్తాహ కథా ప్రసంగ సహవాప్తంబౌ ఫలోత్సేకమే
మని భాషింపగవచ్చు దేవముని వర్యా! యింక మా బోంట్లకున్. 74

చ. కలుగదు పూతభాగవత కమ్రకథా శ్రవణైక లబ్ధమౌ
నెలవనిలాంబు పర్ణ ఫలభక్షణ దేహ విశోషణంబులన్
గలుగదు నిత్యయోగముల, గల్గదు తీవ్ర తపస్సమాధులన్
గలుగదు తీర్థసేవన మఖవ్రత దీక్షల నెన్ని దీర్చినన్ - 75

మ. వర గోకర్ణ కథాంచితంబయిన మీ భవ్యేతిహాసంబు న
క్షర సౌఖ్యాప్తికినై పఠించు సతమా శాండిల్యుడన్ దాపసే
శ్వరు డత్యంత రసప్రబుద్ధమతియై సద్భక్తిదీపింపగా
పరమానంద పరిప్లుతాత్ముడయి భాస్వచ్చిత్ర కూటంబునన్ - 76

ఉ. ఈ యితిహాస మొక్కపరి యెట్టిడుగాని పఠించె నేనియున్
పాయు తదీయ పాపములు పైతృక కర్మలలోన దీని, బా
రాయణ మాచరించు నెడ పావనులన్ పితృతృప్తి నిచ్చులన్
బాయక నెవ్వడేన్ జదువ వానికిలేదు పునర్భవంబిలన్ - 77

వ. అని మరియు నారదునకు సనకాదు లిట్లనిరి. 78

మ. అమరర్షీంద్ర! పవిత్ర భాగవత సప్తాహక్రమంబేము, స
ర్వము భాషింతుము నాలకింపుమిటు దైవజ్ఞున్ విచారించి, యు
త్తమ లగ్నంబొక టేర్పరించి సుహృదాప్త వ్రాతముల్ దోడుగా
నమితాసక్తిమెయిన్ సమస్తము సమాయత్తంబు జేయందగున్ - 79

వ. అందులకు జ్యేష్ఠాషాఢ శ్రావణ భాద్రపదా శ్వయుజ కార్తిక మార్గశీర్ష మాఘ మాసంబు లుత్తమంబులు శూన్యమాసంబుల నర్హంబులు గాన పై మాసంబులందు ముప్పది వాసరంబులు పూర్ణంబుగా గలిగిన మాసంబున, సప్తాహ భాగవత వాచక మహోత్సవారంభం బొనర్పందగు, నట్లు గావించి సకల దేశంబులం దద్వార్త బ్రహ్మక్షత్రియ శూద్ర జడ మంద బధిరాంధ ముఖ్యుల కెరుకపడునట్లు ప్రచారం బొనర్పించి "ఓ సమస్త దేశవాసులారా! సత్పురుష సమావేశం బిందగు నిచటికి శ్రీ భాగవత కథా సుధా పాన తత్పరులు విచ్చేయుడురీ సప్తవాసరంబులు సుదుర్లభంబులు అపూర్వ రస రూపంబయిన భాగవతకథ యిట జరుపంబడు నని చాటి - 80

చ. సకల పదార్థముల్ వలయు చాడ్పున భూరిధనంబు తోడ బెం
డ్లికి బలె సంతరించి శుభలేఖల బంధుకళత్ర పుత్ర మి
త్ర కలితులై యవశ్యముగ రాదగునంచు లిఖించి యెల్లవా
రికి మునుమున్న నంపదగు ప్రేమ పురస్సరభంగి నారదా - 81

మ. అవకాశం బొక వాసరంబయిన జేయంబోల దిచ్చోట వై
ష్ణవులారా! క్షణమైన దుర్లభము గానన్ వేగమే రండు భా
గవతా క్రమ కథాసుధా రసము వేడ్కం గ్రోలు కాలంబగున్
సవిశేషంబుగ నంచు ప్రార్థనము విశ్వాసంబునం జేయనౌ - 82

వ. మరియు సప్తాహ మహోత్సవ సందర్శనాతి కుతూహల సకలదేశ సమాయాత భాగవత సముదయంబులకు దత్తదుచిత వాసగృహంబు లేర్పాటు చేయవలయు నింక నీమహోత్కృష్ట జ్ఞానయజ్ఞంబునకు సమ విశాలాయుత రమణీయ స్థల ప్రదేశంబు వలయు గావున దీని నొక్క పుణ్యతీర్థంబునందైన పావన వనంబునందైన సముపనోష్ఠ, వింటియందైన సలుప దలంచిన యెడ గృహోపస్కారంబులెత్తి యొకచోనుంచి యతి ప్రయత్నంబున నైదారు దివసంబులకు ముందు విస్తృతిరంబు పరిష్కరించి పరార్థ్య పవిత్రాస్తీర్ణంబుల బరికల్పించి. 83

తే. సమవిశాలాయత ప్రదేశంబు గాంచి
యవని శోధించి మార్జన మాచరించి
లేపనముజేసి రంగవల్లికల దీర్చి
ధాతు మండనాదికముల దగనొనర్చి. 84

చ. ఫలదళ సుందరంబయిన పచ్చి యనంటుల గ్రాలకంబముల్
మలియ సమున్నతంబయిన మండపముల్ రచియించి శిల్పముల్
వెలుగ దీపించి నలువైపుల పుష్పఫలాది యుక్తమై
పొలుపగు వేదిగట్టి నలుమూలల పెక్కువ లెత్తగా వలెన్. 85

ఉ. ఆగమవేదిభూమి సురుడార్యుడు వైష్ణవ ధర్మకర్త దీ
క్షాగురు దత్త్యుదారమతి శాస్త్రవిధిజ్ఞుడు ధీరుడుత్తమో
ద్యోగి విరాగి నిస్పృహత యొప్పెడు వక్త యవశ్యమంచు స
ర్వాగమ మర్మకోవిదులు బల్కిరి యీకథ నానతీయగన్. 86

ఉ. మావితధర్మదూరు డసమాన సుధీంద్రుడె యైనసత్కథా
ఖ్యాన విధిజ్ఞుడైన నగుగాక యనర్హుడు వేదబాహ్యు చం
దాన నెలంతలట్టులిక దత్పము డౌ హితకారి నొక్క విన్
దానికి నూతగా నతవి పార్శ్వమునన్ నియమించు టొప్పుగున్. 87

సీ. విశదమై తగునట్లు వెరవార సప్రోర్ధ్వ
లోకముల్ దీరి యాలోకములను
బారుల వైరాగ్యవంతుల మనుపనౌ
సరవి యధోత్తరా సనము లందు
సముచితాస్తరణంబు నవదరింపగ నోపు
ప్రకట వైఖరిని వక్తకును మున్ను
వక్త ప్రాఙ్ముఖుడయి వసియింప శ్రోతయు
నుత్తర ముఖుడయి యుండవలయు

వక్త యుత్తర ముఖుడయి పరగశ్రోత
ప్రాఙ్ముఖుండయి నివసింప వలయు జుమ్ము
కొన్ని తావుల నట్లు చేకూర దేవి
నుభయులకు ప్రాఙ్ముఖస్థితి యుచిత మరయ. 88

వ. కర్త ప్రతిదివసంబున కొకనాడు మున్ను క్షౌరాదికంబుల గావించుకొని
ఉపక్రమ దివసారుణోదయంబున విధ్యుక్తంబుగ మేలుకాంచి నిర్వర్తిత
శౌచాది క్రియాకలాపుండయి ప్రయత్నంబున జాగరూకుండయి మంగళ
స్నానాది విహితాహ్నికంబు లాచరించి సంక్షేప రూపంబున సంధ్యావంద
నాద్యుచిత కృత్యంబులం దీర్చి. 89

సీ. ప్రాదీప్సితక్రియా పరిసమాప్తి నొనర్ప
నాది శ్రీగణనాథు నర్చనలిపి
పితృతర్పణ మొనర్చి విధ్యుక్త వైఖరి
యొనర ప్రాయశ్చిత్త మొప్ప దీర్చి
మండలం బొనరించి మధ్యంబునన్ కృష్ణ
మూర్తిం బ్రతిష్ఠించి పూజజేసి

కృష్ణు నుద్దేశించి బుక్కాఁ జదువుచు
పూజించి వలగొని మ్రొక్కి పొగడి
కర్మ సముపాత్త దుస్తరాజ్ఞాన బద్ధ
భవ సముద్రాంతర నిమగ్ను భక్తు నన్ను
దీనబాంధవ నిర్వ్యాజ దివ్యకరుణ
యుప్పతిల్లగ వేగ సముద్ధరింపు 90

వ. అని ప్రార్థించి బరమ భక్తుండై - 91

సీ. శ్రీకృష్ణ పాదాబ్జ చింతనా సక్తుడై
భాగవతార్చక పాదు కొలిపి
పరమ ప్రసన్నైక బంధుర ప్రతిపత్తి
ఫల సమర్పణ జేసి ప్రణతు డగుచు
నానా విధానంత నామదివ్య స్తోత్ర
పారాయణ మొనర్చి పరమ నియతి
శ్రీపాద సన్నిధి జేరి భాగవతంబు
ప్రత్యక్ష కృష్ణుడే వాస్తవ మని
యెరిగి యంజలిబద్ధుడై హేయదూర !
నిత్యకల్యాణ షడ్గుణ ! నిలయ ! వరద !
పరమపావన ! భక్తి సంబద్ధ హృదయ
ప్రణత భవనాంగణాంతర పారిజాత ! 92

సీ. భవసాగరాంతర పాయకాగతికావ
నార్ధమీ యిలలోన నవతరించి
గో గోప గోపికా కుల విముక్తి నొనర్చి
దివ్య తావక సముదీర్ఘ తేజ
మేకరసాకృతి నెనయించి శ్రీ భాగ
వతపురాణంబున పాదుకొల్పి
పతితపావనతా ప్రభావంబు పెంపూన
నట్లబవేశించితి వంబుజాక్ష

*

భయద భవపాశ నిర్ముక్తి బడయగోరు
నాయభీష్టంబు సఫల మొనర్పు మీవ
యితర శరణం బెరుంగని కృపణు నన్ను
నాద రింపుభార మిక నీ యదియసుమ్ము. 93

వ. అని పరమదైన్యంబున ప్రార్థించి శరణాగతుండై విమల భయభక్తి తాత్పర్యంబుల తోడ వక్త సవిధానంబుగ నర్చించి వస్త్రమాల్య భూషణంబు లిడి, ప్రణయ పురస్సరంబుగా. 94

చ. సకల కళాప్రపూర్ణ! శ్రుతిశాస్త్ర విధిజ్ఞ కథా ప్రబోధనా
ధిక చతురా! వదజ్ఞతను దీరిచి జ్ఞానమొసంగుమయ్య శ్రీ
శుక సదృశుండ వీవరయ చోద్యము దెచ్చుట నీకు లేదు, తా
పక కృపజేసి యీ జడిమవాపి సుఖించెద శాశ్వతంబుగిన్. 95

వ. అని సవినయంబుగా ప్రార్థింపవలయు. 96

తే. భిన్నగోత్రులు పాత్రులౌ విప్రవరుల
వరణ మొనరింప వలయును వారు, ద్వాద
శాక్షరీ మంత్రజపము సేయంగ వలయు
విధిదలిర్ప కథాభంగ నివృత్తికొరకు. 97

తే. సరవి శ్రేయోభివృద్ధికై శక్తికొలది
సప్తరాత్రముల్ కీర్తన సలుపదగిన
నియమములు బూని నేచేట నెఱపవలయు
నఖిమత ఫలంబు పూర్ణతా వ్యాప్తిజెంద. 98

తే. శ్రీహరికథా ప్రసంగ ప్రసిద్ధు లగుచు
ప్రతిఫలాపేక్ష నెరుగని భాగవతుల
కోరి పూజించి నియమించు కొనగవలయు
నాదరంబున హరికీర్తనార్థ మచట. 99

వ, వెండియు వారలకు ప్రణామంబు లాచరించి, తదీయాజ్ఞానుసారంబున నిజాసన సముపవిష్టులు గావలయు. 100

ఉ. దారధనాదులందు మమతన్ విడనాడి విశుద్ధ చిత్తులై
వారనిభక్తి కృష్ణపదవారిజముల్ హృదయంబులోన నిం
పార భజించుచున్ మధురపాంచిత భాగవతార్థ సంశ్రవో
దార సముత్సుకుండయిన ధన్యుడు పూర్ణఫలంబు గాంచెడున్. 101

వ. మధుర గంభీరస్వరంబున సూర్యోదయంబుతోన మొదలిడి సార్ధ యామత్రితయాంతిక పర్యంతంబు కథావాచనం బొనరించి యంతనుండి విరామంబు గావించి, పిదప మధ్యాహ్నకాల ఘంటాద్వయానంతరంబున హరి కథాకథన విశారదులగు భక్తులచే శ్రీహరి సంకీర్తనంబు జేయించవలయు. ఇట్లను దినంబును కథార్తియగు సతండు సప్తాహ భాగవత కథాకథన మహోత్సవంబు పరమప్రయత్నంబున సల్పుచు నిరంతరాయ పరిసమాప్తి పర్యంతంబు హవిష్యాన్న భక్షణ మాత్రంబున మెలంగుచుంట యుత్తమం బొక్కతరి యుపవసించి యే యుండనోపునేని యది సర్వోత్కృష్టంబు, లేనిచో ఫలాహారంబున నుంటయును లెస్స యేయగు. ఇట్లుండ జాలండేని యేకభుక్తంబు గావించియైన కథవినందగు నిరంతరాయ కథాశ్రావణ సౌకర్యంబునకునై యే చందంబైన నలుపనోపు. కథాకథన సామర్థ్యంబు కుంటువడనియట్లు లఘ్వాహారం బొనరించుటయు సమంజసంబేయగు ఇంకను సప్తాహయజ్ఞ దీక్షితుండనుష్ఠించదగు నియమంబులు వివరింతు మాకర్ణించుమనదియని, నారదున కాదికుమార మునిచంద్రు లిట్లనిరి వైష్ణవ ధర్మదూరులకీ భాగవత శ్రవణాధికారంబు సిద్ధింపదు. బ్రహ్మచర్యాను పాలనంబును, ధరసుప్తియు, పత్రావళీ భోజనంబును కథాశ్రవణార్థి కవశ్యా చరణీయంబులు 102

ఉ. కామము క్రోధమత్సర వికారములం దిగనాడి లోభమూ
మద్దామ మదంబులంగడగి దవ్వొనరించి జగద్ధితామల
ప్రేమ మయాచ్యుతాంఘ్రియుగ విశ్రుతభక్తి సమగ్రుడౌచు ని
ష్కామత తత్కథాశ్రవణ కౌతుకిగావలె కర్త వారదా। 103

తే. భావదుష్ట పర్యుషితాన్న పారణంబు
వలదు మధు సూప తైలాజ్య పక్వభక్ష్య

భుక్తిదగదు గరిష్ఠాన్న భోజనంబు
పాడిగాదు కథావ్రత పరున కనఘ. 104

మ. పతిత మ్లేచ్ఛ రజస్వలాంత్యజ త్రయీబాహ్య ద్విజద్వేషి సం
హతితో భాషణ సేయరాదు శుచి నిత్యాస్థేయమౌ నార్జవ
వ్రత దీక్షానియమానుపాలన దయాపారవశ్య దాక్షిణ్య సూ
నృత శాంత్యాది గుణోన్నతాశయము లెంతే కర్త పాటింపనౌ. 105

ఉ. పాపుల భాగ్యవంతుల నపత్యుల దుర్గతరామయాది నా
నా పరితాపతప్తుల ననారత ఘోర దరిద్రతాభి బా
ధాపరిభూతు లెంతయు కథన్ విని జెల్లిరి బొమ్మ మోక్షవాం
ఛాపరు లత్యవశ్యము ప్రశస్తకథా శ్రవణార్థు లారయన్. 106

తే. కాకవంధ్యల పుష్పలౌ కమలముఖులు
వంధ్యలును స్రవద్గర్భలౌ వనిత లెల్ల
గడగి సప్తాహ హరికథా కర్ణనంబు
సలుప దగుదురు తద్దోష శాంతికొరకు. 107

చ. గురువుల వైష్ణవోత్తముల గోవుల భూసురులన్ మహాత్ములన్
దరుణుల నాగమంబుల నుదార తపోవ్రత నిష్ఠులన్ గుణో
త్తర నరపాలపుంగవుల దార్కొని నిందయొనర్పరాదు ని
ర్జరము నివర్త్య నింపెసు శుకశాస్త్ర కథాశ్రవణార్థి యింపుకేన్. 108

తే. వినదగు గళద్గర్భలౌ వెలదు లెల్ల
హృద్య శుకశాస్త్ర సత్కథ లింపుమీర
నానదగు మృతార్భకలైన యబ్జముఖులు
చారు భాగవతకథా సుధారసంబు 109

వ. మృతార్భకలైన పొలంతులు మున్నుగువారు ముఖ్యంబుగా వినంగలుగుదు
రేని తద్దోషనివారణంబయి విత్త నిరవద్య సౌభాగ్యంబులు సేకూరు,
సకలలోక కల్యాణ సంధాయకంబైన యీ జ్ఞానయజ్ఞంబు యథావిధి నొన
రించి యుద్యాపనంబు విధిక్రమంబున జేయందగు శ్రీకృష్ణ జన్మాష్టమం

దెట్లు కడుంగడు వైభవంబుగా నొనర్పవలయు నకించనులగు భక్తులకు వ్రతోద్యాపనాకరణ ప్రత్యవాయం బొందనేరదు శ్రీ విష్ణుభక్తి పరాయణులై, నిష్కాములగు భాగవతోత్తములు స్వతః పావనులగుదురు గాదె. అట్టి వారలకిక యొండేలయని యెఱింగించి, సనకాదులు నారదును పలికించి, శ్రీ భాగవత సప్తాహ వ్రతసమాప్తి కాలంబున నవశ్యంబుగా శ్రోతలు నిర్మల భక్తియుక్తులై పుస్తకంబునకును, హర్షోత్కర్షంబున పూజగావించుట ముఖ్యంబు పదంపడి శ్రోతృప్రముఖులకు ప్రసాద తులసీమాలికాదు లొసంగవలయు, సదల మృదంగ తాళ లలితాంచితంబైన సంకీర్తనంబులు శంఖనిస్వనంబులు నమశ్శబ్దంబులు జయజయ నినాదంబు లత్యంతప్రమదంబున నొనరించి బహుళ మంగళవాద్యంబులు మ్రోయుకొలిపి, విప్రజనంబులకును యాచకులకును మృష్టాన్న దానంబు, సమృద్ధ విత్తంబుతో, నంబరాభరణాదు లొసంగి, పరితృప్తులం గావించవగునని సప్తాహ కరణ క్రమంబు వివరించి మరియు - 110

తే. ఇట్టి వారికి సకల లోకైక సౌఖ్య
జనక మైన భాగవత సంశ్రవణ మెలమి
ప్రాక్సమార్జితా ఘచయంబు బాపి నిత్య
నిస్తులానంద సంపత్తి నెసగజేయు - 111

సీ. సప్తాహ మభిమిట్లు సంపూర్తి గనువేళ
కథకునకుం బుస్తక మునకును
పరమ భక్తిని పూజనలిపి శ్రోతలకు ప్ర
సాద తులసీ ప్రజమ్ము లిచ్చి
మర్దల తాళాది మధుర స్వనంబుల
నమరార కీర్తన మాచరించి
జయ నమశ్శబ్దముల్ శంఖరవంబులు
భూరివాద్య ధ్వనుల్ మ్రోయజేసి

ద్విజ వనీపక ముఖ్యులై దేశికులకు
నిష్ట మృష్టాన్న విత్తములిచ్చి తనిపి
నెందు నేమిట లోపంబు నొదవనీక
నిస్తులా నన్యభావన నెఱపవలయు. 112

ఉ. శ్రోత విరక్తచిత్తుడగుచో మరునాడు దయంబవశ్యమున్
గీత పఠింపనౌ నతడు గేస్తమనన్ విధిరీతి హోమమున్
జేత విధాయకంబనుచు జెప్పిరి కర్మ విదగ్రగణ్యు లా
జ్ఞాత భవాత్మ సంభవ! ప్రసన్నత పైకథ నాలకింపుమా. 113

మ. అమరర్షీ! మధుసర్పిపాయస తిలాన్నాది ప్రయుక్తిన్ బ్రశ
స్తముగా హోమము జేయనౌను దశమస్కంధ ప్రతి శ్లోకమున్
క్రమశం దన్మయ మా పురాణ వరమౌగా దన్నిమిత్తంబుయు
క్తముగా వేల్వగనోపు పాపహితుడై గాయత్రిచే నైననున్ - 114

తే. శాస్త్రచోదిత విధివ్రేల్వ జాలకున్న
నుచిత హౌమ్యంబు బ్రాతున కొసగవలయు
నెలమి కృతకార్య ఫలసిద్ధి నెసయుకొరకు
దేశ కాలపాత్రాది విధిజ్ఞు డగుచు. 115

వ. మరియు న్యూనతాధికతాఖ్య దోషద్వయ నిరాకరణార్థంబును నానాఛిద్ర నిరోధార్థంబును శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రపారాయణంబు సలుపనగు. దానికంటె నితరం బధికంబైనదిలేదు. గావున తత్ప్రభావంబున సకల దోష నిర్మూలనంబై సర్వంబు సఫలంబగు నిక మధుపాయసాది పంచ భక్ష్యాన్నంబు ద్వాదశ బ్రాహ్మణోత్తములకు యుద్దేశంబుగా బెట్టి వ్రత పూర్ణత్వ సిద్ధికై స్వర్ణసింహాసనంబు సేయించి దానిపై సుందరాక్షర శోభితంబైన శ్రీ భాగవతంబునిచి యావాహనాది సర్వోపచారంబుల యథావిధి నిర్వహించి సదక్షిణంబుగా వస్త్ర భూషణాంగరాగ గంధపుష్ప మాల్యాది సమర్పితుండైన యాచార్యున కొసంగిన భవబంధ విముక్తుండై ప్రవిమలావ్యయ నిత్యనిరవద్య బ్రహ్మానంద పదంబయిన మోక్ష సామ్రాజ్యం బవశ్యంబుగా సిద్ధించు నీ విధం బెవండనన్య నిర్మల నిష్ఠా గరిష్ఠుండై యొనర్చునో యమ్మహాభాగునకు సకలపాపక్షయంబగు మరియు లోకపావన శ్రీ మహాభాగవత పురాణ సప్తాహసంశ్రవణంబు ఫలప్రదంబగు ధర్మార్థ కామ మోక్షంబులకుత్తమ సాధనంబై యొప్పారు నిక్కువంబు 116

తే. చిరతపోధన నీకెల్ల జెప్పబడియె
నింక నేమేని యడుగుట కిచ్చగింతె

కరమునందలి యామలకంబు లట్ల
భుక్తి ముక్తులు దీనన బొందనగును. 117

సీ. కుటిలాఘపర్వత కులిశాయుధంబయి
పుణ్యప్రదామర భూజమగుచు
విపదుగ్రకానన వీతిహోత్రంబయి
శశ్వదవ్యయ సుఖ జనకమగుచు
అజ్ఞాన సంతమ సాబ్జమిత్రంబయి
భక్తి సుధాక్షీర వార్ధియగుచు
నిఖిల లోకైక సంసేవ నీయమగుచు
పోలిచి శ్రోతల కఖిలార్థ ములనొసంగ
దివురు శ్రీ భాగవతకథ తెలిపిరెలమి
సభ్యులానంద పారవశ్యంబు నొంద 118

ఉ. ఏడు దినంబులామని సమీరిత భాగవతా కథా రమా
ప్రోద లఖండ మంజురస పూరిత వాగ్గరిమన్ వచించి యా
నేడవనాడు పాడిమెయి యిద్ధమహోత్సవ మాచరించి, గో
రారెడు భక్తిసల్పిరి శ్రితావన పావన సంస్తవంబులన్ 119

తే. జ్ఞాన వైరాగ్యభక్తుల మేన గ్రొత్త
చెలువు మురిపెంబు చేవయు జిగురులొత్త
కొమరు బ్రాయంపు విగ్గులు కొమరు మిగిలె
నచటి వారల కామోద మంకురింప - 120

ఉ. భాగవతా మనోజ్ఞ రసవత్కథ లమ్మెయి నాలకించి, య
య్యోగివరుండు దేవముని యుబ్బి చికీర్షిత కావ్య సిద్ధికిన్
మైగరుదే కృతార్థ తమ మానసుడై సనకాది మౌనులన్
జాగినమించి తొట్రిలు వచస్సుల సాంజలి యౌచు నట్లనెన్ - 121

సీ. నిర్వ్యాజ కరుణాభి నిరతులౌ మీ ప్రసా
దమును వడిసి ధన్యతముడ నైతి

దుస్తరాఘవిదార కౌస్తుభ శ్రీవత్స
లాంఛనుండీవాడె లబ్ధమయ్యె
నలవికుంఠాలయుం డైన సర్వేశ్వరు
నెటి యాచకించిన నెనయఁగలుగు
నామహాదివ్య సప్తాహ సంశ్రవణంబు
సకల ధర్మములకంటె సమధికంబు

నెడద భావింతునని దేవఋషివరుండు
సనకముఖ కుమారమునుల సవిధమందు
భక్తి సంపత్తిమై తత్ప్రభావగరిమ
వినుతి గావించుచున్న యావేళయందు. 122

సీ. సతత మహాయోగ సంవర్ధితోత్తమ
జ్ఞాన పయోరాశి చంద్రమసుఁడు
షోడశ సమవయస్స్ఫురుచిర బ్రహ్మతే
జములకు వదనాంబుజంబువాఁడు
బాదరాయణ తనూభవుఁడవధూత వై
ష్ణవ జనభావ్య ప్రచారకరుఁడు
విజమనోరథలాభ విభృతుఁడై ప్రేముడి
భాగవతంబును బాడికొనుచు

చెలఁగి యందందు దిరుగుచు జేరవచ్చె
సనకముఖ తాపసాంచిత స్థానమునకు
గడఁగి తత్కాలమున నాకస్మికముగ
ముదిత సమ్మోదమున శుకయోగినేత. 123

వ. ఇట్లు విచ్చేయు నాయతిలోక పరమ దివ్యోరుతేజస్సముదారుండైన బాద
రాయణిం దిలకించి సవిస్మయాశ్చర్యంబులతో సామాజికులు ప్రత్యుద్గతులై
రంత సాదరంబున నర్హాసనాసీనుం గావించి వివిధోచితార్ఘ్య పాద్యాది సకల
పూజోపచారంబు నిర్వర్తించి సుఖోపవిష్టుండై శుకునింజూపి నారదుండు
సామాజికుల నుపలక్షించి. 124

తే. ఆగమామర తరుజాతమగుచు శుకము
ఖామృతద్రవ పూరితమైన భాగ
వత మహారస పానిన వడులు గండు
సారెసారెకు రసికాళులార గడగి. 125

సీ. శ్రీసముదారమై శ్రేయస్కరంబగు
వ్యాసరచిత భాగవతము నందు
ప్రతిపాదితంబయి పరమమై యమలమై
తాపత్రయాపహ ధర్మమగుచు
వాస్తవమైనట్టి వస్తువెయ్యది యది
విరతమ త్సరుల్ విష్కపటులు
నగు నుత్తములకు వేద్యంబయి తగువింక
విను వారలకు మనో వీధులందు

సముడు భగవంతుడును పిమేషంబులోన
జిక్కు వితరుల కేరీతి జేఎడందు
విక్రమన్యుల గొల్చట విష్ఫలంబు
శిరసునుండగ మోకాల పేన లేల 126

సీ. పాపాపహ సమస్త పరమ పురాణైక
తిలకమై యయ్యది తేజరిల్లు
పావన శ్రీ భాగవత జనంబుల పాలి
పెన్నిధియై పేది వెలయుచుండు
జ్ఞాన భక్తి విరక్తి సమవేత నైష్కర్మ్య
రీతి యెందావిష్క రింపబడియె
విమల పారమహంస్య ప్రకృత జ్ఞాన వి
శేష మెద్దాన భాషింప బడియె

నట్టి పతితపావన మహిమాఢ్యమైన
భాగవత పురాణ వరమును బరమ వియతి
జదువుచును వించు దగ జక్కనలుపువారు
ముక్తులగుదురు సముదార భక్తిగరిమ. 127

ఉ. వ్యాసముఖాబ్జ నిర్గళిత మౌ మధుపియ్యాది స్వర్గ సత్య కై
లాస వికుంఠ పత్తన లలామములందున లభ్యమౌట ను
ల్లాస మెసంగ నెమ్మదిన లక్ష్యము సేయక భావుకాళిలా
రా! సుఖలబ్ధికై యిక గరంబనురక్తి గడంగి క్రోలుడీ. 12

వ. అనిపలికినంత 12l

సీ. బాదరాయణ తనూభవుడు సప్తాహ మా
హాత్మ్యంబు వర్ణించు నవసరమున
దత్సభా వేదికాంతరమున ప్రహ్లాద
బల్యుద్ధవాది సేవకులు గొలువ
మణిహార కుండల మంజులగ్రైవేయ
కౌస్తుభ శ్రీవత్స కంకణాది
దివ్యభూషణజాల దీప్తిపుంజంబులు
చిత్రాతపంబులు చెలువులీన
ప్రావృడంబుద శ్యామాంగ భద్రరుచులు
గ్రాల బ్రణుత మనోరథ కల్పతరువు
భావభవకోటి సహజ లావణ్యమూర్తి
శౌరి వాత్సల్య జలధి సాక్షాత్కరించె 130

ఉ. అంత సురర్షి హర్షపులకాంచితుడై ప్రియమూటలూర గ
ర్ణాంత విశాలనేత్రుడయి యచ్చెరువార ముకుందుగాంచి య
త్యంత విశుద్ధభక్తి విహితార్చలొనర్చి యొసర్చిసాదర
స్వాంతముతోడ భాగవత సంతతికిన్ సకలోపచారముల్ 131

ఉ. చల్లని కన్నుదమ్ముల ప్రసాదవిశిష్టతదోప బీరికా
భ్యుల్లసితున్ రమేశుగని యుత్సుకులైన సదస్యులెల్ల రా
గిల్లి నిరూఢభక్తి జయకీర్తనమున్ రచియించి రిట్లువా
గ్వల్లభయున్ విరించియు భవానిగిరీశులు వచ్చికన్గొనన్ 132

సీ. భరతశాస్త్రరహస్య పారగుడైన ప్ర
హ్లాదుండు వేడ్క తాళంబువట్టె

తరలలాలితగతి దనరంగ నుద్ధవు
డలవున జెలగి కాంస్యంబు వైచె
నమరమౌని విపంచి గమకముల్ వెలయించె
స్థానత్రితయనతి చతురముగను
శారీరసౌఖ్య మింపెసగిన వాదౌట
నరుడు రాగాలాపనంబు సలిపె

నింద్రుడు మృదంగమూని వాయించెజెలగి
సనకముఖ్యులు కీర్తన సలిపిరెలమి
రసనిరూపణ నైపుణీయెసగుకతన
భావవివరణ మొనరించె వ్యాససుతుడు. 133

తే భూరి తేజోవిధాసులై పుష్టిజెంది
జ్ఞాన భక్తి విరక్తు లానంద గరిమ
నలరి మోహన తాండవ మాచరించి
రాతపోధనులకు సమయానుకూలముగను. 134

చ. పరిణత విస్తులప్రణయ వాసిత భక్తి ముఖాప్రవర్తక్యం వి
స్ఫురణ మహాస్పదస్థుల యమోఘ మలౌకికమై జగచ్ఛివం
కరమగు కీర్తనంబునకు గౌతుకినైతి వదస్యులార వన్
వరమును వేడుదిత్తునని వారిరు హోదరు డానతిచ్చినన్. 135

వ. ఆకర్ణించి హర్షాతిరేకంబున. 136

మ ఆనఘు ప్రేమరసార్ద్రమానస సదస్యాగ్రేసరుల్ గ్రామణుల్
గని మీ భాగవతోత్తముల్ గొలువ వేడ్కన్ నీవు సప్తాహ పా
వనగాధావళులం బ్రయత్నమున నావాసంబుగావింపవే
యన నౌగాకని యానతిచ్చి హరి మాయంబయ్యె దానంతటన్. 137

వ. అనంతరంబున సురముని పుంగవుండు ప్రమోదభరంబున. 138

శా. ఆసామాజిక పాదపద్మముల సాష్టాంగంబు గావించి శ్రీ
వ్యాసాత్మోద్భవ ముఖ్యతాపస వరేణ్యాంఘ్రి ప్రణామంబు లెం

తే సమ్మోదమునన్ రచించె నప్పుడా దేవర్షి వారంత గా
థాసారామృతపాని యేగిరి ప్రసన్నాష్టాజానులై హృష్టులై. 38

వ. అంత. 139

సీ. శ్రేయోవిధాన స్వకీయ శాస్త్రంబున
సదయుడౌ శుకముని చంద్రుచేత
విరపాయ వైభవాన్వితముగ సుతులతో
జెలువారు భక్తి రక్షింపబడియె
భాగవతము నిత్యపారాయణము జేయు
పరమ భాగవతుల భావనలను
హరితాండవించుట యక్కుతముకు గాదె
మఱి పెక్కువిధ భిన్న మానసులకు
విపుల దారిద్ర్య జ్వర పరిపీడితులకు
ఘన గభీర సంసారాబ్ధి మగ్నులకును
భయనివారక హుంకృతి భాగవతము
పరమ పదమను దరిజేర్చు భాగవతము. 140

వ. అని సూతుండెఱింగిచిన బ్రహర్షిత స్వాంతుండై శౌనకుండు వెండియు
నిట్లనియె. 141

తే అనఘ! యెపుడు భాగవత సప్తాహ గాథ
శ్రీశుకుడు పరీక్షితునకు జెప్పెనెపుడు
ధేనుసూనుకు భాషింప దెలిసిరెపుడు
నమరమౌనికి సనకాదులైన మునులు 142

సీ. అవనివాసి ముకుందు దరిగినమీద ము
ప్పదియేండ్లు కలిచన్న పైనభాగ
వతకథను శుకుండు వచియించె నా పరి
క్షిజ్జగతీపాల శేఖరునకు
నట వత్సరశతద్వయం బరిగినవెన్క
జ్యేష్ఠశుద్ధనవమి జెప్పెకథను

భవుఁడన్ దుర్గతి పరిహారమునకు శ్రీ
భాగవతము ప్రస్తావనరముల
కలిని నూటముప్పదియేండ్లు గడచిపోవ
నంత సనకాదులీకథ నమ...ని
జ్ఞాన భక్తి విరక్తుల గావనెంచి
సొరిది దెల్పిరి కార్తికశుద్ధనవమి 143

వ. అని మరియు నిట్లనియె 144

మ. అనఘా శౌనక నన్ను నీవడుగు ప్రశ్నాంశంబెఱింగించి నా
దను మోక్షైకనిదాన ముగ్రభవ పీడాహారి భక్తిప్రసా
ధన సంపద్ఘనమైన కృష్ణ పరమాత్మ ప్రీ కథా హృద్విస
జ్జనులారా తమి గ్రోలఁ డస్మదుహిత ...ల్ సేవటింకేటికిన్ 145

చ. శమనుడు పాశహస్తభటసంతతిఁ జేరి తదీయకర్ణమూ
లమున సమస్తభాగవతులన్ భగవచ్చరితానురక్త చి
త్తములదనర్చు నప్పరమధన్యులఁ బీడకు వైష్ణవాన్వయో
త్తమునకె నాదుశాసనము గల్గనటంచు వచించు నల్లనన్. 146

ఉ. పారవిహీనసంసరణ సంగత దుర్విషయాకులాత్ముడై
యూరక దుష్కథల్ వదువనేటికి పేలాదవన్ నిమేషముల్
ధీరత పూతభాగవత దివ్యకథామృత పానదేల వే
పారగ ముక్తినొందుటకు సాక్షిపరీక్షిఱుడే తలంపగన్ 147

తే. పరమపావన సురనదీ పూరమందు
శ్రీశుకుండు గహన్యమ్ముగ జెప్పినట్టి
కథను కంఠస్థముగ గల ఘనతముడు
పరమపద భాగ్యసంపత్తి బడయగలడు 148

మ. అని యీరీతి సమస్తశాస్త్రచయ మాద్యంతంబు జర్చించి మీ
దనిరూపించిన గోప్యమీ యఖిల సిద్ధాంత ప్రసిద్ధంబు బా

వనమౌ భాగవతంబు నా పరసుఖప్రాప్యర్థమై పూని స
జ్జను లాస్వాదన మాచరించుడిక నేతత్సార సర్వస్వమున్ 149

ఉ. దీనినెవండు నిశ్చలమతిన్నియతిన్ సతమాలకించునో
మానితుడైన వైష్ణవుసమక్షమునం దెవడీ కథావక
ఖ్యానమెనర్చు వారు నియమాచరణంబున జేసి సత్ఫలం
బూనుడకీ కథారతున కుర్వి నసాధ్యము లేదొకింతయున్ 150

చ. శివ కమలాసనాద్యమర సిద్ధమునిస్తుత లోకలోక బాం
ధవకుల దుగ్ధసాగరసుధానిధి తీర్థపదారవింద, వై
శ్రవణ మదావశేంద్ర మృగనాయక! భూమిసుతావినూతన!
భవనతపారిజాత! రఘువల్లభ! దాశరధీ! దయానిధీ! 151

చ. శరముఖ కంపితాంబుధి విశాలభుజాంతర పీవరాంస తా
మరసదళాయతాక్ష! మునిమానస సౌధవిహార! కోసలే
శ్వరచిరపుణ్యసార! జిత భార్గవరామ! వివస్వదన్వయా
భరణ! నిసర్గపేశలకృపాపర! పాపహరా! పరాత్పరా 152

చ. జనకనిదేశపాలన! నిశాంపతిశేఖర దండకాటవీ
మునిజన బాధ్యమాన నరభుక్నికరాన్వయ మూలభేదనా!
వనచర సేవ్యమానపద! వారధిబంధన చాతురీచణా!
మునిరఘు దర్శితార్ష్య చరమాశనతోద్ధరణైక భావనా! 153

కం. హరిదశ్వాన్వయ శేఖర!
శరణార్థిత్రాణ నిరత శతమఖ ముఖ్యా
మర కాంతానన మృగమలి
వరతిలక రసార్ద్రి సురభిపాద ద్వంద్వా! 154

మాలిని :- సమరవిమతజైత్రా! సన్మునిస్తోత్ర పాత్రా!
కమలహితకులీనా! ఖండితారాతి సేనా!
సుమహిత గుణభూషా! సూరిచిత్త ప్రతోషా!
శమిత స్వజన పాపా! సర్వ పూర్ణ ప్రతాపా! 155

మాలిని:- భువన కుశల కారీ! పుణ్య మార్గానుసారీ!
యవనకరణ దక్షా! యద్వరారాతి శిక్షా!
దివిజనికరసేవ్యా! ధీరలోకైక భావ్యా!
శ్రవణ సుఖదనామా! చారు సాకేతధామా. 156

గద్య:- ఇది శ్రీరామచంద్ర కరుణాపరిలబ్ధ కవితా విభ్రాజమాన భోజన వల్లి కులపవిత్ర కౌండిన్య గోత్ర కృష్ణార్యతనూభవ వేంకటాచార్య విరచితంబైన శ్రీ భాగవత మాహాత్మ్యంబునందు తృతీయాశ్వాసము సర్వము సంపూర్ణము.

—: సమాప్తము :—